ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శుక్రవారం 09 అక్టోబర్ 2026 | Friday 09 octobar 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 174 | Vol.No 28 Issue No .174 | www.visionandhra.in

## మోదీ గద్దె దిగు.. లేకుంటే ప్రజలే దింపుతారు

- జనాభా 140 కోట్లు దాటితే 13 కోట్ల ఓట్ల గల్లంతు ఎలా?
- దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్ల తొలగింపు వెనుక భారీ కుట్ర
- ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు బీజేపీ ప్రభుత్వాన్ని రక్షించలేవు
- ఓటు బచావో... దేశ్ బచావో ప్రదర్శనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఢిల్లీ: ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని దొడ్డిదారిన అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తే ప్రజలు తిరుగుబాటు చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈడీ, ఆదాయపు పన్ను శాఖ, సీబీఐ దాడులు ఇకపై బీజేపీ ప్రభుత్వాన్ని ఏమాత్రం రక్షించలేవన్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెంటనే భర్తరఫ్ చేయాలని సీఎం డిమాండ్ చేశారు. అలా చేయకుంటే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన గద్దెను ఖాళీ చేయాలని, లేకపోతే ప్రజలే ఆయనను గద్దె దించుతారని సీఎం అన్నారు. లిఓటు బచావో... దేశ్ బచావోలి ఉద్యమంలో భాగంగా విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ సీనియర్ నేతలు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, ఇండియా కూటమి నేతలు గురువారం మహాత్మా గాంధీ సమాధి రాజ్‌ఘాట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళుల అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు.



ఓటు బచావో... దేశ్ బచావోలి ఉద్యమం కాంగ్రెస్ పార్టీ పోరాటం కోసమో, ఇండియా కూటమి కోసమో కాదని, దేశంలోని సామాన్యుల హక్కుల పరిరక్షణ ఉద్యమమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 2014 ఎన్నికల నాటికి దేశంలో 81 కోట్ల మంది ఓటర్లు ఉంటే, 2019 నాటికి ఆ సంఖ్య 91 కోట్లకు చేరిందని సీఎం గుర్తుచేశారు. 2024 నాటికి 97 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని సీఎం తెలిపారు. దేశ జనాభా 140 కోట్లకు చేరుకుందని, ఓటర్ల సంఖ్య మరింతగా పెరగాల్సింది పోయి ఏకంగా 13 కోట్ల ఓట్ల గల్లంతు అయ్యాయని, అవి ఎలా తగ్గిపోయాయో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, భగత్ సింగ్ వంటి వారు ప్రాణాలకు తెగించి పోరాడారని,

మిగతా 2లో..

## వికలాంగుల ఆశలకు ప్రభుత్వం అండగా నిలవాలి

- ఎన్నికల హామీ రూ.6 వేల పెన్షన్ అమలుపై సర్వత్రా ఎదురుచూపులు
- రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల్లో ఆశలు రేపిన రూ.6 వేల హామీ
- ప్రస్తుత రూ.4 వేల పెన్షన్ కూడా సకాలంలో అందడం లేదని ఆవేదన
- వెంటనే స్పందించి న్యాయం చేయాలని ప్రజల విజ్ఞప్తి



తెలంగాణ స్టేట్ బ్యూరో,అక్టోబర్ 08, విజన్ ఆంధ్ర:
తెలంగాణ రాష్ట్రంలో వేలాది మంది వికలాంగుల జీవనానికి ఆధారమైన పెన్షన్ అంశం ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు రూ.6,000 పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీతో వారిలో కొత్త ఆశలు చిగురించాయి. ఆ హామీ నెరవేరుతుందని, తమ జీవితాల్లో కొంతైనా భరోసా దొరుకుతుందని వికలాంగులు, వారి కుటుంబాలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నాయి..

మిగతా 2లో..

## సికింద్రాబాద్ మెడికవర్ లో దారుణం

- రెండేళ్ల చిన్నారి గుణశ్రీ మృతి
- చనిపోయిన పాపకు చికిత్స పేరుతో నటన!




తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 08,విజన్ ఆంధ్ర బ్యూరో : సికింద్రాబాద్ లోని ప్రముఖ మెడికవర్ ఆసుపత్రిలో మరో దారుణం వెలుగులోకి వచ్చింది. ఠాగూర్ సినిమాను తలపించే రీతిలో రెండేళ్ల చిన్నారిని పొట్టన పెట్టుకున్నారనే ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. తవ్వేకొద్దీ ఆసుపత్రి నిర్లక్ష్యపు కోణాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండడంతో ప్రజలు మెడికవర్ కి వెళ్లాలంటేనే భయంతో వణికిపోతున్నారు.

అసలేం జరిగింది?

సెప్టెంబర్ 11వ తేదీన గుణశ్రీ అనే రెండేళ్ల చిన్నారిని తల్లిదండ్రులు చికిత్స కోసం సికింద్రాబాద్ మెడికవర్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఎంఆర్ఐ తీస్తామని

మిగతా 2లో..



## మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం

- దేశంలోని ప్రతీ జిల్లాకు 5జీ సేవలు విస్తరించాయన్న మోదీ,
- మొబైల్ ఇంటర్నెట్ వేగం 2022తో పోలిస్తే 10 రెట్లు పెరిగిందని వెల్లడి ,
- డిజిటల్ ఇండియా ద్వారా సాంకేతిక అంతరాలను తగ్గించామన్న ప్రధాని,
- కోవిడ్ సమయంలో డిజిటల్ వ్యవస్థ దేశాన్ని నడిపించిందని వ్యాఖ్య

ఢిల్లీ:భారత టెలికాం రంగం కేవలం నెట్‌వర్క్‌లు, స్పెక్ట్రమ్, ఇంటర్నెట్ వేగానికే పరిమితం కాలేదని, సుపరిపాలన, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో మొబైల్ కనెక్టివిటీ ఒక కీలక శక్తిగా ఆవిర్భవించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. నేడు ఢిల్లీలో ప్రారంభమైన 10వ 'ఇండియా మొబైల్ కాంగ్రెస్' (ఐఎంసీ) 2026 సదస్సును

మిగతా 2లో..

## "జిమ్ జిమ్ తార.. జిమ్ జిమ్ తార.. మా కాలేజ్ ఎక్కడ చిన్నోడా"

- జగిత్యాల మెడికల్ కాలేజీ విద్యార్థుల క్రియేటివ్ ప్రొటెస్ట్
- సోషల్ మీడియాలో సెన్సేషన్



తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 08,విజన్ ఆంధ్ర : తెలంగాణలో మెడికల్ విద్యార్థుల ఆందోళనలు రోజురోజుకూ వినూత్నంగా మారుతున్నాయి. తాజాగా జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులు చేసిన నిరసన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉన్న "జిమ్ జిమ్ తార" పాటను తమ నిరసనకు నేపథ్యంగా మలిచి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

మిగతా 2లో..

## నాపై పోటీ చేసి గెలువు

### కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్

- ఉప ఎన్నిక తమ ప్రభుత్వ పాలనకు రెఫరెండం అని వ్యాఖ్య
- ఇండియా కూటమి 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్టోబర్ 8:ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ బహిరంగ సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో తనపై పోటీ చేసి గెలవాలని, ఈ పోరులో తాడోపేడో తేల్చుకుందామని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఇండియా కూటమి చేపట్టిన 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉప



ఎన్నికకు తాను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. 'దానం నాగేందర్ అంటేనే ఒక బ్రాండ్' అని ధీమా వ్యక్తం

మిగతా 2లో..

## బెంగాల్, బీహార్ తర్వాత తెలంగాణను టార్గెట్ చేస్తున్నారు

- మోదీ ప్రభుత్వంపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తీవ్ర ఆరోపణలు
- బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై 92 లక్షల ఓట్లు తొలగించాయని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యాన్ని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం



హైదరాబాద్, అక్టోబర్ 8: తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై ఏకంగా 92 లక్షల ఓట్లను తొలగించాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్రంలో అధికారంలో

మిగతా 2లో..

## బీసీలే మా వెన్నెముక..

### వారి రిజర్వేషన్లలో రాజీ లేదు

- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామన్న లోకేశ్



అమరావతి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ మంత్రి నారా లోకేశ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, న్యాయస్థానం నుంచి తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళతామని తెలిపారు. ఈరోజు ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.
స్థానిక సంస్థల్లో బీసీలకు 34

మిగతా 2లో..

## పోర్టుల అభివృద్ధికి 20 వేల ఎకరాలివ్వండి

- పోర్టుల అభివృద్ధికి 20,378 ఎకరాల ఉప్పు భూములు కేటాయించాలని విజ్ఞప్తి
- ఢిల్లీలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- పోర్టు ఆధారిత పారిశ్రామిక అభివృద్ధికి ఈ భూములు కీలకమని వెల్లడి
- మిర్చి, పొగాకు వంటి వాణిజ్య పంటల ఎగుమతులకు సహకరించాలని కేంద్రానికి మరో వినతి



ఢిల్లీ:ఆంధ్రప్రదేశ్‌లో పోర్టు ఆధారిత పారిశ్రామిక, వాణిజ్య అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని సుమారు 20,378 ఎకరాల ఉప్పు భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురోభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల ప్రోత్సాహక, అంతర్గత వాణిజ్య విభాగం

మిగతా 2లో..

## రైతులకు బేడీలా?

- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం
- జూరాల నీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు నమోదు
- ఇది ప్రజా పాలన కాదు, ప్రజా పీడన అంటూ విమర్శలు
- రైతులపై కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక



హైదరాబాద్, అక్టోబర్ 8:పంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' ఖాతా వేదికగా స్పందించారు. "కళ్ల ముందే

మిగతా 2లో..

## అమరావతి ఓఆర్ఆర్, పోలవరం బ్రిడ్జి..

### కేంద్రానికి చంద్రబాబు కీలక విజ్ఞప్తులు

- ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి పూర్తి సహకారం అందించాలని వినతి
- పోలవరం ప్రాజెక్టు వద్ద ఐకానిక్ వంతెన నిర్మించాలని ప్రతిపాదన
- రాష్ట్ర తీరప్రాంత అభివృద్ధికి బీచ్ రోడ్ ప్రాజెక్టుపై దృష్టి సారించాలని విజ్ఞప్తి



ఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు, నిధులు, అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ ఆయన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా, రాజధాని అమరావతి అభివృద్ధికి గుండెకాయ వంటి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు 189

మిగతా 2లో..

## నాపై పోటీ చేసి గెలువు

చేసిన ఆయన, ఈ ఉప ఎన్నిక తమ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఒక రెఫరెండంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపైనా దానం స్పందించారు. ప్రజల ఓటు హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని, ఆ అధికారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈ నిరసనలకు రాహుల్ గాంధీతో పాటు ఇండీ కూటమి నేతలు, యువత మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు పడటంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలోనే జరగనున్న ఉప ఎన్నికలో విజయం సాధించి తీరుతామని దానం ధీమా వ్యక్తం చేశారు.

## బెంగాల్, బీహార్ తర్వాత తెలంగాణను టార్గెట్ చేస్తున్నారు

ఉండటానికి మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, ప్రజలు ఇప్పటికైనా మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. దేశవ్యాప్తంగా యథేచ్ఛగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. "బీహార్, పశ్చిమ బెంగాల్ తర్వాత ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తెలంగాణను టార్గెట్ చేసింది. మోదీ, అమిత్ షా పాలనలో గత 12 ఏళ్లలో ప్రజలకు ఏమైనా మేలు జరిగిందా అని ఆలోచించుకోవాలి" అని ఆయన అన్నారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగానే నిరసన తెలుపుతున్నామని స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన్ను పదవి నుంచి తొలగించే వరకు తమ ఉద్యమం ఆగదని తేల్చి చెప్పారు. మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును దేశ ప్రజలు గమనిస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## బీసీలే మా వెన్నెముక..

శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇటీవల రద్దు చేసిన విషయం తెలిసిందే. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉటంకిస్తూ ఈ తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో లోకేశ్ మాట్లాడుతూ... "తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముక. వారి ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు" అని అన్నారు. రిజర్వేషన్లు ఇంకా ఖరారు కాకముందే నెల్లూరు మేయర్ అభ్యర్థిని వైసీపీ ప్రకటించడం వారి అవగాహనారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. సుప్రీంకోర్టు నుంచి శుక్రవారం (రేపు) కీలక నిర్ణయం వెలువడవచ్చని ఆశిస్తున్నామని, తీర్పు రాగానే అక్టోబర్‌లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికలు ముగిసిన తర్వాతే కార్పొరేషన్ చైర్మన్ల వంటి నామినేటెడ్ పదవుల భర్తీపై దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలకు రిజర్వేషన్ల రొటేషన్ తప్పనిసరిగా చేయాల్సి ఉందని కూడా ఆయన పేర్కొన్నారు.

## పోర్టుల అభివృద్ధికి 20 వేల ఎకరాలివ్వండి

(ఖూ××ు) పరిధిలో ఉన్న ఉప్పు భూములను రాష్ట్రానికి కేటాయించడం ద్వారా పోర్టుల విస్తరణ, అనుబంధ మౌలిక సదుపాయాల కల్పన సులభతరం అవుతుందని ముఖ్యమంత్రి వివరించారు. పోర్టు ఆధారిత పారిశ్రామిక ప్రాజెక్టుల కోసం ఈ భూములను వినియోగించుకోవడానికి వీలుగా బదలాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. పోర్టులకు అవసరమైన కనెక్టివిటీ రోడ్లు, రైల్వే లైన్లు, ఇతర పారిశ్రామిక కార్యకలాపాలకు ఈ భూములు అత్యంత కీలకమని, దీనిపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు పంపామని ఆయన గుర్తుచేశారు.

వాణిజ్య పంటలకు మార్కెట్ కల్పించండి

ఇదే సమావేశంలో రాష్ట్ర రైతుల ప్రయోజనాలపైనా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతులు పండిస్తున్న మిర్చి, పొగాకు, ఆక్వా వంటి వాణిజ్య ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో విశేషమైన ఆదరణ ఉందని, వాటి ఎగుమతులను ప్రోత్సహించేందుకు కేంద్ర వాణిజ్య శాఖ తగిన సహకారం అందించాలని కోరారు. ఈ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అవకాశాలను కల్పించడంతో పాటు, నాణ్యతా ప్రమాణాల పెంపుదల, ప్రాసెసింగ్ సదుపాయాలు బలోపేతానికి కేంద్రం చేయూతనివ్వాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి అభ్యర్థనలపై కేంద్రమంత్రి పీయూష్ గోయల్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

## రైతులకు బేడీలా?

ఎండుతున్న పంటలకు నీరివ్వమని అడిగిన రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి పాలనలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారింది" అని హరీశ్ రావు విమర్శించారు. వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తారా? అని ప్రశ్నించారు. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు. "ఇది ప్రజా పాలన కాదు. ప్రజా పీడన. తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?" అని హరీశ్ రావు నిలదీశారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## అమరావతి ఓఆర్ఆర్, పోలవరం బ్రిడ్జి..

కిలోమీటర్ల పొడవుతో ప్రతిపాదించిన ఈ ఓఆర్ఆర్, రాజధాని ప్రాంత అభివృద్ధిలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో భవిష్యత్తులో పెరిగే రవాణా అవసరాలను తీర్చడంలో ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని ఆయన కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడే మరికొన్ని కీలక ప్రాజెక్టులను కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్ర జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను అనుసంధానిస్తూ ఒక 'ఐకానిక్' వంతెన నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహదారులు, ఇతర వంతెనల నిర్మాణానికి సైతం కేంద్రం తోడ్పాటునందించాలని విన్నవించారు. రాష్ట్ర తీరప్రాంత అభివృద్ధికి, పర్యాటక, పారిశ్రామిక కనెక్టివిటీని పెంచేందుకు బీచ్ రోడ్ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని చంద్రబాబు కోరారు. ఈ రహదారి నిర్మాణం ద్వారా తీరప్రాంత నగరాలు, ఓడరేవులు, పర్యాటక కేంద్రాల మధ్య అనుసంధానం మరింత మెరుగుపడుతుందని ఆయన వివరించారు.

## మోదీ గద్దె దిగు.. లేకుంటే ప్రజలే దింపుతారు

స్వాతంత్ర్యం తెచ్చారని సీఎం అన్నారు. సంపన్నులు, పేదలు తేడా లేకుండా డాక్టర్ అంబేడ్కర్ ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారన్నారు. ఇప్పటి వరకు సర్ ఎన్నిసార్లు జరిగినా పేదల ఓట్లకు ముప్పు కలగలేదని సీఎం అన్నారు. ఇప్పుడు మాత్రం రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అణగారిన వర్గాల నుంచి గుంజుకునేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఈసీ జ్ఞానేష్ కుమార్ ప్రయత్నిస్తున్నారని సీఎం ఆరోపించారు. ఎన్నికల సంఘం తప్పులను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలపై పోలీసులతో దాడులు చేయించడం, ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన నేతలను ఎన్నికల సంఘం కలవకపోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని సీఎం మండిపడ్డారు. కులం, మతం, ప్రాంతం, భాషల పేరుతో దేశ ప్రజలను విభజించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. దేశ ప్రజలను ఓటు ఉన్నవాళ్లు, ఓటు లేనివాళ్లుగా, రెండు వర్గాలుగా విభజిస్తున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీకి అనుకూలంగా ఉన్న వాళ్లు ఒకవైపు, వ్యతిరేకంగా ఉన్న పేదలు మరో వైపు అన్నట్లుగా మోదీ, జ్ఞానేష్ కుమార్ పరిస్థితులను మార్చారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా తీర్పునిచ్చే దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనారిటీ ఓట్లను లక్ష్యంగా చేసుకొని వాటిని తొలగిస్తున్నారని సీఎం ఆరోపించారు.

## సికింద్రాబాద్ మెడికవర్ లో దారుణం

చెప్పిన ఆసుపత్రి సిబ్బంది, కనీస హెల్త్ చెకప్ కూడా చేయకుండానే చిన్నారికి అనస్థీషియా ఇచ్చారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఉదయం 10 నుండి 11 గంటల మధ్యలోనే ఎంఆర్ఐ మెషిన్ పైనే చిన్నారి మృతి చెందగా, విషయాన్ని దాచిపెట్టి సాయంత్రం 4 గంటల వరకు చికిత్స చేస్తున్నట్టు నటించారని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. చివరకు సాయంత్రం 4 గంటలకు చిన్నారి చనిపోయిందని నిర్ధారించినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని తరలిస్తున్న సమయంలో తాము కూడా బాధతో రోదించినట్టు ఆసుపత్రి సిబ్బంది నటించారని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది.

ఉద్యోగిపై నెట్టేసి తప్పించుకున్న యాజమాన్యం?

ఈ ఘటనలో తమపైకి రాకుండా ఉండేందుకు ఒక ఉద్యోగిపై తప్పు నెట్టేసి, అతన్ని ఉద్యోగం నుండి తొలగించి, యాజమాన్యం తప్పించుకుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే మెడికవర్ ఆసుపత్రిపై పలు ఫిర్యాదులు ఉన్న నేపథ్యంలో, తాజా ఘటనతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. సంబంధిత వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- మందుముల పరమేశ్వర్ రెడ్డి..!
- వంపుగూడ డివిజన్ అభివృద్ధికి 30లక్షల నిధుల మంజూరు..!
- ప్రొసీడింగ్ కాపీల అందజేత

కాప్రా/అక్టోబర్ –08( విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ పార్టీ సీనియర్ నాయకులు పడమటి మల్లారెడ్డి మాట్లాడుతూ గురువారం వంపుగూడ అభివృద్ధి పనుల కోసం ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి 30 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీలను తీసుకోవడం జరిగిందన్నారు. వంపుగూడ డివిజన్ లోని రెడ్డి కాలనీలో 22 లక్షల 56వేల 687 రూపాయలతో సి.సి. రోడ్ పనులకు,సాకెట్ 6లక్షల 92వేల 827 రూపాయలతో డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయించిన శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డికి, స్థానిక మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కి, పడమటి మల్లారెడ్డి, తో పాటు రెడ్డి కాలనీ, సాకేత్ ఎక్స్ టెన్షన్ రెసిడెన్సియల్ అసోసియేషన్ల ప్రతినిధులు ప్రతేక ధన్యవాదములు తెలిపారు . కాంగ్రెస్ ప్రభుత్వంలో వంపుగూడ డివిజన్ అభివృద్ధికి నిధులు సమకూర్చుతూ అభివృద్ధిదిశగా అడుగులు వేస్తుందని మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో దండ్ల మురళీ, వంపుగూడ, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు టిల్లు యాదవ్, తన్నీరు శ్రీహరి, కొబ్బనూరి నాగశేషు, కొబ్బనూరి నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొట్టు బాబురావు, శ్రీకాంత్ గౌడ్, సోంనాద్, రెడ్డి కాలనీ, సాకేత్ ఎక్స్ టెన్షన్ రెసిడెన్సియల్ అసోసియేషన్ల ప్రతినిధులు జిట్టా సంతోష్ రెడ్డి, ఏ. వి. ఎన్.రావ్, మోహన్ కుమార్, రవీంద్ర తంగిరాల, కోటేశ్వరరావు, తిరుపతి రాజ్, రాజశేఖర్ యాదవ్, శ్యామ్ గౌడ్, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడుకు భరోసా..

పరామర్శించిన రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్

తెలంగాణ స్టేట్ బ్యూరో,బిజినపల్లి, అక్టోబర్ 08,విజన్ ఆంధ్ర:నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిజినేపల్లి మండలం లట్టుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు భూషయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ గురువారం హుటాహుటిన లట్టుపల్లి గ్రామానికి చేరుకుని భూషయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఎలా జరిగింది, ప్రస్తుతం తీసుకుంటున్న చికిత్స వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా భరత్ ప్రసాద్ మాట్లాడుతూ భూషయ్య పార్టీకి చేస్తున్న సేవలు అభినందనీయమని, ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ



ఆరోగ్యంతో తిరిగి ప్రజా సేవలోకి, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. భూషయ్య కూడా తనను పరామర్శించడానికి వచ్చిన భరత్ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బిజినేపల్లి మండల అధ్యక్షుడు శ్రీరాములు, నాయకులు రంజిత్, తదితర బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# కో ఆప్షన్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

- బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఎక్కువగా ఉన్నారనే భయంతోనే ఎన్నికలు వాయిదా
- రైతులు రేవంత్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు
- కేసీఆర్ భూకబ్జాలంటూ కొత్త నాటకానికి తెరలేపుతున్నారు
- రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ములకు వందల కోట్ల ఆస్తులు ఎక్కడివి? : ఎర్రబెల్లి దయాకర్‌రావు



తొర్రూర్ డివిజన్ మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 08(విజన్ ఆంధ్ర ):మున్సిపాలిటీల్లో కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కో ఆప్షన్ ఎన్నికలను నిర్వహించడం లేదని ఆయన ఆరోపించారు. గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. మున్సిపల్ కౌన్సిలర్లుగా ఎన్నికై ఏడాది కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. ప్రతి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఎక్కువగా ఉన్నందున కో ఆప్షన్ పదవులు బీఆర్ఎస్‌కు దక్కుతాయనే భయంతోనే ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తోందని విమర్శించారు. తొర్రూరు మున్సిపాలిటీలోనూ బీఆర్ఎస్‌కు చైర్మన్ పీఠం దక్కే అవకాశం ఉందనే కారణంతోనే ఎన్నికల ప్రక్రియను ముందుకు సాగనివ్వడం లేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కౌన్సిలర్లకు వారి హక్కులు కల్పించాలని, కో ఆప్షన్ ఎన్నికలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భూముల అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఎర్రబెల్లి ఆరోపించారు. కేసీఆర్‌పై భూకబ్జాల ఆరోపణలు చేస్తూ ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపుతోందని విమర్శించారు. అదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన అన్నదమ్ములకు వందల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రైతుబంధు, యూరియా కొరత, విద్యుత్ సరఫరా, పంట రుణమాఫీ తదితర అంశాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రైతు బీమా ప్రీమియం చెల్లింపునకు గడువు ముగిసినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. సాగునీరు అందించడంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. కేసీఆర్ హయాంలో రైతులు, మహిళల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించడంతో పాటు కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం అందిస్తామన్న హామీని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. సంక్షేమ పథకాలను నిలిపివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే మహిళల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పసుమర్తి సీతారాములు, మంగళపల్లి శ్రీనివాస్, రామిని శ్రీనివాస్, నల్లమాస ప్రమోద్ కుమార్, హనుమండ్ల ప్రదీప్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, మనిరాజు, బీఆర్ఎస్ కౌన్సిలర్లు భూసాని జయమ్మ, ధరావత్ పద్మ, కిన్నెర కవిత, తూర్పటి రవి, జంపా, మాడుగుల భవానీలత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ఇబ్రహీంపట్నం కోర్టులో చుక్కెదురు

- అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని ఆదేశం



తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 08,విజన్ ఆంధ్ర: ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బాలికలతో ఆయన అసభ్యంగా ప్రవర్తించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయగా, ఆ అరెస్టులను ఇబ్రహీంపట్నం కోర్టు తప్పుబట్టింది.

అసలేం జరిగింది?

ఇటీవల ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఒక కార్యక్రమంలో బాలికలతో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అసభ్యంగా ప్రవర్తించినట్లుగా ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ వీడియోను పలువురు సోషల్ మీడియాలో షేర్ చేయడంతో తీవ్ర దుమారం రేగింది. దీంతో ఆ వీడియోను పోస్ట్ చేసిన వారిపై పోలీసులు కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. అసలు నిందితుడిని వదిలేసి వీడియో బయటపెట్టిన వారిని అరెస్ట్ చేయడమేంటని ప్రజలు, ప్రతిపక్షాలు మండిపడ్డాయి.

కోర్టు ఆదేశాలు:

ఈ కేసులో అరెస్ట్ అయిన వారిని ఇబ్రహీంపట్నం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది. వీడియో పెట్టినంత మాత్రాన అరెస్ట్ చేయడం సరికాదని, వెంటనే అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని కోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు తీర్పుతో ఎమ్మెల్యేకి చుక్కెదురైనట్లయింది. సోషల్ మీడియాలో వాక్ స్వాతంత్ర్యాన్ని హరించేలా పోలీసులు వ్యవహరించారని న్యాయస్థానం అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

## వికలాంగుల ఆశలకు ప్రభుత్వం అండగా నిలవాలి



సకాలంలో అందని ప్రస్తుత పెన్షన్:

అయితే ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న రూ.4,000 పెన్షన్ కూడా అనేక ప్రాంతాల్లో సకాలంలో అందడం లేదని వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల నెలా వచ్చే ఆ చిన్న మొత్తం కోసం వారు బ్యాంకుల చుట్టూ, మీ సేవా కేంద్రాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, కొన్నిచోట్ల రెండు మూడు నెలలు ఆలస్యంగా వస్తోందని చెబుతున్నారు. చేతికి అందే ఆ డబ్బుతోనే మందులు, రోజువారీ అవసరాలు తీర్చుకుంటున్న తమకు ఆలస్యం తీవ్ర ఇబ్బందిగా మారుతోందని వారు వాపోతున్నారు.

హక్కుగా చూడాలి – హామీ నిలబెట్టుకోవాలి:

వికలాంగుల బాధను కేవలం రాజకీయ హామీగా కాకుండా, వారి హక్కుగా, మానవతా దృక్పథంతో చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ.6,000 పెన్షన్ హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, అంతవరకు ప్రస్తుత పెన్షన్లను ఎలాంటి జాప్యం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. వికలాంగుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, వారి పెన్షన్ కోసం వారినే రోడ్డెక్కాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుని వారికి అండగా నిలవాలని సర్వత్రా కోరుకుంటున్నారు

## మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం

ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత దశాబ్ద కాలంలో మొబైల్ ఫోన్లు సాధారణ కమ్యూనికేషన్ పరికరాల స్థాయి నుంచి సుపరిపాలనను అందించే ముఖ్యమైన సాధనాలుగా రూపాంతరం చెందాయని అన్నారు. 'మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు ఒక సాధనంగా మారింది' అని ఆయన పేర్కొన్నారు. భారత టెలికాం ప్రస్థానంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని ప్రధాని గుర్తుచేశారు. "2022లో ఇదే వేదికపై దేశంలో 5జీ సేవలను ప్రారంభించాం. 2023 నాటికి 5జీని దేశవ్యాప్తంగా విస్తరింపజేయడంలో ముందడుగు వేశాం. ఈ రోజు దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ కనెక్టివిటీ చేరింది. ప్రస్తుతం దేశంలో 5.5 లక్షలకు పైగా 5జీ బేస్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం 10 రెట్లు పెరిగింది" అని ప్రధాని వివరించారు. ఒక దశాబ్దం క్రితం దేశంలో 'డిజిటల్ విభజన' ఒక పెద్ద సవాలుగా ఉండేదని, కొత్త సాంకేతికత కొందరికే దక్కేదని మోదీ గుర్తుచేశారు. ఈ సమస్యను అధిగమించేందుకే 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించామని, మొబైల్ ఫోన్‌ను కేంద్రంగా చేసుకుని డిజిటల్ సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తెచ్చామని వివరించారు. భారతీయులకు టెలికాం అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదని, అంతకు మించి అని ఆయన అన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో భారత డిజిటల్ వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో కార్యకలాపాలు స్తంభించిపోయినప్పుడు కూడా, మన దేశంలో కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా సంస్థలు డిజిటల్ మౌలిక సదుపాయాల వల్లే నిరంతరాయంగా పనిచేయగలిగాయని గుర్తుచేశారు. ఈ ఏడాది ఐఎంసీ థీమ్ 'సరిహద్దులు లేని విస్తరణ' (ౡఖ్రీవ ఔటౖఫ్రశీట్ దీశీబఅఖుతీఅవం) అని, ఇది భారత టెలికాం, డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుందని మోదీ అన్నారు. అక్టోబర్ 7 నుంచి 10 వరకు జరగనున్న ఈ సదస్సును టెలికమ్యూనికేషన్స్ విభాగం, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన దేశ, విదేశీ టెలికాం ఆపరేటర్లు, పరిశ్రమల అధిపతులు, నిపుణులు, స్టార్టప్ ప్రతినిధులకు ప్రధాని స్వాగతం పలికారు.

## "జిమ్ జిమ్ తార.. జిమ్ జిమ్ తార.. మా కాలేజ్ ఎక్కడ చిన్నోడా"

అసలు సమస్య ఏంటి?

జగిత్యాల మెడికల్ కాలేజీ ప్రారంభమై ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు సొంత పర్మినెంట్ బిల్డింగ్ నిర్మాణం కాలేదు. విద్యార్థులు తాత్కాలిక భవనాల్లోనే తరగతులు వింటున్నారు. ల్యాబ్ సౌకర్యాలు, హాస్టల్ వసతులు, లైబ్రరీ వంటి మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేషెంట్లకు సైతం సరైన వైద్యం అందించేందుకు ఇబ్బంది అవుతోందని విద్యార్థులు వాపోతున్నారు.

పాటతో నిరసన – వైరల్ అవుతున్న వీడియో:

ఈ నేపథ్యంలోనే విద్యార్థులు తమదైన శైలిలో నిరసనకు దిగారు. "జిమ్ జిమ్ తార.. జిమ్ జిమ్ తార.. కాలేజ్ ఎక్కడ చిన్నోడా.. బిల్డింగ్ ఏది చిన్నోడా" అంటూ పాటలు పాడుతూ తమ ఆవేదనను వెళ్లగక్కారు. కాలేజీ ఆవరణలోనే వారు చేసిన ఈ నిరసన ప్రదర్శనకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు ఇన్‌స్టా, ట్విట్టర్, ఫేస్‌బుక్ లలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

ప్రభుత్వం స్పందించాలి:

విద్యార్థుల ఈ క్రియేటివ్ నిరసనకు నెటిజన్ల నుంచి భారీ మద్దతు లభిస్తోంది. "వైద్య విద్యను నిర్లక్ష్యం చేయవద్దు", "వెంటనే పర్మినెంట్ బిల్డింగ్ నిర్మించాలి" అంటూ కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి జగిత్యాల మెడికల్ కాలేజీకి పర్మినెంట్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దని తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# 20వ జాతీయ అంతర్-జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌కు పకడ్బందీ

- అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

సంగారెడ్డి, డెస్క్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 8: తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో సంగారెడ్డి జిల్లాలోని వోక్సెన్ విశ్వవిద్యాలయంలో వచ్చే నవంబర్ మాసం లో నిర్వహించనున్న 20వ జాతీయ అంతర్–జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ మీట్ , 2026 కు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తన ఛాంబర్ నుంచి స్పోర్ట్స్ అథారిటీ, పోలీస్ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఆర్డీవో, ఆర్టీసీ, పంచాయతీరాజ్,సంబంధిత శాఖల అధికారులతో జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా 650కి పైగా జిల్లాల నుంచి 6,000 మందికి పైగా అండర్––14, అండర్––16 కేటగిరీలకు చెందిన జూనియర్ అథ్లెట్లు, సుమారు 1,500 మంది కోచ్‌లు, సాంకేతిక అధికారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. వోక్సెన్ విశ్వవిద్యాలయ ప్రాంగణం, క్రీడా మైదానాలు, క్రీడాకారుల వసతి ప్రాంతాల వద్ద తగినంత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని



పోలీస్ శాఖను ఆదేశించారు. జాతీయ స్థాయి క్రీడాకారులు, అధికారులు, ప్రముఖుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా ఎన్‌హెచ్––65పై ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. క్రీడా వేదిక వద్ద 24 గంటలు అందుబాటులో ఉండే వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బంది, క్రీడా వైద్య నిపుణుల సహాయక బృందాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్య సేవలు అందించేలా అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని అన్నారు. క్రీడాకారుల వసతి, భోజన ప్రాంతాల్లో పరిశుభ్రతతో పాటు ఆహార భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక అధికారులు, ఇతర ప్రతినిధుల రాకపోకలకు అనుగుణంగా నవంబర్ 12 నుంచి 17వ తేదీ వరకు సికింద్రాబాద్, లింగంపల్లి రైల్వే స్టేషన్లు, ఎంజీబీఎస్ తదితర ప్రధాన రవాణా కేంద్రాల నుంచి వోక్సెన్ విశ్వవిద్యాలయం వరకు ప్రత్యేక టీజీఎస్‌ఆర్టీసీ షటిల్ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక అధికారులు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిరోజూ తగినంత తాగునీటి సరఫరా ఉండేలా చూడాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణకు అవసరమైన సిబ్బంది, పరికరాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్రీడా వేదిక, వసతి ప్రాంతాలు, భోజనశాలలు, వైద్య కేంద్రాలు, పార్కింగ్ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లను కూడా సిద్ధంగా ఉంచాలని అన్నారు.జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలకు వచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు, ప్రముఖులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, తమకు అప్పగించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. ఈ గూగుల్ మీట్ ద్వారా సమీక్షలో జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ పాండు , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ,లలితా దేవి , సంగారెడ్డి ఆర్డీవో రాజేందర్ ,ఆర్టీసీ అధికారులు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అనుభవమే గొప్ప ఆస్తి

సీఎం, పీఎంగా 25 ఏళ్ల అధికార ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ తన రాజకీయ జీవితం, వ్యక్తిగత అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, తన జీవితంలోని ప్రతి క్షణం, ప్రతి సంఘటన తనకు ఎన్నో విలువైన పాఠాలు నేర్పించాయని తెలిపారు. సాధించిన ప్రతి విజయం తనను మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని అన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు. తన చిన్నతనం రోజులను గుర్తుచేసుకుంటూ, గుజరాత్‌లోని వడ్నగర్‌ను ప్రస్తావించారు ప్రధాని మోదీ. తాను ఎప్పుడూ పాఠశాలకు అందరికంటే ముందుగా వచ్చే విద్యార్థులలో ఒకడినని తెలిపారు. నేర్చుకోవాలనే తపన తన జీవితంలో ఒక భాగమని, నేటికీ తాను ఎప్పుడూ ఒక విద్యార్థిగానే భావిస్తానని పేర్కొన్నారు. తన చదువు, నేర్చుకునే తపన ఎన్నటికీ తగ్గకూడదని దేవుడిని ప్రార్థించినట్లు వెల్లడించారు. జీవితంలో ఎదురైన కష్టాల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని చెబుతూ, "నన్ను కించపరిచిన వారు నాకు కోసం తిరిగి నిలబడటం నేర్పించారు. నన్ను వ్యతిరేకించిన వారు ప్రజాస్వామ్య శక్తిని నేర్పించారు. ప్రతి సంక్షోభం నా సహనానికి ఒక పరీక్షగా నిలిచింది" అని అన్నారు. బాధ్యతలను ఒక లక్ష్యంగా మార్చుకున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కార్యాచరణే తన మతమని, భగవద్గీత బోధించిన 'కర్మణ్యే వాధికారస్తే' మార్గంలోనే నడుస్తున్నానని చెప్పారు. తాను ఎప్పుడూ కీర్తి ప్రతిష్ఠల గురించి పట్టించుకోలేదని, కేవలం దేశం కోసం పని చేయడమే తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాతికేళ్ల పాటు ప్రభుత్వం అధినేతగా కొనసాగుతానని తాను అసలు ఊహించలేదని, తన కెరీర్ ఇలా సాగుతుందని అసలు ఊహించలేదు అన్నారు. "దేశం నాకు చాలా ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత అందరికంటే ఎక్కువగా ఉంటుంది. భారత్‌లోని ప్రతి పౌరుడికీ నాపై అత్యంత హక్కు ఉందని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను" అన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ, "నేను దేశప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 7 అక్టోబర్ 2001న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ ఘట్టం వస్తుందని అనుకోలేదు. ఈరోజు ప్రభుత్వ అధినేతగా నిరంతరం సేవ చేస్తూ నేను 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాను. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదాల ఫలితం. బీజేపీ, ఎన్డీఏ, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉన్న రాజకీయ సహచరులందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేను దేశ ప్రజల పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అన్నారు. మరోవైపు 25 ఏళ్ల సుదీర్ఘ కాలంపాటు ప్రభుత్వ అధినేతగా పనిచేసిన ప్రధాని మోదీ నాయకత్వాన్ని కేంద్ర కేబినెట్ మంగళవారం ప్రశంసించింది. తొలుత గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత భారత ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడింది. 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళుతున్నారని పేర్కొంది. విశేష జనాదరణ పొందుతూ మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేస్తూ, ఈ మేరకు కేంద్ర కేబినెట్ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. గుజరాత్ ముఖ్యమంత్రిగా వరుసగా మూడుసార్లు సేవలందించిన సమయంలో మోదీ పలు విజయవంతమైన కార్యక్రమాలను చేపట్టారని కేబినెట్ పేర్కొంది. గుజరాత్‌లో అమలు చేసిన పథకాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ దార్శనికతతో ముందుకు సాగుతున్నారని తెలిపింది. చిన్నతనంలో తన తల్లి ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితులను, దేశంలో పేదరికాన్ని స్వయంగా చూసిన అనుభవం మోదీ విధానాలపై ప్రభావం చూపిందని పేర్కొంది. ఆ అనుభవాలతో ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారని తెలిపింది. మహిళలు, రైతులు, యువతకు అవకాశాలను విస్తరించేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని కేబినెట్ పేర్కొంది. దేశ అభివృద్ధికి అవసరమైన సంస్కరణలను ధైర్యంగా చేపడుతున్నారని తెలిపింది. మోదీ నాయకత్వంలో మూలధన వ్యయం రూ.12 లక్షల కోట్లకు పెరిగిందని వెల్లడించింది. హైవేల విస్తరణ, రైల్వేల ఆధునికీకరణ వేగంగా జరుగుతున్నాయని పేర్కొంది. అలాగే మోదీ పాలనలో డిజిటల్ సేవల్లోనూ విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని కేబినెట్ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లు, అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న సమయంలోనూ తన నాయకత్వ సామర్థ్యంతో దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొంది. అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు ప్రాధాన్యం మరింత పెరుగుతోందని తెలిపింది. దేశ భద్రత విషయంలోనూ ప్రధాని మోదీ రాజీపడని వైఖరిని అవలంబిస్తున్నారని కేబినెట్ తీర్మానంలో పేర్కొంది. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి చర్యలు ఇందుకు నిదర్శనమని తెలిపింది. 2047 నాటికి సుసంపన్న, అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించాలన్న ప్రధాని మోదీ దార్శనికతకు మద్దతుగా నిలుస్తూ తీర్మానాన్ని ఆమోదిస్తున్నట్లు కేబినెట్ వెల్లడించింది. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్, లాజిస్టిక్స్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రవాణా రంగంలో పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టుల పర్యవేక్షణలో ఈ సంస్థ కీలకంగా వ్యవహరించనుందని కేంద్ర ఐటీ, సమాచారశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. వివిధ మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయ లోపాలను తగ్గించి మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచేలా ఇట్లా పనిచేస్తుందని ఆయన వివరించారు. రూ.500 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టే మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల సాంకేతిక అర్హతలను ఇట్లా మదింపు చేస్తుందని తెలిపారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా రూ.10 వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకూ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ గ్రోత్ ఫండ్ ద్వారా ఎంఎస్ ఎంఈ లకు దీర్ఘకాలంలో అవసరమైన పెట్టుబడులు అందుబాటులోకి వస్తాయని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

# డిజిటల్ బోధనతో మెరుగైన అభ్యసన

**-14 మండలాల గణిత ఉపాధ్యాయులకు శిక్షణ**
**-విద్యార్థుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలి**
**-కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్-08(విజన్ ఆంధ్ర)డిజిటల్ సాంకేతికతను తరగతి గది బోధనతో అనుసంధానం చేసి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురువారం మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న డిజిటల్ అక్షరాస్యత శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఖాన్ అకాడమీ మార్గదర్శకాలకు అనుగుణంగా డిజిటల్ వనరులను సమర్థంగా వినియోగించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలన్నారు. ప్రతి విద్యార్థి నిర్దేశిత అభ్యసన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా గణిత నైపుణ్యాల పెంపునకు డిజిటల్ సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించాలన్నారు. జిల్లాలోని 14 మండలాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు. ఏఎంఓ డా. పి.ఎం. షేక్ శిక్షణ అంశాలపై మార్గదర్శకత్వం అందించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, 14 మండలాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కె జి బి వి అతిథి ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8:(విజన్ ఆంధ్ర)జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో ఖాళీగా ఉన్న అతిథి ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. గురువారం జిల్లాలో నిర్వహించిన ప్రతిని ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అతిథి ఉపాధ్యాయుల ఎంపికలో అభ్యర్థుల బోధనా నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్కు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హత కలిగిన అభ్యర్థులను పూర్తిగా పారదర్శకంగా, మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థులు ప్రదర్శించిన బోధనా తీరును స్వయంగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. అర్హత, ప్రతిభ కలిగిన అభ్యర్థులకు మాత్రమే అవకాశం లభిస్తుందని తెలిపారు. అభ్యర్థులు దళారులు, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, అతిథి ఉపాధ్యాయుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరుగుతుందని తెలిపారు.

# జిల్లా అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకం, ప్రజల ఆర్థిక ప్రగతికి విస్తృతంగా రుణాలు అందించాలి

**రుణ లక్ష్యాలను సాధించాలి,**
**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,**



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో (విజన్ఆంధ్ర) అక్టోబర్ 08 ప్రజల ఆర్థిక ప్రగతికి, పేదలు, ఔత్సాహికులకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి బ్యాంకులు విస్తృతంగా రుణాలు అందించి జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మొదటి త్రైమాసిక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డీసీసీ) బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో బ్యాంకుల ద్వారా అమలు చేస్తున్న రుణ పథకాలు, నిర్దేశిత లక్ష్యాల సాధన, వివిధ ప్రభుత్వ పథకాలకు రుణాల మంజూరు తదితర అంశాలపై శాఖల వారీగా, బ్యాంకర్లు అందించిన వ్యవసాయ అనుబంధ రంగాలు, మహిళల, ఒత్సాహిక రుణాల మంజూరు, సాధించిన లక్ష్యాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, బ్యాంకుల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ……, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, ఆర్థికాభివృద్ధి పథకాలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణ సదుపాయాలు కల్పించాలని బ్యాంకర్లను ఆదేశించారు. విద్యా రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాలు, పీఎం సూర్య ఘర్ పథకం, వ్యవసాయ రుణాలు, ఇన్వెస్ట్‌మెంట్ క్రెడిట్ రుణాల మంజూరును మరింత పెంచాలని కలెక్టర్ బ్యాంక్ అధికారులకు సూచించారు. బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు పెద్దఎత్తున రుణాలు మంజూరు చేయాలని, రుణాల మంజూరులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, బ్యాంకర్లతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు విద్యా రుణాలపై విస్తృత అవగాహన కల్పించి, ఉన్నత విద్యను అభ్యసించేందుకు రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. వ్యవసాయ రుణాల మంజూరు, రెన్యువల్ సమయంలో రీసర్వే కారణంగా సమస్యలు తలెత్తినట్లయితే, సంబంధిత రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను వెంటనేపరిష్కరించుకోవాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆధార్ సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు సమీప ప్రాంతాల్లోనే ఆధార్ సేవలు అందేలా అవసరమైన సిబ్బంది, సాంకేతిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ఆధార్ సేవలు కీలకమని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. శాశ్వత ఆధార్ కేంద్రాల ఏర్పాటుతో ప్రజల సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా కావడంతో పాటు ఆధార్ సంబంధిత సేవలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. బ్యాంకులు, ప్రభుత్వ శాఖల అధికారులుసమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు వివిధ ప్రభుత్వ పథకాల కింద రుణాలు అందేలా బ్యాంకర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో బ్యాంకుల పాత్ర కీలకమని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయం, స్వయం ఉపాధి, చిన్నతరహా పరిశ్రమలు, మహిళా సంఘాలు, నిరుద్యోగ యువతకు రుణ సదుపాయాలు కల్పించడం ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు తమ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, అవసరమైన దరఖాస్తులు, పత్రాలను బ్యాంకులకు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకర్లు రుణ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిశీలించి, అర్హులకు రుణాలు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వివిధ ప్రభుత్వ పథకాల కింద నిర్దేశించిన రుణ లక్ష్యాల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, లక్ష్యాల సాధనలో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, బ్యాంకర్లు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈసమావేశంలోడిఆర్ఓపాండు, యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్, డీసీసీ/డీఎల్ఆర్సీ కన్వీనర్ డి. వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, ఆర్బీఐ మేనేజర్ ప్రదీప్ చంద్ర నాయక్, నాబార్డ్ అధికారి చందు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ సందీప్ కుమార్

**-వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**
**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ :08(విజన్ ఆంధ్ర)ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా నూతనంగా నియమితులైన సందీప్ కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, వృత్తిపట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలను పారదర్శకంగా, నిబంధనల ప్రకరం వేగవంతంగా అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

## పెండింగ్ నోటీసుల పంపిణి వేగవంతంగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

సంగారెడ్డి బ్యూరో ,అక్టోబర్ :8(విజన్ ఆంధ్ర )ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ, ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తూ, అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ సంగీతతో కలిసి ఎస్ఐఆర్--2026 ప్రక్రియపై ఆర్డీఓ (ఈఆర్ఓ) లు, తహసీల్దార్లు, (ఏఈఆర్ఓ), మునిసిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏఎస్డీడీ జాబితాను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, గుర్తించిన అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్దేశిత స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి అవసరమైన వివరాలు, పత్రాలను సేకరించాలని, నిబంధనల ప్రకారం ఫారం--6, 7, 8 దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. అర్హులైన ఓటర్లకు జాబితాలో స్థానం కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఏఈఆర్ఓలు, మునిసిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# టీబీ రహిత గ్రామాలే లక్ష్యం

**పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**20 గ్రామాల సర్పంచులు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు.. 20 మంది బాధితులకు పోషణ కిట్లు**



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 08, విజన్ ఆంధ్ర బ్యూరో:జిల్లాను టీబీ రహితంగా తీర్చిదిద్దేందుకు వైద్య సిబ్బంది పక్కా కార్యాచరణ ప్రణాళికతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీబీ లక్షణాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స, మందులు, పోషకాహారంపై అవగాహన కల్పించడంతో పాటు టీబీ ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేశారు. టీబీ రహిత గ్రామాలుగా ఎంపికైన 20 గ్రామ పంచాయతీల సర్పంచులు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా 20 మంది క్షయ బాధితులకు పోషణ కిట్లు పంపిణీ చేశారు. జిల్లాలోని గ్రామాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో టీబీ లక్షణాలున్న వారిని గుర్తించి వెంటనే పరీక్షలు చేయించాలని కలెక్టర్ సూచించారు. బాధితులకు వైద్యం, మందులు, అవసరమైన సహాయం అందిస్తూ పూర్తిగా కోలుకునే వరకు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎంపికైన గ్రామాలు: రామన్నపేట, దేశాయిపల్లి, శాభాష్‌పల్లి, కిష్టారావుపల్లె, ఆరెపల్లి, హీరాలాల్ తండా, పొన్నాలపల్లి, గొల్లపల్లి, శివంగాలపల్లి, మర్తన్నపేట, గోపాలపల్లి, రూప్లానాయక్ తండా, సర్పంచ్ తండా, పాపయ్యపల్లి, బాబాయి చెరువు తండా, బావుసింగ్ నాయక్ తండా, ఎర్రగడ్డ తండా, జవహర్‌లాల్ నాయక్ తండా, అచ్చన్నపల్లి, పోతిరెడ్డిపల్లికార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్, వైద్యులు, సర్పంచులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర)హనుమకొండ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. అప్పయ్య గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరోకేర్ హాస్పిటల్, శాంతి సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, డా. సుమన్ కిడ్నీ & ఆండ్రో కేర్ హాస్పిటల్, వేద హాస్పిటల్లను సందర్శించి ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలు, సంబంధిత రికార్డులు, సిబ్బంది వివరాలు, పరిశుభ్రత, రోగుల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. అప్పయ్య మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ కేంద్రాలు తదితర వైద్య సంస్థలు క్లినికల్ ఇష్టబ్లిష్మెంట్స్ యాక్ట్ కింద తప్పనిసరిగా నమోదు చేసుకుని, చట్టంలోని నిబంధనలు మరియు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్య సంస్థలు తమ వద్ద ఉన్న వైద్యులు, పారామెడికల్ సిబ్బంది అర్హతలు, అందుబాటులో ఉన్న పరికరాలు, అత్యవసర సేవలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగుల రికార్డుల నిర్వహణ తదితర అంశాల్లో నిర్దేశిత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. అలాగే ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, పరిశుభ్రమైన మరియు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వైద్య సంస్థలపై క్లినికల్ ఇష్టబ్లిష్మెంట్స్ యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ డా. అప్పయ్య స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రైవేట్ వైద్య సంస్థలపై తనిఖీలు, పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# టీజీఎస్ఆర్టీసీ ఎన్నికల నిర్వహణపై పోలీసుల సమీక్ష సమావేశం

## ప్రశాంతంగా,సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి




మేడిపల్లి, అక్టోబర్ 8: త్వరలో జరగనున్న టీజీఎస్ఆర్టీసీ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు మేడిపల్లి పోలీసుల ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ డిపో మేనేజర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జలేందర్ రెడ్డి తో పాటు ఎస్ఐలు,ఉదయ్ భాస్కర్,ఏడుకొండలు, నర్సింగరావు,చెంగిచెర్ల డిపో మేనేజర్ స్వాతి,ఉప్పల్ డిపో మేనేజర్ రామ్మోహన్,వర్క్‌షాప్ వర్క్స్ మేనేజర్ జాకీర్ హుస్సేన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,సీసీటీవీ కెమెరాల ఏర్పాటు,వాటి పనితీరు,వివిధ కార్మిక సంఘాల మధ్య సమన్వయం,ఓటర్ల వివరాలు,భద్రతా చర్యలపై చర్చించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ
## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
## బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ రాథోడ్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పటేల్ మనోహర్ గౌడ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 ( విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని విజయవంతం చేసిందని బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ రాథోడ్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పటేల్ మనోహర్ గౌడ్ అన్నారు. గ్రామంలో మొత్తం రేషన్ కార్డులు 213 కాగా అందులో 182 పాతవి, 31 కొత్తవి ఉన్నాయని వారు స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోగల బురాన్ పల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా పారదర్శకతను డిజిటల్ సేవలను మెరుగు పరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించి ప్రభుత్వం ముందుకెళ్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డు ఇవ్వలేక పోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి లబ్ధిదారునికి స్మార్ట్ రేషన్ కార్డ్ అందజేయడం అభినందనీయమని కొనియాడారు. గత ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల యోగక్షేమాలను పట్టించుకోని ఏ ప్రభుత్వాన్నైనా అధః పాతాళానికి తొక్కుతారని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తలారి వినోద్ కుమార్, జిపిఓ ఆగిర్ల భీమన్న ముదిరాజ్, రేషన్ డీలర్ పటేల్ జయకృష్ణ గౌడ్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ, అహింస దినోత్సవ ముగింపు వేడుకలు



హైదరాబాద్, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర) : గాంధీ జయంతి, అంతర్జాతీయ అహింస దినోత్సవ ముగింపు వేడుకలు తెలంగాణ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో అబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథి, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి హాజరయ్యారు. జస్టిస్ వామన్ రావు, ప్రొ.సూర్య ధనుంజయ్, లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, మేజర్ ప్రొ.కె.ఏ.శివప్రసాద్, లయన్ ప్రేమ్ చంద్ మునోత్ జైన్, డా.రాజ్ నారాయణ ముదిరాజ్, డా.మహమ్మద్ అక్తర్ అలీ, మేఘన స్వప్న రాజేష్, తాసిన్ సభ, జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్యులు పాల్గొన్నారు. గాంధీ శాంతి పురస్కారాలు–2026ను టి.అంజన దేవి, ప్రొ.జగన్మోహన్ సిద్ధ, డా.మృదుల నందన, డా.ఎం.రాజ్ కుమార్, డా.సంగీత మోత్కురు, డా.రవితేజ, లెఫ్టినెంట్ డా.బి.దీపిక, డా.పి.అశ్విని రెడ్డి, ఎస్.మధుసూదన్, జి.అంజయ్య, ఎం.విజయభాస్కర్ రెడ్డి, కె.జోజి రెడ్డి, తరుణ్ కుమార్ మెహతా, ఎడ్ల బాలరాజ్, పి.సుందర్, ఎం.కిరణ్మయి, కె.రవీందర్, ఎండీ సోహెబ్ రూమీ, జమీల్ రబ్బాని, మిత్రా జాన్ బనయన్, కె.ప్రపూర్ణ రెడ్డిలకు అందజేశారు. కూచిపూడి కళాకారులు కుమారి శిరీష, చిన్నారి సిరి నందన, భరతనాట్యం కళాకారుడు నెహ్రూ నాయక్, వ్యాసరచన పోటీల విజేతలను సన్మానించారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుకు బోడుప్పల్ బీఆర్ఎస్ శ్రీకారం

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక శిబిరం
## అర్హత ఉన్న పట్టభద్రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
## బీఆర్ఎస్ యువజన నాయకుడు బంధారపు శ్రీధర్ గౌడ్




బోడుప్పల్,అక్టోబర్ 08(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : హైదరాబాద్,రంగారెడ్డి,మహబూబ్‌నగర్ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలనే లక్ష్యంతో బోడుప్పల్ బీఆర్ఎస్ ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. బోడుప్పల్ నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆదేశాల మేరకు యువజన నాయకుడు బందారపు శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో నేటి నుంచి పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పట్టభద్రుల ఓటరు నమోదు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ.. 2021లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల మాదిరిగానే ఈసారి కూడా అర్హత ఉన్న పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు,నమోదు చేసుకునే వారికి అవసరమైన సహకారం అందించేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటరు నమోదుకు తమ వెంట ఫోటో,డిగ్రీ మెమో,ఆధార్ కార్డు,ఓటర్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు. బోడుప్పల్ సర్కిల్ లోని బోడుప్పల్,చెంగిచెర్ల డివిజన్ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామల మనోహర్‌రెడ్డి,పులకండ్ల కీర్తన్‌రెడ్డి,ఉప్పరి విజయ్,బింగి శ్రీకాంత్ యాదవ్,మురళి,కృష్ణ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షల వ్యయంతో మహిళా సమాఖ్య భవనం, డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేసిన

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గట్టు అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం పరిధిలో గొర్లఖాన్దొడ్డి గ్రామంలో 20 లక్షల వ్యయంతో నూతన మహిళా సమైక్య బిల్డింగ్ (భవనం ), డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే కి సర్పంచ్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీటవేస్తూ మహిళలకు మహిళ సమైక్య ఏర్పాటు చేసుకొని మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుంది. ప్రతి మహిళలు మహిళా సంఘాలలో సభ్యురాలుగా ఉండి ఆర్థికంగా బలోపితం కావాలని ప్రభుత్వం ఇచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా సమాఖ్య భవనంలో మహిళలు సమావేశాలు నిర్వహించుకోవాలి అని తెలపారుమహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే గ్రామం నియోజకవర్గ, జిల్లా రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నప్పుడు గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రస్తుతం ఎల్ నీనో ప్రభావం ప్రపంచం మొత్తం నీటి సమస్య ఉంది కాబట్టి రైతులు తక్కువ నీటిని ఉపయోగించి పంటలను వేసుకోవాలని, పంటలను వేయరాదని సూచించారు. అదేవిధంగా రైతులు నీటిని వృధా చేయరాదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటిలో అర్హులైన లబ్ధిదారులకు కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లులు వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచ్ శేఖమ్మ ఆంజనేయులు, ఎంపీడీవో డిపిఓ, నాయకులు గద్వాల తిమ్మప్ప, సిద్ధు, తిమ్మప్ప, నారాయణ, మధుసూదన్ రెడ్డి , నారాయణరెడ్డి, శేఖర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీజేపీ ఎస్ఈ.తో సాగునీరు, తాగునీరు, విద్యుత్ సమస్యలపై చర్చించిన

## ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పీజేపీ ఎస్ఈ తో అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు,పల్లెపాడు, ఆర్.గార్లపాడు, ధర్మవరం, చందూరు గ్రామాల ప్రజలు, రైతులు తులసి గురువారం ప్రత్యేకంగా భేటీ అయ్యి ఆయా గ్రామాలకు సకాలంలో సాగునీరు విడుదల చేయడం, కాలువల మరమ్మతులు చేపట్టడం వంటి అంశాలపై చర్చించారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, పనిచేయని బోర్లు, మోటార్లను వెంటనే మరమ్మతు చేసి ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు సాగునీటి విషయంలో ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సకాలంలో అందించడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నివారించడం, రైతులకు సంబంధించిన విద్యుత్ సబ్సిడీ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రైతులు, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజయుడు విజ్ఞప్తి చేయగా, పీజేపీ ఎస్ఈ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పల్లెపాడు శంకర్ రెడ్డి, సత్యా రెడ్డి, సర్పంచ్ రమేష్ మౌర్య, గోపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్, జాల గురుస్వామి, టి. నాగేంద్రం, బోయ వెంకటస్వామి, కె. లక్ష్మీనారాయణ, ధర్మవరం సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, ఆర్.గార్లపాడు సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, ధర్మవరం రంగారెడ్డి, తదితర రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం

## జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



గద్వాల అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు జిల్లాలో నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, బీట్ సిస్టమ్, పెట్రోలింగ్, సిసిటిఎన్ఎస్, ట్రాఫిక్ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా, బాధితులకు సత్వర న్యాయం అందేలా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తులో జాప్యం, విధుల్లో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. నేరం జరిగిన తర్వాత స్పందించడమే కాకుండా,నేరం జరగకుండా ముందే అడ్డుకోవడమే లక్ష్యంగా పోలీసింగ్ ఉండాలని ఎస్పీ సూచించారు. ప్రతి గ్రామం, కాలనీలో బీట్ సిస్టమ్‌ను మరింత పటిష్టం చేసి స్థానిక సమస్యలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, అసాంఘిక కార్యకలాపాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. బీట్ సిబ్బంది ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని, బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా విజిబుల్ పోలీసింగ్‌ను పెంచాలని ఆదేశించారు. సిసిటిఎన్ఎస్. పనితీరుపై సమీక్షిస్తూ పోలీస్ స్టేషన్లలో ఎలాంటి పనులు పెండింగ్‌లో ఉండకూడదని, కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ దర్యాప్తును మరింత వేగవంతం చేయాలని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించి, దొంగిలించబడిన సొత్తును రికవరీ చేసి బాధితులకు అందించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై గ్రామస్థాయి వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా గంజాయి, మట్కా, జూదం, ఇసుక అక్రమ రవాణా, రాణా రైస్ అక్రమ తరలింపు వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న దేవి నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి మండపం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని, మండపాలు, నిమజ్జన కార్యక్రమాలు, ట్రాఫిక్, ప్రజల రాకపోకలపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. సంబంధిత శాఖలు, మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ చైల్డ్ అండ్ ఉమెన్ సేఫ్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు సూచించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. శంకర్, డీఎస్పీ గద్వాల వై. మొగిలయ్య, సీఐలు, ఎస్సైలు, జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి, కథకుడు జింబో సాహిత్యంపై సమగ్ర సమీక్ష

హైదరాబాద్, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర) : లామకాన్‌లో ప్రముఖ కవి, కథకుడు జింబో సాహిత్యంపై ప్రత్యేక సమీక్షా కార్యక్రమం నిర్వహించినట్లు డా.బి.నర్సింగరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జింబో సుమారు పది కథా సంకలనాలు, పది కవితా సంపుటాలతో పాటు తెలుగు భాషపై గ్రంథం రచించినట్లు కార్యక్రమ సమన్వయకర్త డా.సత్యనారాయణ తెలిపారు. బృహత్కథ, గాథాసప్తశతి వంటి ప్రాచీన సాహిత్య వారసత్వానికి పూర్వ కరీంనగర్ ప్రాంతంతో ఉన్న సంబంధాన్ని వివరించారు. జింబో తన రచనల్లో కోర్టు, న్యాయవ్యవస్థ అనుభవాలు, మానవ సంబంధాలు, బాల్యస్మృతులు, వేములవాడ అనుబంధాన్ని ప్రతిబింబించినట్లు వివరించారు. సాహిత్యాభిమానుల ప్రశ్నలకు జింబో సమాధానమిచ్చారు. నిర్వహకులను సాహిత్యాభిమానులు అభినందించారు.

# టీబీ రహిత జిల్లాకు కృషి చేయాలి

## టీబీ వ్యాధిపై అవగాహన అవసరం..
## న్యూట్రి ఫుడ్ అందించేందుకు దాతలు సహకరించాలి
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర బ్యూరో)టీబీ వ్యాధిపై అవగాహనతో ప్రతి ఒక్కరూ టీబీ రహిత జిల్లాకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం ఢిల్లీలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా ఇతర అతిథులతో కలిసి ' టీబీ ముక్త భారత్ అభియాన్ కోసం' నినాదంతో జోష్ (జాయింట్ స్వార్డ్ ఫర్ హెల్త్) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్వాలలోని ఐడిఓసి మినీ సమావేశపు మందిరంలో జోష్ కార్యక్రమాన్ని కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి తిలకించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, టిబి వ్యాధి సోకిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు ప్రబలకుండా అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. వ్యాధి సోకిన వ్యక్తులు అవసరమైన మందులు వాడడమే కాక మంచి పౌష్టికాహారం తీసుకోవాల్సిన అవసరం ఉన్నందున ఎవరైనా సరే దాతలు న్యూట్రి ఫుడ్ అందించేందుకు ముందుకు రావాలని కోరారు. టిబి లక్షణాలు ఉన్న వ్యక్తులు సమీపంలోని వైద్యశాలలలో ఎక్స్–రే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టిబి వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు జిల్లాలోని ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, మై భారత్ వాలంటీర్లు, స్నేహ గ్రూపుల సభ్యులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మండలానికి ఒక టీబి పేషంట్ ను ఎంపిడీవోలు దత్తత తీసుకొని వారికి అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. అనంతరం జిల్లాలోని ఖమ్మంపాడు, కోదండపురం, బస్వాపురం, ఇటిక్యాలపాడు, గుర్రం గడ్డ టిబి ముక్త గ్రామ పంచాయతీలుగా ఎంపికైనందున సంబంధిత గ్రామాల సర్పంచులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి, డిప్యూటీ డిఎంహెచ్వో అస్గర్ అలీ, ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ అయ్యపు రెడ్డి, టీబీ ప్రోగ్రాం అధికారి రాజు, వివిధ మండలాల ఎంపీడీవోలు, పలువురు సర్పంచులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహ దంపతులకు రూ.30 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో కులాంతర వివాహాలు చేసుకున్న 12 మంది లబ్ధిదారులకు రూ.30 లక్షల విలువైన చెక్కులను అలంపూర్ శాసనసభ్యులు విజయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ, కులాంతర వివాహాలు సమాజంలో కుల వివక్షను తగ్గించి, సమానత్వం,సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. కులాంతర వివాహం చేసుకున్న దంపతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కులాలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, ఐకమత్యంతో జీవించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ పెన్షన్ల మంజూరు

## దివ్యాంగుల పెన్షన్ల ధ్రువీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన
## జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర బ్యూరో)ప్రభుత్వం అర్హులైన వారందరికీ నిబంధనల ప్రకారం పెన్షన్లు మంజూరు చేస్తుందని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. గురువారం గద్వాల మండలంలోని మేలచెరువు, నల్ల దేవునిపల్లి గ్రామాల్లో పెన్షన్ల జిల్లా స్థాయి ధ్రువీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు పాల్గొని, దివ్యాంగుల పెన్షన్ల ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వ పెన్షన్లు అందేలా ధ్రువీకరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పెన్షన్లకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు లక్ష్యాలను పెద్దగా నిర్దేశించుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## ప్రతి ఒక్కరి ప్రయాణం భిన్నమే.. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి.

### నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక




నారాయణపేట, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) విద్యార్థులు లక్ష్యాలను పెద్దగా నిర్దేశించుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. గురువారంనారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ముందుగా దసరా, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కళాశాల రోజులను గుర్తు చేసుకోవడం ద్వారా ఎంతో నాస్టాల్జిక్‌గా అనిపిస్తోందని, విద్యార్థి దశలో స్నేహితులతో కలిసి గడిపిన సమయం జీవితంలో ఎంతో విలువైనదని పేర్కొన్నారు.కళాశాల జీవితం కేవలం చదువుకు మాత్రమే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, నైపుణ్యాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు తమ గురించి తాము తెలుసుకునే ప్రయత్నం చేయాలని, తమకు ఏ రంగంపై ఆసక్తి ఉంది, ఏ రంగంలో నైపుణ్యం ఉందో గుర్తించి ఆ దిశగా కృషి చేయాలని అన్నారు.ప్రాబ్లమ్ సాల్వింగ్, కమ్యూనికేషన్, పబ్లిక్ స్పీకింగ్ వంటి నైపుణ్యాలను కళాశాల దశలోనే పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రెండు, మూడు సంవత్సరాల కళాశాల జీవితం భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకునే సమయమని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.విద్యార్థులు తమ లక్ష్యాలను చిన్నవిగా నిర్దేశించుకోకుండా పెద్దగా కలలు కనాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సివిల్ సర్వీసెస్, యూపీఎస్సీ, వైద్య, చార్టర్డ్ అకౌంటెన్సీ, సైన్స్ తదితర రంగాల్లో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు.ఒకే కళాశాలలో, ఒకే తరగతి గదిలో చదువుతున్న విద్యార్థుల్లో భవిష్యత్తులో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలను చేరుకునే వారు ఉంటారని, ఎవరి భవిష్యత్తు ఎలా ఉండాలన్నది వారు తీసుకునే నిర్ణయాలు, పెంపొందించుకునే నైపుణ్యాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరి జీవన ప్రయాణం భిన్నంగా ఉంటుందని, ఇతరులతో తమను తాము పోల్చుకోవద్దని సూచించారు. కొంతమంది త్వరగా విజయాన్ని సాధిస్తే, మరికొందరు కొంత ఆలస్యంగా విజయాన్ని అందుకోవచ్చని, సమయం ఏదైనా లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయడం ముఖ్యమని అన్నారు. వివాహం, కుటుంబ బాధ్యతల అనంతరం కూడా పోటీ పరీక్షలు రాసి ఉన్నత ఉద్యోగాలు సాధించిన అనేక మంది ఉన్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం సాంకేతికత అందుబాటులో ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమాచారం, అవకాశాలను తెలుసుకునే అవకాశం విద్యార్థులకు ఉందని కలెక్టర్ అన్నారు. అవకాశాలు లేవని భావించకుండా, అందుబాటులో ఉన్న అవకాశాలను గుర్తించి వాటిని సద్వినియోగం చేసుకునేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని సూచించారు.విద్యార్థులు తమ ఆసక్తులను గుర్తించడంతో పాటు కొత్త విషయాలను నేర్చుకోవాలని, తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని అన్నారు. ఆత్మవిశ్వాసమే విజయానికి కీలకమని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు.విద్యార్థులు కళాశాల జీవితాన్ని ఆనందంగా గడుపుతూనే ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, క్రమశిక్షణతో చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని, దానిలో ప్రతిభను నిరూపించుకునేలా కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ ఉన్నత విజయాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం కళాశాల లెక్చరర్లు, విద్యార్థినులతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆటలాడి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మంజుల, కళాశాల ప్రిన్సిపల్ మెర్సీ వసంత, కళాశాల లెక్చరర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చరీ ప్రీమియర్ లీగ్ సీజన్-2 ప్రారంభం



హైదరాబాద్, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర) : అక్టోబర్ 8 నుంచి 18 వరకు నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో జరగనున్న ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) సీజన్-2 ఘనంగా ప్రారంభమైనట్లు ఏపీఎల్ డైరెక్టర్ అనిల్ కామినేని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డా.జోరిస్ పౌలోస్ ఉమ్మాచెరిల్ తోకలసి ఆయన మాట్లాడుతూ ఏపీఎల్‌కు అంతర్జాతీయ ఆదరణ పెరుగుతోందని తెలిపారు. రాజ్‌పుతానా రాయల్స్, పృథ్వీరాజ్ యోధాస్, కాకతీయ నైట్స్, మైటీ మరాఠాస్, చేరో ఆర్చర్స్, చోళ చీఫ్స్ జట్లు తలపడనున్నాయని తెలిపారు. 48 మంది ఆర్చర్లు పాల్గొనే లీగ్ ఫైనల్ అక్టోబర్ 18న జరగనుందని తెలిపారు. ఏషియన్ గేమ్స్ స్వర్ణ విజేత చికితా తానిపర్తి, ఒలింపిక్ పతక విజేత కేసీ కాఫ్‌హోల్డ్ తోపాటు దీపికా కుమారి, ఓజస్ ప్రవీణ్ దేవ్‌తాలే, జ్యోతి సురేఖ వెన్నం, ధీరజ్ బొమ్మదేవర, అంకిత భకత్, అతాను దాస్, కుంకుమ మహోద్, అలెజాండ్రా వాలెన్సియా, నికో వీనర్, ఆండ్రియా బెసెరా బరిలోకి దిగనున్నారని తెలిపారు.

# పేదల అంత్యక్రియలకు కోనప్ప చేయూత

## కాగజ్‌నగర్‌లో ఉచిత కట్టెల పంపిణీ ప్రారంభం



కాగజ్‌నగర్, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర): పేద కుటుంబాల్లో ఎవరైనా మృతి చెందినప్పుడు దహన సంస్కారాల కోసం కట్టెలు కొనుగోలు చేయడం ఆర్థిక భారంగా మారుతున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఉచిత కట్టెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కాగజ్‌నగర్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా సహాయం అందించనున్నారు. గురువారం కాగజ్‌నగర్‌లోని తన నివాసం సమీపంలో ఏర్పాటు చేసిన కట్టెల నిల్వ కేంద్రం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తన సతీమణి, కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద పండితులు కమలాకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించిన అనంతరం ఉచిత కట్టెల పంపిణీని ప్రారంభించారు. పేద కుటుంబాల్లో ఎవరైనా మృతి చెందినప్పుడు అంత్యక్రియల నిర్వహణకు అవసరమైన కట్టెలను కొనుగోలు చేయడం ఇబ్బందిగా మారుతోందని కోనప్ప తెలిపారు. ఈ సమస్యను గుర్తించి నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఉచితంగా కట్టెలు అందించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు కొంతమేర ఆర్థిక భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఏడాది కౌటాల ప్రాంతంలో 248 మంది మృతుల దహన సంస్కారాల కోసం ఉచితంగా కట్టెలు అందించినట్లు వెల్లడించారు. అవసరమైన సమయంలో నిరుపేద కుటుంబాలకు ఈ సేవా కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కాగజ్‌నగర్ పట్టణం, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారులు, ప్రముఖులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకుఅభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది మా ప్రభుత్వమే

## రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర )అక్టోబర్ 8సిద్దిపేట జిల్లాలో గల మహిళలే ప్రాధాన్యతగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన మరియు గనులశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వైశ్య సంక్షేమ సంఘ భవనంలో సిద్దిపేట నియోజకవర్గ పరిధిలో గల 140 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ చీరలను రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపకల్పనలో మహిళలకు పెద్దపీట వేసి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని ఋణాలు, కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాలతోపాటు, మహిళలవ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు పెట్రోల్ బంక్ లను కూడా కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆదేశాలు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారంఅందించాలని లక్ష్యంతో చేపట్టిన బ్రేక్ ఫాస్ట్ పథకం ద్వారా రాష్ట్రంలో 20 లక్షల బ్రేక్ ఫాస్ట్ లను ప్రతిరోజు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ బ్రేక్ ఫాస్ట్ వలన విద్యార్థులు సంతోషంగా ఉన్నారని అన్నారు. పేదలెవరు గుడిసెలలో నివాసం ఉండరాదు అనేది ప్రభుత్వం లక్ష్యమని దానిలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తీసుకురావడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని మిగతా జిల్లాల కన్నా సిద్దిపేట జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ముందు వరుసలో ఉందని అన్నారు. ఒక సిద్దిపేట నియోజకవర్గంలోనే 3500 ఇండ్లకు తాను 2500 నిర్మాణం పూర్తయ్యాయని తెలిపారు. పేదలు కడుపునిండా భోజనం చేయాలని ఉద్దేశంతో ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకం, కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను తీసుకు వచ్చిందని దానితో వేలాది మంది పేద విద్యార్థులు నాణ్యమైన ఉచిత విద్యను పొందుతున్నారని అన్నారు. దుబ్బాకలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు ను ఏర్పాటు చేయబోతున్నామని దానిలో 2500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తారని అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యా నాణ్యతను పెంచేందుకు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకాల చేపట్టామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యం ఎల్ నీనో ప్రభావం రాష్ట్రంపై అధికంగాఉండబోతుందని, కరెంట్ వినియోగం పెరిగిందని, వచ్చే జూన్ వరకు వర్షాలు పడే అవకాశాలు లేవని, రిజర్వాయర్ లలో ఉన్న నీటిని త్రాగునీరు కోసం ఉపయోగించడం జరుగుతుందని ప్రభుత్వ సూచనలు, ఆదేశాలను పాటిస్తూ ఎల్ నినోను ఎదుర్కొనేందుకు మానసికంగా ప్రజలు సిద్ధం కావాలని సూచించారు. కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ పథకం లబ్ధిదారులకు, ఇందిరమ్మ చీరలను అందుకున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం తదితర అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో మహిళలు భాగస్వాములైప్రభుత్వ లబ్దిదారుల్లో మహిళలు అగ్రస్థానంలో ఉన్నారనీ మిగతా అన్ని ప్రభుత్వ పథకాలను మహిళలు తప్పకుండా ఉపయోగించుకోవాలని అన్నార ఈకార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం, సిద్దిపేట ఆర్డీవో సదానందం, సిద్విత నియోజకవర్గ ఆత్మ చైర్మన్ పూజల గోపికృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, రెవెన్యూ మరియు మున్సిపల్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే ను పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8:( విజన్ ఆంధ్ర)జిల్లాలో భూముల రీ సర్వే ను పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి భూముల రీ సర్వేలో తీసుకోవలసిన చర్యలపై తహసిల్దార్లు, నాయబ్ తహసిల్దార్లు, గిర్దావార్లు, గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లాలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు. తహసిల్దార్ నుండి క్రింది స్థాయి రెవెన్యూ ఉద్యోగి వరకు భూముల రీ సర్వేపై అవగాహన కలిగి ఉండాలని, డి జి పి ఎస్ రోవర్స్ ద్వారా కొలతలు చేసే విధానం తెలుసుకున్నట్లయితే క్షేత్రస్థాయి సర్వేలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రభుత్వ భూముల సర్వేను ఫకట్బల్లిగా చేపట్టాలని, రీ సర్వే ద్వారా భవిష్యత్తులో హద్దుల వివాదాలు లేకుండా రెవెన్యూ రికార్డులు పక్కాగా నిర్వహించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూ కొలతల అధికారి వినయ్, తహసిల్దార్లు, నాయబ్ తహసిల్దార్లు, గిర్ధావార్లు, జి పి ఓ లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని నిర్మూలించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాంజిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8:( విజన్ ఆంధ్ర)జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేసి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్షయ నిర్మూలనకు యువత సన్నద్ధం - టి.బి. ముక్త్ పంచాయతీలకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అనేది అంటు వ్యాధి అని, ఇది ఒకరి నుండి ఇంకొకరికి సోకే వ్యాధి అని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు కలిగిన వారిని ఆరంభంలోని గుర్తించి, వారికి 6 నెలలపాటు చికిత్స, మంచి పోషకాహారం అందించినట్లయితే వ్యాధిని నిర్మూలించవచ్చని తెలిపారు. యువత, వైద్యులు, పంచాయితీ సర్పంచ్ లు, పాలకవర్గాలు తమ పరిధిలోని గ్రామాలలో క్షయ వ్యాధిపై ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తి సమాచారాన్ని వైద్య సిబ్బందికి తెలియజేయాలని, వారికి సరైన సమయంలో వైద్య చికిత్స అందించాలని, క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి మంచి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని తెలిపారు. అనంతరం క్షయ రహిత గ్రామపంచాయతీలుగా ఎంపిక అయిన ఆసిఫాబాద్ మండలం గోవింద్ పూర్, బెజ్జూర్ మండలం పోతేపల్లి, జైనూర్ మండలం పవార్ గూడ, కెరమెరి మండలం సాంగ్వి, సిర్పూర్ (టి) మండలం ఇటిక్యాలపహాడ్, వాంకిడి మండలం దాబా గ్రామాల సర్పంచ్ లు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగేంద్ర, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ వెంకట్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సర్పంచ్ లు, వైద్యులు, ఎన్.సి.సి. విద్యార్థులు, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారికి బంగారు పగడాల హారాలు విరాళం



తిరుమల : వడ్డీకాసులవాడు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం హైదరాబాద్ కు చెందిన కమల అనే భక్తురాలు స్వామివారికి దాదాపు రూ.25 లక్షలు విలువైన రెండు బంగారు పగడాల హారాలువిరాళంగా అందించారు. ఈ మేరకు దాత తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి హారాలను అందజేశారహైదరాబాద్ కు చెందిన కొడాలి మారుతి శేషతల్ప సాయి అనే భక్తుడు గురువారం టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ.10,00,116 విరాళంగా అందించారు. అదేవిధంగా అమెరికాకు చెందిన ఎన్ఆర్ఐ నల్లపాటి గిరిధర్ అనే భక్తుడు టీటీడీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.10,00,116 విరాళంగా అందించారు. దాతలు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసమే టీజేఎంయు లక్ష్యం



నారాయణపేట, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) కార్మికుల సమస్యల పరిష్కారం కోసమే టీజేఎంయు పనిచేస్తుందని యూనియన్ నాయకులు అన్నారు. గురువారం పేట ఆర్టీసీ గేటు ముందు నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆర్టీసీని ప్రభుత్వ పరం చేసేందుకు టీజేఎంయు నిరంతరంగా కృషి చేస్తుందని అన్నారు.అంతేకాకుండా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరంగా శ్రమిస్తుందని అన్నారు. ఆర్టీసీ ఎన్నికల్లో తమ యూనియన్ నాయకులను గెలిపిస్తే మీ సమస్యలను పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే తమ యూనియన్ ఎంతోమంది కార్మికుల సమస్యలను పరిష్కరించిందని ఈ ఎన్నికల్లో తమ యూనియన్ నాయకులను గెలిపిస్తే రాబోయే రోజుల్లో కార్మికుల అభ్యున్నతి కోసమే పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి జే యం యు నాయకులు బి కే రెడ్డి హనుమంతు రఘు రాజు నర్సప్ప వెంకటప్ప రవి శంకర్ బాలరాజ్ సాయిలు ప్రసాద్ శీను నాగరాజ్ బాల సాహెబ్ నాగరాజు బాబు మీయ లతోపాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పక్షాన పోరాడేది టీజేయూనే

## నాయకుల ఎదుగుదల కాదుజర్నలిస్టుల అభ్యున్నతే టీజేయూ లక్ష్యం: బింగి స్వామి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర)అక్టోబర్ 8:జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయూ) అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి అన్నారు. ఇతర సంఘాలు నాయకుల ఎదుగుదలపై దృష్టి పెడితే.. టీజేయూ మాత్రం జర్నలిస్టుల ఎదుగుదల, సంక్షేమం కోసం పనిచేస్తోందని పేర్కొన్నారు.జిన్నారం మండల నూతన కమిటీ ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా హాజరైన బింగి స్వామి మాట్లాడుతూ జర్నలిస్టుల్లో చిన్న, పెద్ద అనే తేడా లేదన్నారు. సమాజంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే ప్రతి జర్నలిస్టు ముఖ్యుడేనని తెలిపారు. అక్రమాలు, భూ కబ్జాలు, అవినీతి వంటి సమస్యలను ధైర్యంగా వెలికితీసే వారే నిజమైన పెద్ద రిపోర్టర్లని అన్నారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, ఎవరి ముందు తలవంచాల్సిన పనిలేదని పేర్కొన్నారు.ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమంలో పూర్తిగా విఫలమైందని బింగి స్వామి విమర్శించారు. జర్నలిస్టుల మద్దతుతోనే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం జిన్నారం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అన్నారం వెంకటేష్‌ను ఎన్నుకుని నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.జర్నలిస్టుల ఐక్యతే బలం: దేవులపల్లి ఎల్లయ్యఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి ఎల్లయ్య మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యంగా ఉంటే ఎవరూ ఏమీ చేయలేరన్నారు. అక్రిడిటేషన్ ఉన్నవారే జర్నలిస్టులు అనే విధానం సరికాదని, గుర్తింపు కార్డు కలిగిన ప్రతి జర్నలిస్టును ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. సుప్రీంకోర్టు సూచించిన మార్గదర్శకాలను ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు, పిల్లలకు ఉచిత విద్య వంటి సంక్షేమ సదుపాయాలు కల్పించాలని కోరారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పులను ప్రస్తుత ప్రభుత్వం పునరావృతం చేయకుండా జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం. గిరి, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు పోచ గౌడ్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పుంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులతో పండిస్తున్న పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి08 అక్టోబర్ (విజన్ ఆంధ్ర) సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల మండలం క్షీరసాగర్ గ్రామంలోని రైతు నరేష్ రెడ్డి రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో పూర్తిగా సేంద్రీయ పద్ధతిలో చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు.క్షీరసాగర్ గ్రామానికి చెందిన నరేష్ రెడ్డి దంపతులు ఇరువురు సాఫ్ట్వేర్ ఉద్యోగులు వారికి వ్యవసాయం మీద ఉన్న మక్కువతో పూర్తిగా సేంద్రియ పద్ధతిలో రెండున్నర ఎకరాలలో రకరకాల వడ్లు, పండ్ల, కూరగాయలు పండించడం జరుగుతుందని, ప్రతి వారం సెలవు రోజున కుటుంబం తో ఇక్కడికి వస్తారని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేస్తున్న వివిధ పంటలను, ప్రకృతి ఆధారిత ఎరువుల వినియోగాన్ని పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం ద్వారా భూసారం పరిరక్షణతో పాటు నాణ్యమైన, ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తికి అవకాశం ఉందని తెలిపాసేంద్రీయ వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించేందుకు రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందిస్తుందని ప్రతి రైతు సేంద్రీయ వ్యవసాయ చెయ్యాలని తెలిపారు రైతు నరేష్ రెడ్డి తో ఫోన్ లో మాట్లాడుతూ చాలాబాగావ్యవసాయంచేస్తున్నారని, సేంద్రీయ వ్యవసాయం చెయ్యాలనే వారికి మీరొక ఆదర్శంగా నిలుస్తారనిఅభినందించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్, స్థానిక సర్పంచ్ బాలరెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్పెక్ట్రా గ్లోబల్ హై స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర)తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలను స్పెక్ట్రాగ్లోబల్ హైస్కూల్లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులతో బంతి, మామిడి, తోరణాలతో అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా – డా. ఎమ్. గాయంతి విశిష్ట అతిధి. డా॥ ఎల్. రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా ఎమ్. గాయత్రి మాట్లాడుతూ బతుకమ్మ ప్రకృతి పండుగ అని పూలతో పేర్చిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేయడం వలన నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలియ చేసారువిద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకుని కష్టపడి చదివితే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని తెలియచేసారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు సాంప్రదాయ దుస్తులుధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడుతూ పాడుతూ సందడి చేశారువివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. రావణాసుర పథతో ముగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్ ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరానికితెలియచెప్పేలా బతుకమ్మ, దసరా పండుగ ప్రాముఖ్యతను తెలియజే ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు పంచాయతీ ద్వారా బోరు మోటర్

మాగనూరు, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) విద్యార్థులకు దాహార్తిని తీర్చేందుకే పాఠశాలలో గ్రామపంచాయతీ ద్వారా బోరు మోటర్ ను, పాఠశాలలో నాటిన మొక్కల సంరక్షణ కొరకు, గ్రామంలో నీటి ఎద్దడిని నివారించుటలో భాగంగా నేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొల్పూర్ పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతీ ద్వారా బోర్ చేయించారుపాఠశాల ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరడంతో పాఠశాల విద్యార్థుల భద్రతాలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మన్న అనేకమార్లు గ్రామపంచాయతీకి మరియు పై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన నేటికీ స్పందించి పాఠశాలకు బోరు వేయించడం జరిగిందని తెలిపారు . అంతేకాకుండా విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు ఈ బోరు మోటారు ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయు లు తెలిపారు. అంతేకాకుండా పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కల సంరక్షణ కొరకు, అలాగే గ్రామ ప్రజల నీటి ఎద్దడి నివారించడానికి పాఠశాలలో వేసిన బోరు ఉపయోగపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ ను కూడా తొలగించి విద్యార్థుల కు తాగునీటి ట్యాంకును నిర్మించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు కోరారు. పాఠశాల ఆవరణలో బోరు వేయించడం పట్ల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

# మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దహేగం, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగం మండలంలోని కొత్మీర్ గ్రామంలో ఎస్ఐ చుంచు రమేష్, సీఐ కుమారస్వామి గ్రామ ప్రజలకు వివిధ రకాల మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, నకిలీ లింకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయవద్దని పోలీసులు హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు చెప్పే మాయమాటలు నమ్మి డబ్బులు పంపి మోసపోవద్దని తెలిపారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు వచ్చినప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఏ సమస్య ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని భరోసా కల్పించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ మోసాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు.

# దివ్యాంగులకు నాణ్యతమైన పరీక్షలు నిర్వహించాలి

## 16.90 లక్షలు వ్యయంతో సదరం కేంద్రం విభాగం ప్రత్యేక భవనం ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు

గద్వాల అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 16.90 లక్షలు వ్యయంతో నిర్మాణం చేసిన సదరం కేంద్రం విభాగం ప్రత్యేక భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు హాజరయ్యారు. ఎమ్మెల్యే కి ఆసుపత్రి సూపర్డెంట్ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. 16.90 లక్షలు వ్యయంతో నిర్మాణం చేసిన సదరం కేంద్రం విభాగం ప్రత్యేక భవనం ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



జిల్లా ఆస్పత్రిలో దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా దివ్యాంగులకు భవనమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భవనంలో దివ్యాంగులు సదరం నిర్వహించినప్పుడు వెయిటింగ్ చేయడానికి వెయిటింగ్ హాలు అదేవిధంగా అన్ని రకాల సౌకర్యాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. వైద్యులు సదరం భవనంలో నందు దివ్యాంగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందజేయాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కొరకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తుమ్మల విజయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ బాబర్, నాగులు యాదవ్, రామలింగేశ్వర కాంప్లే, ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, పూడూర్ కృష్ణ, ఇసాక్, సర్పంచ్ నాగేష్, నాయకులు గోవిందు, సుదర్శన్, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, కురుమన్న, ధర్మనాయుడు, మాల శ్రీనివాసులు, వీరేష్, నాగార్జున్, డాక్టర్స్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు, వసతులు మెరుగ్గా ఉండాలి

## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి
## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
## పరకాల లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) పరకాల లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు, వసతులు ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులు, వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా పరకాల లో నూతనంగా అందుబాటులోకి తీసుకువచ్చిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు, వివిధ విభాగాల్లో వసతులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని జనరల్ మేల్, ఫిమేల్ వార్డులను సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న పేషంట్లతో కలెక్టర్ మాట్లాడి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, గర్భిణీల యాంటీ నాటల్ వార్డ్, లేబర్ రూమ్, పోస్ట్ నాటల్ వార్డు, తదితర విభాగాలతో పాటు ఆసుపత్రిలోని మొదటి అంతస్తులో ఉన్న గదులను కలెక్టర్ పరిశీలించారు. తదుపరి ఏ ఏ విభాగాలకు గదులను కేటాయించనున్నారనే వివరాలు, వాటిలో కల్పించాల్సిన వసతులను గురించి అధికారులు, వైద్యులతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఆశా కార్యకర్తలు గర్భిణీల వివరాలను ట్యాబ్ లో ఏవిధంగా ఎంట్రీ చేస్తున్నారని వివరాలను ప్రత్యక్షంగా కలెక్టర్ పరిశీలించారు. ఆస్పత్రి ముందు భాగంలో ఉన్న ఖాళీ ప్రదేశం, పక్కనే ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, పాత ఎంపీడీవో కార్యాలయం గదులను పరిశీలించారు. ఆసుపత్రి పక్కనే నిర్మితమవుతున్న



భవనాన్ని ఆసుపత్రికి ఉపయోగించుకునే అవకాశాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఆసుపత్రిలో ఆయా విభాగాల పేర్లను సూచించే విధంగా సైన్ బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని టీజీఎంఎస్ఐడిసి అధికారులను ఆదేశించారు. ఫిజియోథెరపీ, బ్లడ్ బ్యాంక్, తదితర విభాగాలకు సరిపోయే విధంగా గదులను కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి ముందు భాగంలో ఖాళీ ప్రదేశంలో ప్లాంటేషన్ చేయాలని, బాక్స్ డ్రైన్ ను నిర్మించాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ, ఆర్ఎంవోలు డాక్టర్ నారాయణ రెడ్డి, డాక్టర్ బాలకృష్ణ, పరకాల మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, ఆర్డీవో డివిస్ వెంకన్న, టీజీ ఎంఎస్ఐడిసి ఈఈ నందూ పటేల్, తహసిల్దార్ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి డిఈ లోరిన, ఇతర అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 13వ తేదీన ఉపాధ్యాయుల సమస్యలపై చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 విజన్ ఆంధ్రరాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యలపైఈ నెల 13 న రిటైర్డ్ ఉద్యోగుల చలో సెక్రెట్రియేట్ చేపడుతున్నామని తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయ్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి,జిల్లా అధ్యక్షుడు పోనమల్ల రాములు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడారు. మార్చ్ నెల నుండిరిటైర్డ్ఉద్యోగులకు,రిటైర్డ్ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం చెల్లించడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన బకాయిలు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికే చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు అర్థికంగా సమస్యలుఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పి ఆర్ సి లు రాక ఇప్పటివరకు 250మందిఆత్మహత్యలుచేసుకున్నారని అన్నారు. ఈ నెల 12 వ తేదీ వరకు ప్రభుత్వంస్పందించకపోతే సెక్రటరియాట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశం లో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి రవీందర్ రావు,నాయకులు నాగిరెడ్డి, రాజిరెడ్డి పలువురు పాల్గొన్నారు



# రహదారుల పరిశుభ్రత, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

## అక్రమ ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలి
## అధికారులను ఆదేశించిన కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయి

హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర)నగరంలో రహదారుల వెంట ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్నతో కలిసి నగరంలోని కల్లుమండువా జంక్షన్, చింతగట్టు క్యాంపు, రామారం, కాకతీయ యూనివర్సిటీ రెండవ గేట్, ప్రధాన రహదారి తదితర ప్రాంతాల్లో పర్యటించి రహదారుల పరిస్థితి, ట్రాఫిక్, ఆక్రమణలు, పారిశుద్ధ్య నిర్వహణను



పరిశీలించారు. రహదారికి ఇరువైపులా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించే విధంగా ఏర్పాటు చేసిన బిల్‌బోర్డులు, ఫ్లెక్సీలు, డబ్బాలు తదితర ఆక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులను ఆదేశించారు. రహదారుల వెంట ఆక్రమణల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటమే కాకుండా ప్రమాదాలకు అవకాశం ఉన్నందున, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు, వాహనదారులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా నగరంలోని పారిశుద్ధ్య నిర్వహణను కూడా కలెక్టర్ పరిశీలించారు. రహదారులు, ప్రధాన కూడళ్లు, పరిసర ప్రాంతాల్లో నిత్యం పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తూ నగరాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. డివైడర్లు, మీడియన్స్ మరమ్మతులు ఉన్నట్లయితే వెంటనే చేయించాలన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ రహదారుల వెంట ఆక్రమణలను గుర్తించి తొలగించడంతో పాటు, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా సిఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఎస్ఈ రాజ్‌కుమార్, సీహెచ్వో లక్ష్మారెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్ రెడేకర్,డిఎఫ్ఓ శంకర్ లింగం, ఈఈ రవికుమార్ తో పాటు ఇంజనీరింగ్, పారిశుద్ధ్య, టౌన్ ప్లానింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మీడియా రంగానికి సాంకేతిక పరిజ్ఞానం అవసరం
# ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

## వాస్తవ, విశ్వసనీయ సమాచారమే జర్నలిస్టుల లక్ష్యం కావాలి
## తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర)సమాజంలో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజలకు ఎప్పటికప్పుడు వాస్తవ, విశ్వసనీయ సమాచారాన్ని అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మీడియా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో జర్నలిస్టులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక టీటీడీసీ హాల్‌లో విలేకరులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వార్తల సేకరణ, వాస్తవ నిర్ధారణ, విశ్లేషణ, రచన, ప్రసారం వంటి ప్రతి దశలో జర్నలిస్టులు అప్రమత్తంగా వ్యవహరించాలని శ సూచించారు. సోషల్ మీడియా ద్వారా సమాచారం క్షణాల్లో విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ధ్రువీకరించని సమాచారాన్ని ప్రచారం చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు.



వార్తను వేగంగా అందించడం కంటే, వాస్తవాలను నిర్ధారించి బాధ్యతాయుతంగా ప్రజలకు అందించడం ముఖ్యమని స్పష్టం చేశారు. తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలకు తావులేకుండా ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడమే పాత్రికేయుల ప్రధాన బాధ్యతగా ఉండాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా ప్రజల తరఫున గొంతుకగా నిలుస్తోందని చైర్మన్ పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సేవల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంలో స్థానిక విలేకరుల పాత్ర అభినందనీయమన్నారు. వార్తలో వేగం కంటే వాస్తవికత, విశ్వసనీయత, బాధ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. మారుతున్న మీడియా అవసరాలకు అనుగుణంగా జర్నలిస్టులకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారానికి అకాడమీ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని చైర్మెన్ తెలిపారు. రెండు రోజుల శిక్షణలో అనుభవజ్ఞులైన జర్నలిస్టులు, నిపుణులు వివిధ అంశాలపై అవగాహన కల్పించనున్నారని చెప్పారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని కొత్త విషయాలను నేర్చుకోవడంతో పాటు వృత్తి నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాజ హితం కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టుల పాత్ర ఎంతో ప్రాధాన్యమైనదని అన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్న తీరును తెలియజేయడంలో మీడియా కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. వాస్తవాలను ఆధారంగా చేసుకుని వార్తలను అందిస్తూ సమాజ అభివృద్ధికి జర్నలిస్టులు తమ వంతు సహకారం అందించాలని కోరారు.రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో వార్తా సేకరణలో నూతన పద్ధతులు, వార్తల వాస్తవ నిర్ధారణ, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా వినియోగం, పాత్రికేయ నైతిక విలువలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, జర్నలిజంలో ఎదురవుతున్న సవాళ్లు తదితర అంశాలపై నిపుణులు విలేకరులకు అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వేంకటేశ్వరరావు, ఆర్టీఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, డీపీఆర్వో విష్ణు వర్ధన్, మీడియా అసోసియేషన్ ప్రతినిధులు రాజేశ్వర్, దేవేందర్, బేత రమేష్, వినోద్, నవనందుల నర్సయ్య, కే గజానన్, ఆకుల కార్తీక్,సురేష్, సుభాష్, కిరణ్ తదితరులతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా కొలువులు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**–అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలి**

**–విద్యార్థులను అభినందించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్–08(విజన్ ఆంధ్ర)ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివి ప్రముఖ ఫార్మా సంస్థలో 75 రోజుల శిక్షణ పూర్తి చేసి ఉద్యోగాల్లో చేరనున్న విద్యార్థులను కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. గురువారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పనతో కలిసి విద్యార్థులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.గ్రాన్యూల్ ఫార్మా ఇండియా లిమిటెడ్‌లో శిక్షణ విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి మంచి అవకాశాన్ని అందిపుచ్చుకున్న విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ వృత్తిపరంగా ఎదగాలని సూచించారు. సంస్థకు మంచి పేరు తీసుకురావడంతో పాటు నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు కొనసాగించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు లభించిన ఉద్యోగాన్ని భవిష్యత్తుకు పునాదిగా మలుచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రాన్యూల్ ఫార్మా ఇండియా లిమిటెడ్‌లో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలలో పోషకాహారం, బాలల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం
### -80 గ్రామాలకు టీబీ ముక్త్ సర్టిఫికెట్లు
### -అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్-08(విజన్ ఆంధ్ర)టీబీ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేసి పెద్దపల్లి జిల్లాను టీబీ రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు సూచించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన 80 టీబీ ముక్త్ గ్రామాలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రాత్రివేళల్లో చెమటలు పట్టడం వంటి లక్షణాలున్న వారిని గుర్తించి వెంటనే పరీక్షలు చేయించాలని సూచించారు. టీబీ నిర్ధారణ అయిన వారికి ఉచితంగా మందులు, వైద్యం సకాలంలో అందేలా చూడాలన్నారు. రోగులు చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా ఆరోగ్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. 80 గ్రామాలు టీబీ ముక్త్ గ్రామాలుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఆశా, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అనుమానితులను గుర్తించి పరీక్షలకు పంపాలని సూచించారు. టీబీపై అపోహలను తొలగిస్తూ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, మిగిలిన గ్రామాలను కూడా టీబీ రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వై. పవిత్ర, జిల్లా టీబీ నియంత్రణ విభాగం అధికారి కె. వి.సుధాకర్ రెడ్డి, రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు రాజగోపాల్ , వైద్య సిబ్బంది, వివిధ మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, టీబీ రహిత గ్రామాల సర్పంచులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామ్, మామ్ కేసులు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం
### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
### పరకాల లోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం ముగింపు కార్యక్రమం

హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర)అంగన్‌వాడీ కేంద్రాలలో పోషకాహారం, బాలల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా పరకాల లోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం, తల్లిపాల ప్రాముఖ్యత, బాలల ఆరోగ్యంపై ప్రజల్లో గణనీయమైన అవగాహన పెరిగిందన్నారు. గతంలో పిల్లలకు కేవలం అన్నం తినిపించడంపైనే దృష్టి ఉండేదని, ప్రస్తుతం కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పప్పులు వంటి వివిధ రకాల పోషకాహారాన్ని అందించాల్సిన అవసరంపై అవగాహన పెరిగిందన్నారు. ఈ మార్పు అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న నిరంతర కృషి ఫలితమేనని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో చిన్నచిన్న మార్పుల ద్వారా పోషకాహార వైవిధ్యాన్ని పెంచాలని సూచించారు. ఆహార పదార్థాల్లో ఆకుకూరలను చేర్చడం, పిల్లలకు అందించే ఆహారంలో వివిధ రకాల పోషక పదార్థాలను వినియోగించడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనతను నివారించడంతో పాటు వారి సమగ్ర ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చన్నారు. ప్రస్తుతం జిల్లాలో సామ్ (చిన్నారుల్లో తీవ్ర పోషకాహార లోపంతో ఎత్తుకు తగిన బరువు లేకపోవడం), మామ్ (మితమైన పోషకాహార లోపం) పిల్లల సంఖ్య గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గిందని, అయినప్పటికీ ఒక్క సామ్ కేసు కూడా జిల్లాలో ఉండకూడదనే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా తీవ్రమైన



పోషకాహార లోపం సామ్ కేసులను పూర్తిగా నిర్మూలించేందుకు అంగన్‌వాడీ సిబ్బంది, సూపర్‌వైజర్లు, సీడీపీఓలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలో సామ్, మామ్ కేసులను జీరో స్థాయికి తీసుకురావాలన్నారు. మామ్, సామ్ పిల్లల తల్లిదండ్రులకు నిరంతరం కౌన్సెలింగ్ అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే బాలామృతాన్ని నేరుగా అందించడంతో పాటు, పిల్లలకు ఇష్టమైన విధంగా లడ్డూలు, కేకులు తదితర రూపాల్లో తయారు చేసి అందించడం ద్వారా పోషకాహారం పట్ల పిల్లల్లో ఆసక్తిని పెంచాలని సూచించారు. గర్భం దాల్చిన నాటి నుంచి చిన్నారికి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు ఉండే తొలి వెయ్యి రోజులు అత్యంత కీలకమైనవని తెలిపారు. ఈ కాలంలో తల్లి, శిశువుకు అవసరమైన పోషకాహారం అందించడంతో పాటు ఆరోగ్యం, ఎదుగుదల, మానసిక వికాసంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఇప్పటికే అందుబాటులో ఉన్న పుస్తకాలు, బోధనా సామగ్రి, రోజువారీ, నెలవారీ కార్యకలాపాల ప్రణాళికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. చిన్నారుల తొలి దశలో జరిగే బ్రెయిన్ డెవలప్మెంట్ వారి భవిష్యత్ విద్య, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసంపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు. అందువల్ల పోషకాహారానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో, బాలల విద్య, మేధో వికాసానికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బాలల ఆరోగ్యం, పోషకాహారం కేవలం ఒక శాఖకు సంబంధించిన అంశం కాదని, పంచాయతీరాజ్, పారిశుద్ధ్యం, వైద్య ఆరోగ్య శాఖ, ఏఎన్ఎంలు తదితర శాఖలతో సమన్వయం అవసరమని తెలిపారు. బాలలు, తల్లుల పోషకాహారం, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, టీకాలు, గర్భిణీల ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలన్నింటినీ సమగ్రంగా చూడాలని సూచించారు. ప్రతి గ్రామంలో నెలకు ఒకసారి విలేజ్ హెల్త్, శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, పారిశుద్ధ్య పరిస్థితులు, పిల్లల టీకాల పరిస్థితి, గర్భిణీలకు చేసే వివిధ పరీక్షలు, పోషకాహార లోపం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించాలన్నారు. అవసరమైన సందర్భాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను కూడా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా వివిధ స్థాయిల్లో చురుకుగా మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బందిని అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న చిన్నారులు గర్భిణీలు బాలింతలకు అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. ఇదే విధంగా సేవలను కొనసాగిస్తూ, పిల్లలకు, సమాజానికి మరింత సహకారం అందించి, మరింత అభివృద్ధిని తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డీఎస్.వెంకన్న మాట్లాడుతూలి అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీలు,బాలింతలకు పౌష్టిక ఆహారం అందుతుందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను అభినందించారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల నమోదు, పనితీరు మెరుగ్గా ఉండటంతో పాటు పోషణ మాసం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లను కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. పోషణ లోపం నుండి చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, మహిళలను ఆరోగ్యవంతులుగా చేయడంపై ప్రతిజ్ఞ చేయించారు. పోషణ అవగాహన కల్పించడంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు అక్షరాభ్యాసాలు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది పెద్దకోడేపాక గ్రామానికి చెందిన ఏడు నెలల చిన్నారి బాలిక మహాను ఎత్తుకొని కలెక్టర్ అన్నప్రాసన చేశారు ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఏకు దివ్య, కౌన్సిలర్ బొచ్చు శ్యామల, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి విశ్వజ, ఎంపీడీవో రామకృష్ణ, తహసిల్దార్ విజయలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ దివ్య, సిడిపిఓలు స్వరూప, స్వాతి, సింధూజ, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం..
# జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌక్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన

### కాంగ్రెస్ అధిష్టానం పిలుపు మేరకు బ్లాక్ డే నిర్వహణ

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కీసర్ పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో, మాజీ డిసిసి సాజిద్ ఖాన్ , ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్,జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్చార్జ్ బెజ్జంకి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇన్చార్జ్ గౌలి సంజీవ్ కుమార్ , మాజీ మున్సిపల్ ఫ్లోర్ బండారి సతీష్ ,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ విభాగాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. బీజేపీ “ఓట్ చోరీ”కి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సీనియర్ నాయకులు ఇండియా కూటమి ఎంపీలపై జరిగిన దౌర్జన్యం, లాఠీచార్జ్‌ను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండేలా పారదర్శకతను నిర్ధారించాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రతిపక్షం లేవనెత్తుతున్న “ఓట్ చోరీ”



ఆరోపణలపై సమగ్రంగా సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల సంఘం విశ్వసనీయతను కాపాడేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ డిసిసి సాజిద్ ఖాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా “ఓటు హక్కును కాపాడుదాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం రాజ్యాంగ విలువలను కాపాడుదాం” అనే సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లామని అయన అన్నారు . ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటు హక్కు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నికల కమిషన్ ది అయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభగాం అధ్యక్షురాలు అన్నపూర్ణ , ఎస్సీ విభాగం అధ్యక్షులు పరమేశ్వర్, మైనారిటీ విభాగం అధ్యక్షులు సయ్యద్ షాహిద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు జీశాన్ , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ , సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోతీరామ్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు బండి దేవదాస్ చారి, అత్తర్ అలీ, మందాకిని, కాడే సంతోష్ , జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ సిరాజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ మేకలజితేందర్, మావల గ్రామ సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్ , మావల మండల అధ్యక్షులు కుదురుపాక సురేష్ , బోర చేసే విభాగం అధ్యక్షులు పొట్ట అశోక్ , మావల ఎస్ఐ విభాగం అధ్యక్షులు అక్షయ్ , వార్డు ప్రెసిడెంట్లు జగదీశ్వర్ రెడ్డి, ఫాహిమ్, షౌకాత్, భూసం ప్రభాకర్, తుమ్మ ప్రకాష్ , దమ్మ కీర్తి , సలీం , దిల్షాద్ , అజర్ , మోసిన్ , రాజశేఖర్,పట్టణ కాంగ్రెస్ కమిటీనాయకులు, మండల అధ్యక్షులు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్ల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు దితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి
## వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ ప్రారంభించిన
## జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాదు జిల్లా ప్రజల సమస్యలను సులభంగా, వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులు, వినతుల కోసం ప్రతిసారీ కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఇంటి వద్ద నుంచే తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా ఈ డిజిటల్ వేదికను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు తమ ఫిర్యాదులను వాట్సాప్ నంబర్ 9492341947 కు మెసేజ్ రూపంలో పంపవచ్చని తెలిపారు. ఫిర్యాదుతో పాటు సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు, సమస్య ఉన్న ప్రదేశం, చిరునామా, అవసరమైన ఆధారాలు, ఫొటోలు పంపించాలని సూచించారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును ప్రత్యేక బృందం నమోదు చేసి, వెంటనే సంబంధిత శాఖాధికారులకు పంపిస్తుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్ణీత కాలపరిమితిలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఈ వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఫిర్యాదులను మాత్రమే ఈ నంబర్‌కు పంపించాలని, అనవసరమైన లేదా తప్పుడు సందేశాలను పంపవద్దని సూచించారు. 9492341947 నంబర్‌ను కేవలం వాట్సాప్ సేవల కోసం మాత్రమే వినియోగించాలని, ఈ నంబర్‌కు ఫోన్ కాల్స్ చేయరాదని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పేట మండల పిఆర్టియు నూతన కార్యవర్గం ఎన్నిక



నారాయణపేట అక్టోబర్ 8( విజన్ ఆంధ్ర) నారాయణపేట మండల పి ఆర్ టి యు నూతన కార్యవర్గాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. నారాయణపేట మండలం కార్యవర్గ సమావేశంలో మండల అధ్యక్షుడుగా మొల్గాన్ జనార్దన్,ప్రధాన కార్యదర్శి సాయప్ప ఎన్నికయ్యారు. ఈ సమావే శానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి గౌరవ అధ్యక్షులు ఎం రఘువీర్ మాట్లాడుతూ నూతన కార్యవర్గం మండలంలోని ఉపాధ్యాయులకు జిల్లా సంఘానికి అందుబాటులో ఉండి సంఘ ఉన్నతికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా పట్టణంలో జరుగుతున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పి అర్ టి యు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై నారాయణ రెడ్డి దామరగిద్ద ఊట్కూరు మండలాల బాధ్యులు సత్యనారాయణ రెడ్డి రమేష్ రెడ్డి నరసింహారెడ్డి రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు గఫార్ నర్సింగ్ అనిల్ బాలాజీ అరవిందు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికిమా శెట్టి అనిల్ కుమార్ పరామర్శ

మల్కాజిగిరి, అక్టోబర్ 8,(విజన్ ఆంధ్ర): గౌతమ్ నగర్ 182 డివిజన్ రామాంజనేయ నగర్‌కు చెందిన బొల్లా శ్రీనివాస్ (47) ప్లంబింగ్ కార్మికుడిగా పనిచేస్తూ, ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం కాలనీ ప్రెసిడెంట్ రాజేష్ ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాసెట్టి అనిల్ కుమార్ గురువారం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచన మేరకు,ఆ కుటుంబానికి రూ 5,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఇలాంటి కష్టసమయంలో మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్య దినోత్సవం 2026 సందర్భంగా అవగాహన కార్యక్రమం
### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి జి. నిష్కా పాత్రుడు

గద్వాల అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య దినోత్సవం -- 2026 ను పురస్కరించుకొని 08.10.2026 న నాల్సా (మానసిక అనారోగ్యం, మేధోపరమైన వైకల్యాలు ఉన్న వ్యక్తుల కోసం) పథకం, 2024కు అనుగుణంగా మానసిక ఆరోగ్యం, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల హక్కులు, వారికి అందుబాటులో ఉన్న న్యాయ సేవలపై అవగాహన కార్యక్రమం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, గద్వాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి జి. నిష్కా పాత్రుడు ముఖ్య అతిథిగా వక్తగా హాజరై, మానసిక ఆరోగ్య ప్రాముఖ్యత, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల పట్ల సమాజం చూపాల్సిన బాధ్యత, వారి హక్కులు, వారికి అందుబాటులో ఉన్న న్యాయ సహాయం గురించి అవగాహన కల్పించారు. మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు కూడా సమాన హక్కులు కలిగిన పౌరులేనని, వారి పట్ల వివక్ష చూపకుండా గౌరవంతో, మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో ఉచిత న్యాయ సహాయం పొందేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని వివరించారు. అలాగే, నల్సా (మానసిక అనారోగ్యం, మేధోపరమైన వైకల్యాలు ఉన్న వ్యక్తుల కోసం) పథకం, 2024




యొక్క ఉద్దేశ్యాలు, మానసిక అనారోగ్యంతో, మేధోపరమైన వైకల్యాలతో బాధపడుతున్న వ్యక్తులకు న్యాయ సేవలు, హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాలు, న్యాయ అవగాహన కల్పించడం వంటి అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా మానసిక ఆరోగ్యంపై ఉన్న అపోహలను తొలగించడం, మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన వైద్య సహాయం పొందడం, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల పట్ల సానుభూతి, గౌరవం మరియు సహకారంతో వ్యవహరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఝాన్సీ, సిఎస్.రూరల్ మెడికల్ ఆఫీసర్ డా. వెంకట్ దాస్, డా. మాలకొండయ్య, సైకియాట్రిస్టులు డా. హేమలత, డా. ప్రదీప్ కుమార్, నర్సులు, ఆసుపత్రిలోని రోగులు,

## సామాజిక న్యాయ సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకం
### దళిత జర్నలిస్టు ఫోరం 11వ రాష్ట్ర మహాసభల పోస్టర్ను ఆవిష్కరించిన - ధరూర్ డి.వై.రామన్న.

గద్వాల అక్టోబర్ 8 ( విజన్ ఆంధ్ర బ్యూరో)సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని,దళిత జర్నలిస్టుల సమస్యలు,హక్కుల సాధనకు ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని దళిత యువ నాయకుడు డి.వై. రామన్న అన్నారు. ఈ నెల13న సంగారెడ్డిలో నిర్వహించనున్న దళిత జర్నలిస్టు ఫోరం 11వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన కరపత్రాలను జిల్లా కేంద్రంలో ధరూర్ డి.వై.రామన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం,వృత్తిపరమైన అభివృద్ధి,సామాజిక న్యాయం కోసం ఫోరం చేస్తున్న కృషికి అందరూ సహకరించాలని కోరారు. దళిత జర్నలిస్టుల సమస్యలను సంబంధిత ప్రభుత్వ విభాగాల దృష్టికి తీసుకెళ్లి హక్కుల



సాధన కోసం సమష్టిగా ముందుకు సాగాలని సూచించారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలకు దళిత జర్నలిస్టులు,సంఘాల నాయకులు,యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్,గోపాల్ రెడ్డి,క్యూ ఫైవ్ న్యూస్ రఫీ,కొంకల సుదర్శన్ గౌడ్,డి.వై. రామన్న అనుచరులు,తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో మూడు రోజుల కామిక్ కాన్ పాప్-కల్చర్ వేడుక




హైదరాబాద్, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర) : మూడు రోజుల పాప్-కల్చర్ వేడుక హైదరాబాద్ కామిక్ కాన్ డిసెంబర్ 11 నుంచి 13 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్నట్లు కామిక్ కాన్ ఇండియా సీఈఓ షెఫాలి జాన్సన్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నోడ్విన్ గేమింగ్ కో-ఫౌండర్, ఎండీ అక్షత్ రాఠీ తోకలసి ఆయన మాట్లాడుతూ మారుతి సుజుకి సమర్పణలో, క్రంచ్‌రోల్ భాగస్వామ్యంతో నోడ్విన్ గేమింగ్ నిర్వహిస్తున్న ఈ వేడుకలో కామిక్స్, యానిమే, గేమింగ్, కాస్‌ప్లే, సంగీతం, స్టాండ్-అప్ కామెడీ, అంతర్జాతీయ అతిథులు, లైవ్ ఈవెంట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని తెలిపారు. ఇండియా జాయ్ భాగస్వామ్యంతో పాటు ఇండై గేమ్ ఉత్సవ్ హైదరాబాద్ చాప్టర్ కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి ఈ వేడుక ప్రారంభం కానుందని తెలిపారు. టిక్కెట్లు కామిక్ కాన్ ఇండియా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పోలీస్‌మీడియా సమన్వయం కీలకం

## గర్భిణీలకు సీమంతం పౌష్టికాహార ప్రాముఖ్యతపై అధికారుల అవగాహన..!

కాప్రా / అక్టోబర్-08(విజన్ ఆంధ్ర ప్రతినిధి)అల్వాల్ ప్రాజెక్టు, మల్లాపూర్ సెక్టర్ పరిధిలోని అంబేద్కర్ భవన్లో పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్వాల్ ప్రాజెక్టు అధికారి సి.డి.పి.ఓ స్వాతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.డి.పి.ఓ. స్వాతి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. తల్లి బిడ్డ ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు పౌష్టికాహార వంటకాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. రోజు వారి ఆహారంలో పోషక విలువలు ఉన్న పదార్థాలను చేర్చుకోవాలని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల జీవితంలో తొలి వెయ్యి రోజులు అత్యంత కీలకమని ఈ కాలంలో వారి మానసిక వికాసం పోషణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మల్లాపూర్ సెక్టార్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, పోషన్ ట్రాకర్ స్టేట్ టీమ్,ఎన్. ఐ.ఎన్ -టీమ్, మెంటల్ హెల్త్ టీమ్, అల్వాల్ ప్రాజెక్టు సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ మరియు ఆయాలు, గర్భిణీలు,బాలింతలు ,తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర కీలకం
### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.



నారాయణపేట, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పోలీస్,మీడియా సమన్వయం కీలకం అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐ ఏ ఎస్ పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని శాసన్‌పల్లి రోడ్‌లో గల లక్ష్మి బ్యాంకెట్ హాల్‌లో గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్, ప్రెస్ గెట్ టు గెదర్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖతో పాటు ప్రజలకు సేవలందించడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభంగా, వాచ్‌డాగ్‌గా పనిచేస్తూ ప్రభుత్వ శాఖలు, అధికారులు ప్రజలకు అందించాల్సిన సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళ్తుందని పేర్కొన్నారు. పోలీసులు, మీడియా మధ్య పరస్పర సహకారం, సమన్వయం ఎంతో అవసరమన్నారు. పోలీసు శాఖలో రోజువారీ విధుల్లో ఎదురయ్యే సమస్యలు, లోపాలను మీడియా నిర్మాణాత్మకంగా సూచించడం ద్వారా వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ లక్ష్యమని, ఇందుకు మీడియా సహకారం అవసరమన్నారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంపొందించడంలో మీడియా పాత్ర ముఖ్యమైనదని ఎస్పీ అన్నారు. పోలీసులపై ప్రజలకు విశ్వాసం ఉన్నప్పుడే నేరాల నియంత్రణతో పాటు సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావడంలో ప్రజలు ముందుకు వస్తారని తెలిపారు. పోలీసు--ప్రజల మధ్య విశ్వాసం, సత్సంబంధాలను పెంపొందించేందుకు మీడియా వారధిగా పనిచేస్తోందన్నారు. కరోనా సమయంలో పోలీసులతో పాటు వైద్యులు, మీడియా ప్రతినిధులు ప్రజలకు సేవలందించేందుకు ముందుండి పనిచేశారని ఎస్పీ గుర్తుచేశారు. మీడియా సేవలను కూడా అత్యవసర సేవల్లో భాగంగా గుర్తించిన పరిస్థితులను ఆయన ప్రస్తావించారు. నారాయణపేట జిల్లాలో గత ఏడాది కాలంగా పోలీసు శాఖ చేపట్టిన కార్యక్రమాలు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది చేసిన కృషిని ఆయన అభినందించారు. జిల్లా పోలీసు శాఖలోని ప్రతి అధికారి, సిబ్బంది రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. పోలీసు శాఖ విజయాలు ఏ ఒక్కరి కృషి ఫలితం కాదని, ప్రతి ఒక్కరి సమష్టి కృషితోనే సాధ్యమవుతాయని పేర్కొన్నారు. పోలీసు శాఖకు మీడియా అందిస్తున్న సహకారానికి ఎస్పీ డాక్టర్ వినీత్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లోనూ ఇదే విధమైన సహకారం, సమన్వయంతో పనిచేస్తూ నారాయణపేట జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కలిసి ముందుకు సాగుదామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేశ్, డీ పీ ఆర్ వో రషీద్, వివిధ జర్నలిస్టు సంఘాల సభ్యులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు , ఎస్ఐ వెంకటేశ్వర్లు, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ సేవల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా పనితీరును సమీక్షించి ర్యాంకింగ్ ఇవ్వాలి
### జిల్లా కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు తదితర అంశాల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరు, పురోగతిపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మెడికల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పరిమిత వనరులు, సిబ్బంది కొరత వంటి సమస్యలు ఉన్నప్పటికీ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. అయితే వైద్య సేవలతో పాటు శాఖకు సంబంధించిన అన్ని సూచికలు, గణాంకాల్లో కూడా నిరంతరం పురోగతి సాధించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవల అందుబాటు, సిబ్బంది హాజరు, ప్రజలకు అందిస్తున్న సేవలు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. "నివారణ చికిత్స కంటే మేలు" అనే సూత్రానికి అనుగుణంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య మహిళతో పాటు ఇతర నివారణాత్మక ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. అంటువ్యాధుల నియంత్రణ, ముందస్తు గుర్తింపు, ప్రజల్లో ఆరోగ్య అవగాహన వంటి అంశాలపై మరింతగా దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ఏవైనా లోటుపాట్లు, సమస్యలు ఉంటే వాటిని గుర్తించి పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సహకరిస్తుందని కలెక్టర్ తెలిపారు. అదే స్థాయిలో అధికారులు, సిబ్బంది కూడా పూర్తి నిబద్ధతతో పనిచేయాలని కోరారు. ప్రతి నెల మొదటి వారంలో నిర్వహించే సమీక్షా సమావేశంలో గత నెలలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన పురోగతి, ఇంకా సాధించాల్సిన లక్ష్యాలపై స్పష్టమైన నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా అన్ని అంశాల్లో పనితీరును పాయింట్ల ఆధారంగా విశ్లేషించి ర్యాంకింగ్ ఇవ్వాలని సూచించారు. గతంలో జిల్లాల వారీగా పనితీరును వివిధ పారామీటర్ల ఆధారంగా ర్యాంకింగ్ చేసిన విధానాన్ని అనుసరించి, జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరును కూడా వివిధ సూచికల ఆధారంగా అంచనా వేసి ర్యాంకింగ్ రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. తద్వారా మెరుగైన పనితీరు కనబరుస్తున్న కేంద్రాలను గుర్తించడంతో పాటు, వెనుకబడిన కేంద్రాల్లో అవసరమైన చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి సమీక్షా సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా పనితీరు, పురోగతి, లోటుపాట్లు, మెరుగుదల కోసం తీసుకున్న చర్యలపై సమగ్రంగా సమీక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. అంతకుముందు సమావేశంలోజిల్లాలోని పీ హెచ్ సీల వారీగా సాధారణ, సిజేరియన్ ప్రసవాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో తలసేమియా కేసుల పరిస్థితిపై ఆరా తీశారు. గత మూడు నెలల ఆరోగ్య మహిళా స్క్రీనింగ్ వివరాలను సమీక్షించి, మద్దూరులో ప్రత్యేక ప్రణాళిక రూపొందించి సెర్ప్ సిబ్బంది సమన్వయంతో మహిళలందరికీ స్క్రీనింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి సంబంధించిన స్క్రీనింగ్ నివేదిక సిద్ధం చేసి, మహిళలను మరింతగా మొబిలైజ్ చేయాలని సూచించారు. ఇమ్యూనైజేషన్, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాలపై సమీక్షిస్తూ ప్రజాప్రతినిధుల సమన్వయంతో శిబిరాలు నిర్వహించి శతశాతం కవరేజీ సాధించాలని ఆదేశించారు. ఆర్‌బీఎస్‌కే శిబిరాల ద్వారా గుర్తించిన ఎనీమియా, క్రిటికల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, అన్ని పాఠశాలల్లో శిబిరాలు పూర్తి చేయాలని సూచించారు. ఎన్‌సీడీ, హైపర్‌టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్ స్క్రీనింగ్, ఎన్‌టీఈపీ, టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా నివారణకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ఫైలేరియా బాధితులకు అవసరమైన చికిత్స అందుతున్నదీ లేదీ పరిశీలించాలని ఆదేశించారు. వచ్చే నెల సమీక్ష సమావేశానికి అన్ని కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాలు, నివేదికలతో హాజరు కావాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ సిద్ధప్ప, డీపీవో బిక్షపతి, మెడికల్ ఆఫీసర్లు, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నహక సమావేశములో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయములో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఒద్దిరాజు రామచంద్రావుమానుకోట రూరల్ మండల అధ్యక్షులు.. జహీందర్ నాయక్ టౌన్ ఇంచార్జ్ ఎల్ది మల్లయ్య రాష్ట్ర జిల్లా మండల నాయకులు ఈ సమావేశంలోపాల్గొనడం జరిగింది. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి అనుసరించాల్సిన కార్యాచరణ, పట్టభద్ర ఓటర్లను కలవడం, ఓటర్ల నమోదు ప్రక్రియ, బూత్ స్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం వంటి అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగిందిపట్టభద్ర ఓటర్ల సమస్యలను తెలుసుకొని, వారి సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను పట్టభద్రులకు వివరించాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మానుకోట వార్డ్ కౌన్సిలర్ శ్రీదేవి బాలునాయక్ భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఓర్సు పద్మ ఎమ్మెల్సీ సన్నహ కమిటీ కన్వీనర్ పల్లె సందీప్ భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి చిట్టిమల్ల శ్రీను జిల్లా మోర్చా అధ్యక్షురాలు సరోజన మానుకోట టౌన్ ఉపాధ్యక్షులు పెద్ద పోయిన రవి యాదవ్ చుక్కల నరేష్ సీతారాం నాయక్ శ్యామ్ సంతోష్ దీపక్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలసన్నహక సమావేశములో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయములో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఒద్దిరాజు రామచంద్రావుమానుకోట రూరల్ మండల అధ్యక్షులు.. జహీందర్ నాయక్ టౌన్ ఇంచార్జ్ ఎల్ది మల్లయ్య రాష్ట్ర జిల్లా మండల నాయకులు ఈ సమావేశంలోపాల్గొనడం జరిగింది. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి అనుసరించాల్సిన కార్యాచరణ, పట్టభద్ర ఓటర్లను కలవడం, ఓటర్ల నమోదు ప్రక్రియ, బూత్ స్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం వంటి అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. పట్టభద్ర ఓటర్ల సమస్యలను తెలుసుకొని, వారి సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను పట్టభద్రులకు వివరించాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మానుకోట వార్డ్ కౌన్సిలర్ శ్రీదేవి బాలునాయక్ భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఓర్సు పద్మ ఎమ్మెల్సీ సన్నహ కమిటీ కన్వీనర్ పల్లె సందీప్ భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి చిట్టిమల్ల శ్రీను జిల్లా మోర్చా అధ్యక్షురాలు సరోజన మానుకోట టౌన్ ఉపాధ్యక్షులు పెద్ద బోయిన రవి యాదవ్ చుక్కల నరేష్ సీతారాం నాయక్ శ్యామ్ సంతోష్ దీపక్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కంటి ఆరోగ్యంపై అవగాహన

జవహర్ నగర్, అక్టోబర్ 8,(విజన్ ఆంధ్ర): వరల్డ్ సైట్ డే సందర్భంగా మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి ప్రతినిధుల ఆధ్వర్యంలోమల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో గురువారం కంటి ఆరో గ్యంపై అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో " ఐ ప్లేడ్జి టు ప్రొటెక్ట్ మై విజన్" అనే స్లోగన్ తో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లా డుతూ,.సర్వేంద్రి యానాం నయనం ప్రధానమని, కంటి ఆరోగ్యమే, మానవుని ముఖ్య కర్తవ్యమన్నా. సకల జలచర రాశులలో కంటి ఆరోగ్యమే ప్రధానమని కండ్లు ఆరోగ్యంగా ఉంటేనే శరీరంలోని ఇతర అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. శరీరంలోని సున్నితమైన పంచంద్రియాలలో ఒకటైన కండ్లు ఆరోగ్యంగా ఉంచుకుంటూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మ్యాక్సీ విజన్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## కెజీబీవీ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా

### విద్యార్థినులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి
### విద్యాశాఖ కమిషనర్ యోగితా రానా




ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర)విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, పౌష్టికాహారం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజీబీవీ) జూనియర్ కళాశాలను గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వసతి గృహం, వంటగది, భోజన ప్రదేశం, పరిసరాలను పరిశీలించి విద్యార్థినులకు అందుతున్న మౌలిక వసతులు, విద్యాబోధన, వసతి, భోజనం తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి చదువు, భోజనం, వసతి సదుపాయాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థినులు లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని యోగితా రాణా సూచించారు. కళాశాలలో ఏవైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులు, అధికారుల దృష్టికి ధైర్యంగా తీసుకురావాలని అన్నారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఆమె, భోజనం నాణ్యత, రుచిని పరిశీలించారు. ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను ఆదేశించారు. వంటగది, భోజన ప్రదేశం, పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, ఆహారం తయారీ, నిల్వ, వడ్డింపులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో మంద మకరంద్, విద్యాశాఖ అధికారి మాధవి, కళాశాల ప్రిన్సిపల్ దీప్తి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆఫీసుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదు

### 10 ఏళ్ళుగా ఎదురు చూసినా రేషన్ కార్డు రాలేదు
### రేషన్ కార్డులు ఇవ్వకపోగా ప్రభుత్వ పథకాలు అందకుండా చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది
### కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాతే రేషన్ కార్డులకు మోక్షం
### వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బక్క యాదగిరి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 విజన్ ఆంధ్ర) : చెప్పులరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగినా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బక్క యాదగిరి మండిపడ్డారు. 10 ఏళ్ళుగా అధికారంలో ఉన్నా కనీసం ఒక్క పేదవాడికైనా రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని నిప్పులు చెరిగారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 5వ వార్డుకు చెందిన కొత్రేపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి వికారాబాద్ ఎంఆర్ఓ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ మాట్లాడుతూ పాత రేషన్ కార్డుల లబ్దిదారులతో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు వస్తాయన్నారు. వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బక్క యాదగిరిమాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పైన నిప్పులు చెరిగినాడు. గత 10 ఏళ్లుగా అధికారంలో ఉండికూడా ఒక్క పేదవాడికి రేషన్ కార్డ్ ఇచ్చిన పాపాన పోలేదని ఘాటుగా స్పందించారు. 10 ఏళ్లలో కొత్తగా పెళ్లిల్లు చేసుకున్న వేలమంధి యువజంటలు రేషన్ కార్డుల కోసం మీ సేవా కేంద్రాల చుట్టూ ఆఫీసుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా రేషన్ కార్డు పొందలేకపోయారని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తు పెట్టుకున్న వాటినీ చెత్తకుప్పలో పడేశారు తప్ప ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వకపోగా లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందకుండా చేయడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవత్ రెడ్డి ప్రజాపాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి సన్న బియ్యం ఇస్తూ అత్యాదునిక క్యూఆర్ కోడ్ భద్రతతో కూడిన డిజిటల్ స్మార్ట్ కార్డులను ఉచితంగా అందిస్తోందన్నారు. ఈ రేషన్ కార్డ్స్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఉత్తమ్ కుమార్ రెడ్డికి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్యకు ప్రత్యేక కృతజ్ఞతలని బక్క యాదగిరి తెలిపారు.

## బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో విఫలం:ఆత్రం సుగుణక్క

### నల్ల బ్యాడ్జీలతో కాంగ్రెస్ నిరసన.. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



ఆసిఫాబాద్ అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర): ఆసిఫాబాద్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ హక్కులను కాపాడటంలో విఫలమవుతోందని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం గురువారం జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. అనంతరం నియోజకవర్గం ఇంచార్జి శ్యాంనాయక్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సుగుణక్క అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. దేశంలో ఓటు చోరీకి తావులేకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని అన్నారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఉండేలా చూడాలని, ఎవరి ఓటు హక్కు అన్యాయంగా తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రశ్నలు లేవనెత్తుతున్న ప్రతిపక్ష నాయకులకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, ఎన్నికల వ్యవస్థకు ఉందన్నారు. ఇటీవల ఢిల్లీలో ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు వెళ్లిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ×చీణ×ూ కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కుపై ఆందోళన కలిగించే పరిణామమని అన్నారు. "ఓటు చోరీ ఆపాలి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి" అ సుగుణక్క అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులను కాపాడటం అందరి బాధ్యత అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి నమ్మకం కలిగేలా పారదర్శక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని సుగుణక్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ తారీక్, మండల అధ్యక్షుడు మురళి, పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్, వాంకిడి మండల అధ్యక్షుడు మంగాజి, కెరమెరి మండల అధ్యక్షుడు సుజాహిద్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల జక్కయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ గడ్డల సత్తయ్య, సీనియర్ నాయకులు చిట్ల నారాయణ, బాలు యాదవ్, మహమ్మద్, విశ్వనాథ్, శంకర్, పేంటు, మహిళా నాయకురాలు కళావతి, యువజన కాంగ్రెస్ నాయకులు సాయికుమార్, ఎలాగల, నైతంబాను తదితరులు పాల్గొన్నారూ

# గర్భిణీలకు వైద్య పరీక్షలు.. చిన్నారుల పోషకాహారంపై అవగాహన



భిక్నూరు, అక్టోబర్ 08 ( విజన్ ఆంధ్ర ) : భిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అమ్మఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్, యేమి మా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని భిక్నూర్ ఏ, బి ఉపకేంద్రాల పరిధిలోని గర్భిణీ స్త్రీలను ఆశా కార్యకర్తలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గర్భిణీలకు రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు ఎత్తు, బరువు, రక్తపోటును పరీక్షించారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ఆరోగ్య జాగ్రత్తలపై డాక్టర్, యే మీమా వివరించారు. అనంతరం మండలంలోని 41 మంది ఆశా కార్యకర్తలు, 11 మంది ఆరోగ్య కార్యకర్తలతో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనిసెఫ్ ప్రతినిధులు మోహన్, విజయ్ పాల్, జిల్లా సమన్వయకర్త పాల్గొని తీవ్ర పోషకాహార లోపం (ఎస్ఏఎం), మధ్యస్థ పోషకాహార లోపం (ఎంఏఎం) ఉన్న పిల్లలను గుర్తించడం, వారికి అందించాల్సిన చికిత్సా విధానాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. సున్నా నుంచి ఐదేళ్లలోపు పిల్లల్లో పోషకాహార లోపాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పిల్లల్లో కనిపించే వివిధ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు, మందుల వినియోగంపై ఆరోగ్య కార్యకర్తలకు వివరించి, కరదీపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ క్షయ వ్యాధి (టీబీ) లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి, అనుమానితుల నమూనాలను సేకరించి త్వరగా చికిత్స అందించడం ద్వారా సమాజంలో వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో నర్సింగ్ అధికారులు కవిత, హరిత, ప్రయోగశాల సాంకేతిక నిపుణురాలు వనశ్రీ, ఎంఎల్‌హెచ్‌పీ, ప్రశాంత్, పీహెచ్‌ఎన్, జానకి, ఆరోగ్య పర్యవేక్షకులు రాజమణి, ఆరోగ్య సహాయకులు శ్యామల, లలిత, మంజుల, సావిత్రి, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేద్దాం



నిజామాబాద్, అక్టోబర్ 08 :( విజన్ ఆంధ్ర ) క్షయ వ్యాధి నిర్మూలనకు అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిణి గీత సూచించారు. 2030 నాటికి దేశాన్ని క్షయ వ్యాధి రహితంగా



మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ, టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జోష్ బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వార్డు, మండల స్థాయిలో ఆరోగ్య బృందాలను ఏర్పాటు చేసి ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు టీ.బీ అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. క్షయ వ్యాధి బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే అంటువ్యాధి అని, దగ్గు, తుమ్ముల ద్వారా ఇతరులకు సోకే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించాలని తెలిపారు. మధుమేహం, రక్తపోటు ఉన్నవారు, పొగతాగే అలవాటు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాల వివరాలను ముందుగానే ప్రజలకు తెలియజేసి, అనుమానితులు పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్యుల సూచన మేరకు మందులను నిర్దేశిత కాలం పాటు క్రమం తప్పకుండా వినియోగిస్తే క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. టీబీ రోగులను దూరంగా ఉంచకుండా వారికి మానసిక ధైర్యం, అవసరమైన సహకారం అందించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సిబ్బంది ఒక్కొక్కరు ఒక టీబీ రోగిని దత్తత తీసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరారు. గ్రామస్థాయిలో సర్పంచులు, పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు సమన్వయంతో పనిచేసి క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. టీబీ నిర్మూలనపై విస్తృత ప్రచారం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తవం.

**- ఆరోపణలపై నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయాలి.**

**- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డీ మోహన్ రెడ్డి.**




నిజామాబాద్ అక్టోబర్08: ( విజన్ ఆంధ్ర ) : తనపై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలు అవాస్తవమని రైస్ మిల్లర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డీమోహన్ రెడ్డి అన్నారు. రాజకీయంగా ఎదుగుదల చూసి ఓర్వలేక బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మోహన్ రెడ్డి ఆరోపించారు . ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని రైస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను ఎక్కడ కూడా లారీలను అడ్డుకోవడం లేదని, ఎప్పటికీ నేను రైతుల పక్షపాతినని స్పష్టం చేశారు. తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ నిజనిర్ధాణ కమిటీ ఏర్పాటు ఏర్పాటుచేసి నిజాలను నిగ్గు తేల్చాలని మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. దీంట్లో తనపై వస్తున్న ఆరోపణలు నిజమైతే శిరస్సు నరుక్కోవడానికైనా సిద్ధమేనని ఆయన అన్నారు. రైతులకు లాభం జరిగే విధంగా ఎవరైనా ధాన్యం కొనుగోలు చేయవచ్చని సూచించారు. అవినీతి అక్రమాలకు అలవాటుపడ్డ బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కుట్రపూరితంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దీనిపై గాంధీ చౌక్ లో బహిరంగ చర్చకు సిద్ధమేనని సవాల్ విసిరారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎప్పటికీ రైతుల వెన్నంటి ఉంటుందని, రైతులు లాభపడేందుకు తమ కృషి ఎల్లవేళలా ఉంటుందన్నారు. రైతులకు ఎక్కడ ధర ఉంటే అక్కడ అమ్ముకునే స్వేచ్ఛ ఉంటుందన్నారు. దీనిని అడ్డుకుంటున్నారనే ఆరోపణలు నిరాధారమైనవని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలకు తీహార్ జైలుకు వెళ్లడం అలవాటేనని, తనపై చేసిన తప్పుడు ఆరోపణల్లోనూ క్రిమినల్ కేసులు నమోదు చేసి మళ్లీ అదే జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున సమగ్ర విచారణ జరపాలని మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మోటూరి దయానంద్ గుప్తా, లాబిశెట్టి శ్రీనివాస్ తో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రైతుకు టన్నుకు 6000 గిట్టుబాటు ధర కల్పించాలి

కొత్తకోట అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర): కొత్తకోట : చెరుకు రైతులకు టన్నుకు 6000 గిట్టుబాటు ధర ఇవ్వాలని చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ చెరుకు రైతు సంఘం రాష్ట్ర నాయకులు వంటి జబ్బార్ డిమాండ్ చేశారు గురువారం కొత్తకోట మండలం కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ డిజిఎం నాగార్జున రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన చెరుకు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా చెరుకు రైతు సంఘం జిల్లా కమిటీ తరఫున 2025 26 సీజన్లో కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ ద్వారా చెరుకు పంటకు 4,600 ఎకరాలలో రైతులు సాగు చేశారని 2026 27 సంవత్సరంలో కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం మరియు చెరుకు సంఘం ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తూ 10 4 00 ఎకరాలు సాగు చేయడం జరిగిందని పంట పండించిన చెరుకు రైతులకు ఒక టన్నుకు 2025 26 లో 3,574 ధరతో పాటు 230 రూపాయలు పెంచిన ధరలతో కలిపితే టన్నుకు మూడు వేల ఎనిమిది వందల పది రూపాయలు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు ఆర్ 1 టన్నుకు 350 రూపాయలు ఆర్ 2 టన్నుకు 400 రూపాయలు చొప్పున కలిపితే రైతులకు 4210 ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు కాగా ఈ సంవత్సరం టన్నుకు 6000 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని ఫ్యాక్టరీ తరఫున టన్నుకు బోనస్ 1000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కోతలకు సరిపడ లేబర్ బంట్లు ను మిషన్లను లేబర్ ను వెంటనే రప్పించి కోతలను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు ఫ్యాక్టరీ కి పంపిన చెరుకు 14 రోజుల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని రైతులకు ఎకరాకు



30000 పరిశ్రమ ద్వారా రుణాలు ఇవ్వాలని గ్రామాల్లో చెరుకు పొలాల దగ్గర సిడిసి నుండి రోడ్లు మరమ్మతులు చేపట్టాలని కొత్తకోట నుండి ఫ్యాక్టరీ వరకు రోడ్లు మరమ్మతులు ప్రత్యేకంగా చేపట్టాలని డిమాండ్ చేశారు చెరకు రవాణా సందర్భంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం బాధ్యతగా స్వీకరించాలని తెలంగాణ ప్రభుత్వంతో యాజమాన్యం చొరవ చూపి టన్నుకు వేయి రూపాయలు బోనస్ వచ్చేలా కృషి చేయాలని 2026 సంవత్సరం చెరకు కటింగ్ ట్రాన్స్పోర్ట్ ఫ్యాక్టరీ వారే భరించాలని ఆయన కోరారు బోనస్ టన్నుకు ఫ్యాక్టరీ వేయి రూపాయలు ఇవ్వాలని లేబర్ బంట్లను ఎక్కువ సకలము చెరుకు కటింగ్ చేయాలని ఎల్ ని నో ప్రభావంతో బోర్లు తగ్గడం వల్ల చెరుకు త్వరగా కటింగ్ చేయాలి యాజమాన్యం పై సమస్యలను చేరుకు రైతుల ఆధ్వర్యంలో తెలంగాణ చెరుకు రైతు సంఘం తో చర్చించి సీజన్ కోతలు వెంటనే ప్రారంభించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ చెరుకు రైతు సంఘం జిల్లా నాయకులు జివిస్ గోపి, తిరుమలేష్, ఎస్ అరుణ్ కుమార్, సుధాకర్ రెడ్డి,ముని, రవి నాయక్,బుచ్చిరెడ్డి, హనుమంతు, నాగ రాజు, రెడ్యానాయక్, శ్రీను, ఎల్లన్న, పి. రాఘవేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వెట్టిచాకిరీ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలి

**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి.**

రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 8, ( విజన్ ఆంధ్ర ) : వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రస్థాయి 'స్వేచ్ఛా రథం' ప్రచార కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి గురువారం జెండా ఊపి ప్రారంభించారు. వెట్టిచాకిరీ బాధితులు, అసంఘటిత రంగ కార్మికులకు తమ హక్కులు, అందుబాటులో ఉన్న సహాయ మార్గాలపై అవగాహన కల్పించడంతో పాటు టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 080-69434343 ను విస్తృతంగా ప్రచారం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వెట్టిచాకిరీని పూర్తిగా నిరోధించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. వెట్టిచాకిరీకి సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి, బాధితులను గుర్తించడం, వారిని రక్షించడం, అవసరమైన సహాయం మరియు పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయం, ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు, క్వారీలు తదితర అసంఘటిత రంగాల్లో వెట్టిచాకిరీకి గురయ్యే అవకాశాలు ఉన్నందున, 'స్వేచ్ఛా రథం' ద్వారా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్మికులు తమ హక్కులపై అవగాహన పెంచుకుని, ఎలాంటి ఒత్తిడి, బెదిరింపులు లేదా శ్రమ దోపిడీ ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అప్పులు, అడ్వాన్సులు, బెదిరింపులు, మోసం లేదా స్వేచ్ఛను హరించే విధంగా బలవంతంగా పని చేయించడం వెట్టిచాకిరీగా పరిగణించబడుతుందని, వెట్టిచాకిరీ



చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. బాధితులను గుర్తించి, విముక్తి కల్పించి, పునరావాసం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని తెలిపారు. స్వేచ్ఛా రథం' జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ కార్మికుల హక్కులు, వెట్టిచాకిరీని ఎలా గుర్తించాలి, ఎక్కడ ఫిర్యాదు చేయాలి, బాధితులకు ప్రభుత్వపరంగా లభించే సహాయం వంటి అంశాలపై అవగాహన కల్పించనుంది. 080-69434343 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించడం ద్వారా వెట్టిచాకిరీ ఘటనలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ, పోలీసు/మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఐఈసి ప్రచార సామగ్రి పంపిణీ, మీడియా మరియు సమాచార పౌర సంబంధాల శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో 'స్వేచ్ఛా రథం' ప్రచార కార్యక్రమం నిర్వహించబడుతోంది. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో సంబంధిత శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయనున్నారు.

# నీళ్లడిగిన రైతులపై కేసులా?

**- దుర్మార్గమైన చర్య**

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫైర్**

**- జూరాల గేట్లు తెరిచిన 14 మంది రైతులపై కేసులు ఎత్తివేయాలి**

**- పాలమూరుకు బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ లు మరణశాసనం రాస్తున్నాయని ధ్వజం**



తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 08,విజన్ ఆంధ్ర:(పొలాలు ఎండిపోతున్నాయని జూరాల గేట్లు తెరిచి నీటిని వదిలిన రైతులపై గుట్టుచప్పుడు కాకుండా కేసులు నమోదు చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి లిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలి మండిపడ్డారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ పార్టీలపై నిప్పులు చెరిగారు. "నీళ్లడిగిన రైతులపై కేసులు నమోదు చేస్తారా? పొలాలు ఎండుతున్నాయని ఆవేదనతో జూరాల గేట్లు తెరిచిన 14 మంది రైతుల మీద నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో కరెంట్ బిల్లులు కట్టలేదని ఒక్క గట్టు మండలంలోనే రైతుల మీద మూడు వేల కేసులు నమోదు చేశారని, ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ నామరూపాలు లేకుండా పోయిందని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే తప్పు చేస్తోందని హెచ్చరించారు.

పాలమూరుకు మూడు పార్టీలు మరణశాసనం:

పాలమూరుకు బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ మరణశాసనం రాస్తున్నాయని సింగిరెడ్డి ఆరోపించారు. ఈ మూడు పార్టీలు తెలంగాణ నీటి హక్కులను తాకట్టు పెట్టి తెలంగాణ భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను కేంద్రం వెనక్కి పంపడం వెనుక పెద్ద కుట్ర ఉందని, దీనిపై చంద్రబాబు సర్కారు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల డీపీఆర్ ను కేంద్రానికి సబ్మిట్ చేయలేదని, తెలంగాణ వచ్చిన వెంటనే కేసీఆర్ హయాంలోనే డీపీఆర్ ను కేంద్రానికి సబ్మిట్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. పాలమూరు ప్రాజెక్టును అడ్డుకోవాలని చూస్తే పాలమూరు ప్రజలు సహించరని, రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని ఆయన తేల్చి చెప్పారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో విజన్ ఆంధ్ర పండుగ వాతావరణం

**- రిపోర్టర్ల ఆత్మీయ సమ్మేళనం సూపర్ హిట్**

**- హౌసింగ్ బోర్డ్ లో అట్టహాసంగా వేడుకలు**

**- ప్రభుత్వ అక్రిడేషన్ కార్డుల పంపిణీ**

**- ఎడిటర్ నరేందర్ ఆత్మీయ పలకరింపుతో రిపోర్టర్లలో నూతన ఉత్సాహం**









తెలంగాణ స్టేట్ బ్యూరో,నాగర్ కర్నూల్,అక్టోబర్ 08,విజన్ ఆంధ్ర: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ వద్ద విజన్ ఆంధ్ర పత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా రిపోర్టర్ల ఆత్మీయ సమ్మేళనం పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అవుట వెంకట్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజన్ ఆంధ్ర పత్రిక ఎడిటర్ నరేందర్, తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్ కార్వాంగ ఆనంద్ గౌడ్ లు విచ్చేశారు.

**ఘన సన్మానం - అక్రిడేషన్ కార్డుల పంపిణీ:**

ఈ సందర్భంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అవుట వెంకట్, కరస్పాండెంట్ చంద్ర రాజు, డెస్క్ ఇన్ ఛార్జ్ తిరుపతయ్య లు ఎడిటర్ నరేందర్, స్టేట్ బ్యూరో చీఫ్ ఆనంద్ గౌడ్ కు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. మొదటిసారిగా ఎడిటర్ నాగర్ కర్నూల్ జిల్లాకు విచ్చేయడంతో రిపోర్టర్లలో సంతోషం వెల్లివిరిసింది. అనంతరం అర్హులైన కొంతమంది రిపోర్టర్లకు ప్రభుత్వం జారీ చేసిన అక్రిడేషన్ కార్డులను ఎడిటర్ నరేందర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కార్డులు అందుకున్న రిపోర్టర్ల ఆనందానికి అవధులు లేవు.

**ఎడిటర్ కాదు.. అన్నలా.. ఆప్యాయంగా పలకరించిన నరేందర్:**

ఈ సమ్మేళనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఎడిటర్ నరేందర్ వ్యవహార శైలి. ఒక పత్రికకు ఎడిటర్ గా ఉంటూ కూడా ఏమాత్రం బింకం ప్రదర్శించకుండా, ప్రతి ఒక్క రిపోర్టర్ తో ఆత్మీయంగా, అనురాగం పంచుతూ, ఆప్యాయంగా మాట్లాడిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ప్రతి ఒక్కరి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ, "మీకు నేనున్నా.. ధైర్యంగా ముందుకు వెళ్లండి" అంటూ భరోసా ఇచ్చారు. ఎడిటర్ హోదాలో కాకుండా ఒక అన్నలా, ఒక స్నేహితుడిలా వ్యవహరించిన ఎడిటర్ నరేందర్ కు రిపోర్టర్లందరూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

**వార్తల్లో నాణ్యతే ప్రాణం - ఎడిటర్ నరేందర్ సూచన:**

ఎడిటర్ నరేందర్ మాట్లాడుతూ – వార్తలను రాసేముందు ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా సరిచూసుకోవాలని, నిర్ధారించుకున్న తర్వాతే పత్రికకు పంపాలని సూచించారు. విజన్ ఆంధ్ర పత్రిక ప్రజల్లోకి బలంగా దూసుకెళ్లడానికి కారణం మీ కృషియేనని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పత్రికకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. నిజాయితీగా పనిచేసే ప్రతి రిపోర్టర్ కు యాజమాన్యం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**పత్రిక బలోపేతానికి కృషి చేయాలి - స్టేట్ బ్యూరో చీఫ్ ఆనంద్ గౌడ్:**

స్టేట్ బ్యూరో చీఫ్ కార్వాంగ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ – నాగర్ కర్నూల్ జిల్లాలో విజన్ ఆంధ్ర బృందం అద్భుతంగా పనిచేస్తోందని, ప్రతి మండలంలో పత్రికను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లాలోని వివిధ మండలాల విజన్ ఆంధ్ర రిపోర్టర్లు వి. వెంకటయ్య, ఆర్. సురేష్,టీ. తిరుపతయ్య,వి. నిరంజన్ గౌడ్, సి. శ్రీకాంత్ గౌడ్,కల్వ ఆంజనేయులు,డి. ఆంజనేయులు, బి. శ్రీనివాసులు, రామకృష్ణ, గుమ్మడయ్య, మల్లేష్, సత్యయ్య, కేశవులు,నూర్ అహ్మద్, రాజశేఖర్ స్టాఫ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# ఆర్చరీ ప్రీమియర్ లీగ్ 'సీజన్ 2' కోసం జట్టును ప్రకటించిన ప్రిత్విరాజ్ యోధాస్

హైదరాబాద్, అక్టోబర్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : నటులు రణదీప్ హుడా, లిన్ లైశ్రామ్ సహ-యాజమాన్యంలో, ఎబిక్స్ గ్రూప్ టైటిల్ స్పాన్సర్‌గా ఉన్న ప్రిత్విరాజ్ యోధాస్, ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఎపిఎల్ ) 'సీజన్ 2' కోసం తమ ఎనిమిది మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ప్రముఖ భారతీయ ఆర్చర్లతో పాటు ప్రపంచ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న అంతర్జాతీయ ప్రతిభావంతులతో కూడిన ఈ జట్టు, కాంపౌండ్, రికర్వ్ విభాగాల్లో పోటీ పడనున్నది. ఈ జట్టులో ప్రపంచ నంబర్ 1 కాంపౌండ్ ఆర్చర్ ఆండ్రియా బెసెర్రా, ప్రపంచ నంబర్ 3 రికర్వ్ ఆర్చర్ మాటియాస్ గ్రాండేతో పాటు అభిషేక్ వర్మ, కీర్తి శర్మ, తిరుమూరు గణేష్ మణి రత్నం, గాథా ఆనంద్రావ్ ఖడకే, రాజ్ కౌర్, జుయెల్ సర్కార్ ఉన్నారు. ఎనిమిది మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో పురుషులు, మహిళలకు సమాన ప్రాతినిధ్యం ఉండటంతో పాటు కాంపౌండ్, రికర్వ్ విభాగాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించారు. ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఎఐ) నిర్వహణలో, వరల్డ్ ఆర్చరీ, వరల్డ్ ఆర్చరీ ఏషియా మద్దతుతో నిర్వహిస్తున్న ఎపిఎల్, భారతదేశపు తొలి ఫ్రాంచైజీ ఆధారిత ప్రొఫెషనల్ ఆర్చరీ లీగ్. సీజన్ 2లో 10 దేశాలకు చెందిన 36 మంది భారతీయులు, 12 మంది అంతర్జాతీయ ఆర్చర్లతో కలిపి మొత్తం 48 మంది ఆర్చర్లు ఆరు ఫ్రాంచైజీల తరఫున 11 రోజుల పాటు పోటీ పడనున్నారు. ఈ సీజన్ అక్టోబర్ 8న హైదరాబాద్ లోని పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్‌లో ప్రారంభం కానున్న ఈ టోర్నమెంట్ కి ప్రిత్విరాజ్ యోధాస్‌కు నటులు రణదీప్ హుడా, లిన్ లైశ్రామ్ సహ-యజమానులుగా ఉండగా, ఎబిక్స్ గ్రూప్ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. సీజన్ ప్రారంభానికి ముందు ఎబిక్స్ గ్రూప్ ప్రతినిధులు గురువారం సాయంత్రం మీడియా ఇంటరాక్టివ్ సెషన్ లో మాట్లాడుతూ,ఈ ఆర్చరీ ప్రీమియర్ లీగ్ లో భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్చర్లకు అత్యున్నత స్థాయిలో పోటీ పడేందుకు ఒక బలమైన వేదికను సృష్టిస్తోంది. అదే సమయంలో ఈ క్రీడకు మరింత గుర్తింపును తీసుకువస్తోంది. ప్రిత్విరాజ్ యోధాస్‌కు టైటిల్ స్పాన్సర్‌గా, అనుభవజ్ఞులైన భారతీయ ప్రతిభతో పాటు ప్రపంచ స్థాయి అంతర్జాతీయ ఆర్చర్లను కలిగి ఉన్న జట్టుకు మద్దతు ఇవ్వడం మాకు సంతోషంగా ఉందని అన్నారు. సీజన్ 2 ఉత్కంఠభరితంగా సాగుతుందని, యోధాస్ జట్టు ఆశయం, దృఢ సంకల్పంతో ప్రాతినిధ్యం




వహించడాన్ని చూడాలని తాము ఎదురుచూస్తున్నాం అన్నారు. ప్రిత్విరాజ్ యోధాస్, సహ-యజమానులు రణదీప్ హుడా, లిన్ లైశ్రామ్ మాట్లాడుతూ, ఈ ఏడాది అత్యుత్తమ అంతర్జాతీయ ఆర్చర్లు కూడా ఈ టోర్నమెంట్లో పాల్గొంటున్నారని తెలుపుతూ, భారతీయ ఆర్చర్లతో మరింత బలమైన జట్టును రూపొందించామని అన్నారు. టైటిల్‌ను పూర్తిగా గెలుచుకోవడమే మా లక్ష్యం అని, అంతకంటే ముఖ్యంగా, ఎపిఎల్ యువ భారతీయులను, ముఖ్యంగా బాలికలను, ఆర్చరీని ఒక ప్రొఫెషనల్ కెరీర్‌గా ఎంచుకునేలా ప్రేరేపిస్తుండటం తమకు సంతోషంగా ఉందన్నారు. తమ దృష్టిలో, టైటిల్ గెలవడం ఎంత ముఖ్యమో, ఇది ఆటగాళ్లను ప్రోత్సహించడం కూడా అంతే ముఖ్యమైన విషయమని అన్నారు. సీజన్ 2లో ప్రపంచ ఆర్చరీలోని పలువురు ప్రముఖ క్రీడాకారులు పాల్గొనున్నారని తెలుపుతూ, భారత్‌కు చెందిన ప్రముఖ ఆర్చర్లు దీపికా కుమారి, అతను దాస్, బొమ్మదేవర ధీరజ్, జ్యోతి సురేఖ వెన్నం కూడా ఈ పోటీలో పాల్గొననున్నారని తెలియజేశారు. ఈ టోర్నమెంట్ అక్టోబర్ 8 నుంచి 18, 2026 వరకు కొనసాగనుంది. ప్రతిరోజూ సాయంత్రం 7:30 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో ఫ్లడ్‌లైట్ల వెలుగులో మ్యాచ్‌లు నిర్వహించనున్నారన్నా రు.. లీగ్ దశలో డబుల్ రౌండ్-రాబిన్ ఫార్మాట్‌ను అనుసరించనున్నారని, ప్రతి జట్టు పది మ్యాచ్‌లు ఆడనుందని, అగ్రస్థానంలో నిలిచే నాలుగు జట్లు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించగా, చివరిగా అక్టోబర్ 18న ఫైనల్ జరగనుందని తెలిపారు.

# ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత సులభతరం

**- వాట్సాప్ ద్వారా నేరుగా ఫిర్యాదులు చేసుకునే అవకాశం**

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రత్యేక వాట్సాప్ నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులు, వినతులను నేరుగా వాట్సాప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుక వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఇకపై ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా, ఇంటి నుంచే వాట్సాప్ ద్వారా తమ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు. హైదరాబాద్‌లోని జిల్లా ఇన్చార్జి మంత్రి పేషీలోనూ ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించడంతో పాటు, వాటి పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఇంచార్జ్ జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు పేషీ నం.8500689596, మంచిర్యాల కలెక్టరేట్ నం.9492123642 నంబర్ కు కాల్ చేయవద్దని, కేవలం వాట్సాప్ నంబర్ కు తమ ఫిర్యాదులను మెసేజ్ రూపంలో పంపవచ్చని, ఫిర్యాదులో సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు, సమస్య ఉన్న ప్రదేశం, చిరునామా, అవసరమైన ఆధారాలు, సంబంధిత ఫోటోలను జత చేయాలని, తద్వారా సమస్యను గుర్తించి, సంబంధిత శాఖకు ఫిర్యాదును పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సులభంగా అందించడంతో పాటు, వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపడమే ఈ ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పిల్లలకు నాణ్యమైన విద్యా అవకాశాలు కల్పించాలి

***ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రుల సమావేశంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్***



మెదక్ అక్టోబర్ 8, విజన్ ఆంధ్ర మెదక్: జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రుల సమావేశం మెదక్‌లోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అనేక రకాల సదుపాయాలను అందిస్తోందని తెలిపారు. క్యాంపుల ద్వారా అవసరమైన ఉపకరణాలను అందిస్తున్నామని, అలాగే ఎస్కార్ట్ అలవెన్స్, రీడర్ అలవెన్స్, ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ వంటి సహాయాలను అందిస్తున్నామని చెప్పారు. మెదక్ జిల్లాలోని 21 భవిత కేంద్రాల్లో 194 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. సాధారణ పాఠశాలకు వెళ్లలేని పిల్లలకు భవిత కేంద్రాల్లో అవసరమైన విద్యా సౌకర్యాలు కల్పిస్తున్నామని, IERPలు వారికి విద్యాబోధన చేస్తున్నారని పేర్కొన్నారు. భవిత కేంద్రానికి కూడా రాలేని పిల్లల కోసం హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ద్వారా IERPలు వారి ఇళ్లకు వెళ్లి విద్యాబోధన చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం 63 మంది పిల్లలకు ఈ విధంగా విద్య అందిస్తున్నట్లు చెప్పారు. భవిత కేంద్రాల్లో విద్యను అభ్యసించిన వారిలో ఇప్పటివరకు 46 మంది పిల్లలను తిరిగి సాధారణ పాఠశాలల్లోకి (మెయిన్‌స్ట్రీమింగ్) తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం జిల్లాలోని భవిత కేంద్రాల నిర్వహణకు గత సంవత్సరం ప్రభుత్వం రూ.1.06 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో జిల్లాలోని భవిత కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ఓర్పుతో వ్యవహరించడం, వారికి అవసరమైన సహకారం అందించడం, వారి ప్రతిభను గుర్తించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన బాధ్యతను వివరించడం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, AMO సుదర్శన్ మూర్తి , IERP & జమీా రాజు, ASO నవీన్, మురళీమోహన్, మెదక్ MEO శంకర్, జిల్లాలోని ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు, IERPలు , జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయా శాఖల ఆధ్వర్యంలో పుష్కరాల పనులన్నీ పకడ్బందీగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా,అక్టోబర్ 08,(విజన్ ఆంధ్ర); గోదావరి పుష్కరాల సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులన్నింటినీ పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానం ఈవో కార్యాలయంలో పుష్కరాల పనుల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బాసరలో జరుగుతున్న పనుల వివరాలను శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అధికారి తమ పరిధిలోని పనులను నిరంతరం పర్యవేక్షించాలని, గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు, పార్కింగ్ వంటి సౌకర్యాలన్నీ కల్పించాలని ఆదేశించారు. పుష్కరాల నిర్మాణ పనులకు సంబంధించి అటవీ శాఖ అనుమతులు ఏవైనా ఉంటే, వెంటనే ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం విశాలమైన పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అలాగే భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, హార్టికల్చర్ అధికారి రమణ, ఆలయ ఈవో అంజనా దేవి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిజిటల్ విద్యను బోధనలో భాగం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య**



మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు డిజిటల్ విద్యా విధానాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని, తరగతి గది బోధనలో సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కార్మల్ ఉన్నత పాఠశాల, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, శక్తి ఐటిఐ, నస్పూర్ మండలం శ్రీరాంపూర్ ప్రాంతంలో గల అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ లలో జిల్లాలోని భౌతిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ల కోసం "ది బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్" అంశంపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనకు కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ వనరులను బోధనలో సమర్థవంతంగా వినియోగించడం ద్వారా విద్యార్థులలో ఆసక్తి, అవగాహన, సృజనాత్మకత పెంపొందించవచ్చని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను వినియోగిస్తూ హైస్కూల్ విద్యను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక కార్యక్రమమైన ఖాన్ అకాడమీను ఉపాధ్యాయులు విస్తృతంగా వినియోగించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను కేవలం శిక్షణ కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, పాఠశాల స్థాయిలో నిరంతరం బోధనలో భాగం చేయాలని తెలిపారు. తద్వారా విద్యార్థులకు మెరుగైన అభ్యసన అవకాశాలు కల్పించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కో-ఆర్డినేటర్ జంబోజు సత్తయ్య, కోర్స్ ఇన్‌చార్జ్ రాజేశం, జిల్లా రిసోర్స్ పర్సన్స్ రాజన్న, అర్క కుమార్, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి

***2030 నాటికి టీబీ రహిత భారత్ సాధనే లక్ష్యం***

***జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్***



మెదక్ అక్టోబర్ 8, విజన్ ఆంధ్ర : క్షయ వ్యాధి నిర్మూలనకు అందరం సమిష్టిగా కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి అన్నారు. గురువారశీ సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ మాట్లాడుతూ ..2030 నాటికి దేశంలో టి.బి. (క్షయవ్యాధి)ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టి.బి. ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా వార్డు, మండల స్థాయిలో జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్ బృందాలను ఏర్పాటు చేసి, ప్రజలకు వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఇప్పటికే 13 టి.బి. ముక్త్ గ్రామ పంచాయతీలను గుర్తించడం జరిగిందని తెలిపారు. టి.బి. వ్యాధి బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే అంటువ్యాధి అని, దగ్గు, తుమ్ముల ద్వారా ఇతరులకు సోకే అవకాశం ఉంటుందని తెలిపారు. సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా షుగర్, బి.పి. ఉన్నవారు, పొగతాగే అలవాటు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామాలలో నిర్వహించే వైద్య శిబిరాల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేసి, అనుమానితులు పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 215 యాక్టివ్ టి.బి. కేసులు ఉన్నాయని, టి బి. రోగులకు ప్రతి నెలా వైద్య సిబ్బంది వారి ఇళ్లకు వెళ్లి మందులు అందించడంతో పాటు అవసరమైన వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా క్షయ వ్యాధి రోగులకు పోషకాహారం కోసం నిక్షయ్ పోషణ యోజన క్రింద నెలకు 1 వేయి రూపాయలు పోషణ భత్యం పూర్తి చికిత్స కాలం అందించడం జరుగుతుందని తెలిపారు. నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా క్షయ రోగులను దత్తత తీసుకుని వారికి అవసరమైన పోషకాహారాన్ని అందించాలని, క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. సాధారణంగా వైద్యుల సూచన మేరకు నిర్దేశిత కాలం పాటు మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని సూచించారు. టి.బి. రోగులను దూరం పెట్టకుండా వారికి మానసిక ధైర్యం కల్పించాలని, వ్యాధి నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలు, నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సిబ్బంది ఒక్కొక్కరు ఒక టి.బి. రోగిని దత్తత తీసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా టి.బి. ముక్త్ భారత్ అభియాన్ ద్వారా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో సర్పంచులు, పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు సమన్వయంతో పని చేసి టి.బి. నిర్మూలనకు కృషి చేయాలని, రోగులను దూరంగా ఉంచకుండా వారికి అవసరమైన సహకారం, మానసిక ధైర్యం అందించాలని సూచించారు. టి.బి. నిర్మూలనపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు మీడియా సహకారం తీసుకోవాలని తెలిపారు. టిబి నివారణ సంబంధించిన సమాచారం టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-6666 ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం టి.బి. ముక్త్ భారత్ అభియాన్‌ను విజయవంతం చేసి, టి.బి. నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్.సి.సి., మై భారత్ క్యాడెట్లు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తోడుగా మేమున్నాం!!

**- ఆడబిడ్డలకు పోలీస్ 'భరోసా'**

**- 12 -18 ఏళ్ల బాలికలపై ప్రత్యేక దృష్టి**

**- భద్రతకు షీ టీమ్స్ కవచం**




పెద్దపల్లి బ్యూరో చీఫ్, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర): ప్రతి ఇంటి మహాలక్ష్మి ధైర్యంగా అడుగు బయటపెట్టాలి. ఏ కంటా కన్నీటి చుక్క రాలకూడదు, ఏ నవ్వు ఆకతాయిల చేష్టల వల్ల మాయం కాకూడదు. ఈ దృఢ సంకల్పంతోనే రామగుండం పోలీస్ కమిషనరేట్ మహిళలు, ఆడపిల్లల రక్షణకు ఉక్కు కవచంలా మారుతోంది. గురువారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రసంగిస్తూ, ప్రతి మహిళా పోలీసులను చూస్తే రక్షకుడిలా భావించే వాతావరణం రావాలని ఆకాంక్షించారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాలు, మహిళా-బాలల రక్షణ విభాగాల పనితీరును సమీక్షించిన ఆయన, ఆవేదనతో పోలీస్ స్టేషన్ గడప తొక్కిన ఏ ఆడబిడ్డకూ నిరాశ ఎదురుకాకూడదని స్పష్టం చేశారు.

ఆకతాయిలపై ఉక్కుపాదం

***సోషల్ మీడియాలోనూ నిఘా***

వీధి మొగల్లో వేధించే ఆకతాయిలైనా, సోషల్ మీడియా తెర వెనుక దాక్కుని ఆడపిల్లల మనోభావాలతో ఆడుకునే సైబర్ క్రిమినల్స్ అయినా... ఎవరినీ ఉపేక్షించేది లేదని సీపీ హెచ్చరించారు. మహిళల భద్రతకు విఘాతం కలిగించే వారిపై నిరంతర నిఘా ఉంచాలి. ఫిర్యాదు అందిన వెంటనే సాంకేతిక, ప్రత్యక్ష ఆధారాలు సేకరించి కఠిన చర్యలు తీసుకోవాలి. బాధితుల గోప్యతను కాపాడుతూ, వారికి న్యాయం జరిగే వరకు అండగా నిలవాలి. పాఠశాలల స్థాయి నుంచే చైతన్యంలి 12 - 18 ఏళ్ల బాలికలపై ప్రత్యేక దృష్టి. ముఖ్యంగా పూలవంటి మనసున్న 12 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు గల బాలికలకు రక్షణ కవచంలా నిలవాలని కమిషనర్ పిలుపునిచ్చారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి: మంచి స్పర్శ - చెడు స్పర్శపై విడమరిచి చెప్పడం, నేటి డిజిటల్ యుగంలో పొంచి ఉన్న సైబర్ బెదిరింపులు, వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా ఎదుర్కొనే ధైర్యాన్ని నూరిపోయడం లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

బాధిత మహిళలు, చిన్నారులకు సాంత్వన చేకూర్చే క్రమంలో వైద్య, న్యాయ, కౌన్సెలింగ్, పునరావాస సేవలు సకాలంలో అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. "ఆడబిడ్డ బాధను అర్థం చేసుకోవడంలో ఏ అధికారి అయినా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవు" అని సీపీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ అనిల్, మహిళా పోలీస్ స్టేషన్ మరియు షీ టీమ్ అధికారులు పాల్గొన్నారు. సమాజంలో ప్రతి మహిళ భయం లేకుండా, గౌరవంగా జీవించే హక్కును కాపాడటమే రామగుండం పోలీసుల అసలైన కర్తవ్యమని మరోసారి నిరూపితమైంది.



# కరెంటు కష్టాలతో రైతుల ఆగ్రహం

**- కాంగ్రెస్ సర్కార్ పై మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, దశరథ్ నాయక్ ఫైర్**

**- ముద్విన్ గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు**

**- రైతులకు అండగా ఉంటామని భరోసా**





తెలంగాణ స్టేట్ బ్యూరో,అక్టోబర్ 08,విజన్ ఆంధ్ర: కల్వకుర్తి నియోజకవర్గంలో కరెంటు కోతలతో అన్నదాతలు అల్లాడిపోతున్నారు. ముద్విన్ గ్రామంలో చేతికొచ్చిన వరి పంటలు కరెంటు లేక ఎండిపోతుండడంతో రైతులు లబోదిబోమంటున్నారు. దీంతో కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్ ఛార్జ్, మాజీ శాసనసభ్యులు గుర్కా జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ లు కలిసి ముద్విన్ గ్రామంలో గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి ఎండిపోయిన పంటలను పరిశీలించారు.

***కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగిన జైపాల్ యాదవ్:***

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ - రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అప్రకటిత కరెంటు కోతలు, లో-వోల్టేజీ సమస్యలతో అన్నదాతల బతుకులు అంధకారంలోకి నెట్టబడుతున్నాయని మండిపడ్డారు. ఎన్నికల వేళ 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్ అంటూ దగా మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, నేడు కనీసం 7 గంటల నిరంతర సరఫరాను కూడా ఇవ్వలేక చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని దౌర్భాగ్య స్థితి నెలకొందని విమర్శించారు. కరెంటు కోతల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకూ ఎకరాకు రూ.25,000 చొప్పున తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన నిలబడి అసెంబ్లీ సాక్షిగానైనా, ప్రజా క్షేత్రంలోనైనా కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని హెచ్చరించారు.

***ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుంది - దశరథ్ నాయక్:***

జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ - కాంగ్రెస్ హయాంలో కరెంటు కష్టాలు మళ్లీ మొదలయ్యాయని, ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. ముఖ్యంగా గిరిజన తండాలు, దళిత, వెనుకబడిన వర్గాల రైతులు లో-వోల్టేజీ సమస్యలతో తీవ్రంగా నష్టపోతున్నారని, మోటర్లు మరియు ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోయి రైతన్నలు అప్పులపాలు అవుతున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. అన్నదాతలకు పూర్తి న్యాయం జరిగే వరకు కల్వకుర్తి గడ్డపై విశ్రమించకుండా పోరాటాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, డైరెక్టర్ వీరయ్య, సర్పంచ్ నీలావతి, లోకేష్ నాయక్, మాజీ సర్పంచులు యాదయ్య, నరసింహ గౌడ్, భాగ్యమ్మ, జంగయ్య, ఉపసర్పంచ్ బాలు నాయక్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, వినోద్, గోపాల్, రాజు, శీను, పర్వతాలు, వెంకటయ్య, జంగయ్య, సైదులు, మహేష్, వెంకటేష్, సత్తయ్య, హరి, నవీన్, పెంటయ్య, నారయ్య, కృష్ణయ్య, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులారా.. ఓటరుగా నమోదు చేసుకోండి

***ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ ఓటు హక్కును వినియోగించుకోండి***



కూకట్ పల్లి(విజన్ ఆంధ్ర) అక్టోబర్ 09: భరత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమంపై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి మరియు కమిటీ సభ్యులు సమావేశమై అర్హత కలిగిన పట్టభద్రులు తమ పేర్లను ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. కాలనీలో నివసిస్తున్న అర్హత కలిగిన ప్రతి డిగ్రీ పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటర్ జాబితాలో నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రత్నరావు, బిక్షపతి గౌడ్, మూర్తి, నాగేశ్వరరావు, బుచ్చిబాబు, వెంకటేశ్ యాదవ్, నరేష్, శీను, డేవిడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**- చెంచులక్ష్మి మ్యూజియం అభివృద్ధి పనులు పరిశీలన**

**- బుల్లెట్ ట్రైన్ స్టేషన్ ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదిత స్థల పరిశీలన**



అచ్చంపేట అక్టోబర్ 8 ((విజన్ ఆంధ్ర) : అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సుడిగాలి పర్యటన చేసి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ లో చెంచులక్ష్మి మ్యూజియం గురించి పనులను పరిశీలించారు అదేవిధంగా ప్రాణము బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో బుల్లెట్ ట్రైన్ స్టేషన్ ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదిత స్థల పరిశీలన చేయడం జరిగింది అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గంలోని సుత్తాపూర్ గ్రామంలో ప్రభుత్వం బాలుర గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ అచ్చంపేట సబ్ కలెక్టర్ తదితరులు పాఠశాలలో పరిశీలించి విద్యార్థుల పందుతున్న సౌకర్యాలు భోజనాలు నాణ్యత ఉపాధ్యాయుల బోధన తీరు విద్యార్థుల హాజరు తదితర అంశాలను వారు పరిశీలించారు మననూర్లో 20020 బై 33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెంచు సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా చెంచులక్ష్మి మ్యూజియం అభివృద్ధి పనులను నిర్వహించాలని వారు అన్నారు అభివృద్ధి పనులు ప్రదర్శన గ్యాలరీలు చెంచుల్ల జీవన విధానం సంస్కృతి సాంప్రదాయాలు కలలు ఆచార వ్యవహారాలకు సంబంధించి అంశాలను పరిశీలించి పనులు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా బుల్లెట్ ట్రైన్ స్టేషన్ నిర్మాణానికి బ్రాహ్మణపల్లి సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై అధికారులతో మాట్లాడడం జరిగింది కేంద్ర స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు ప్రతిపాదిత ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ భూమి లభ్యతకు రహదారి అనుసంధానం మౌలిక వసతులు కల్పనకు భూ రికార్డులు భూ రికార్డులు సర్వే వివరాలు స్థల సరిహద్దులను సమంతా అధికారులు సమగ్ర పరిశీలించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఎమ్మెల్యే ఆదేశించారు సిద్దాపూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసే తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# 'పోరెడ్డి మృదుల'రచించిన "ఊట", "సాహితీ పగడాలు" పుస్తకాల ఆవిష్కరణ








హైదరాబాద్ అక్టోబర్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో, తెలుగు భాషా చైతన్య సమితి సౌజన్యంతో ప్రముఖ రచయిత్రి, అధ్యాపకురాలు 'పోరెడ్డి మృదుల' రచించిన "ఊట" హృదంతరంగం కవితా సంపుటి, "సాహితీ పగడాలు" పరిశోధనా వ్యాసాలు, నూతన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం ప్రముఖులు, సాహితీ వేత్తలు, సాహితీ ప్రియుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య, నేత్రపర్వంగా, ఘనంగా జరిగింది. రవీంద్రభారతి, కాన్ఫరెన్స్ హాల్, హైదరాబాద్ వేదికలో మంగళవారం సాయంత్రం ముఖ్య అతిథులు సాహిత్యంలో అపార అనుభవం ఉన్న, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు, ఏనుగు నరసింహారెడ్డి, పూర్వ తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్, నందిని సిద్ధారెడ్డి చేతుల మీదుగా, ప్రత్యేక అతిథులు రచయిత నాలేశ్వరం శంకరం, దామోదర్, కృష్ణమూర్తి ఇతర సాహితీవేత్తల సమక్షంలో పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా రచయిత్రి పోరెడ్డి మృదుల మాట్లాడుతూ, విభిన్న సామాజిక అంశాలతో కూడిన కవితా సంపుటి "ఊట" పుస్తకాన్ని అలాగే, పరిశోధనా వ్యాసాల సంపుటి పుస్తకం "సాహితీ పగడాలు" ముఖ్య అతిథులు, సాహితీ పరిశోధకుల చేతుల మీదుగా ఆవిష్కరింప జేసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని, సంతోషాన్ని కలిగించాయని తెలిపారు. తన భర్త సిరికొండ సైదులు ప్రోత్సాహంతో కుటుంబ సభ్యుల సహకారంతో తాను ఇప్పటివరకు మూడు పుస్తకాలను రాశానని తెలిపారు. ఈ రోజు ఆవిష్కరించుకున్న 'ఊట', కవితా సంపుటి పుస్తకం తాను రచించిన నాలుగవ పుస్తకామని, అలాగే 'సాహితీ పగడాలు' వ్యాస సంపుటి తన ఐదవ పుస్తకమని పోరెడ్డి మృదుల తెలిపారు. ఈ ఆవిష్కరణల కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సాహిత్య అభిమానులు, ప్రేక్షకులు, స్నేహితులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కస్తూర్బా బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్, అక్టోబర్ 08 :( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, వంట గది, స్టోర్ రూమ్, తరగతి గదులను పరిశీలించారు. పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులు విష కీటకాల బారినపడితే ఎవరు బాధ్యులని నిలదీశారు. వెంటనే పరిసరాలను శుభ్రం చేయించాలని, దోమలు వృద్ధి చెందకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది, విద్యార్థినుల హాజరును ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో అమలు చేస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. పలువురు సిబ్బంది అటెండెన్స్ నమోదు వివరాలలో తేడాలు ఉన్నట్లు గమనించిన కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. హాజరులో లోపాలు ఉంటే జీతాలు నిలిపివేస్తామని హెచ్చరించారు. టాయిలెట్లు, ఫ్లోరింగ్ తదితర నిర్మాణాల పనులు ఎందుకు ప్రారంభం కావడం లేదని సంబంధిత ఇంజినీరింగ్ విభాగం అధికారులను ప్రశ్నించారు. కస్తూర్బా విద్యాలయాలలో మౌలిక సదుపాయాల కల్పన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, తక్షణమే పనులు చేపట్టి నాణ్యతతో జరిగేలా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనం మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. నాసిరకం బియ్యం, సరుకులు కేటాయిస్తే వెంటనే మండల అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. ఆర్.ఓ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, మరమ్మత్తులు చేయించాలని, వీలుపడని పక్షంలో కొత్త ప్లాంట్ కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. పాఠశాల ఆవరణ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, తాను వారం పది రోజుల తర్వాత మళ్లీ పాఠశాలను సందర్శిస్తానని, ఆలోగా అన్ని లోటుపాట్లను చక్కదిద్దుకోవాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లను క్రమం తప్పకుండా సందర్శిస్తూ నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించాలని మండల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ ఆరిఫ్ అహ్మద్, ఎంఈఓ రమేష్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ షేక్ పర్వీన్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారిగా నూణావత్ శంకర్ నాయక్ నియామకం

**- ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ హర్షం**



లింగాపూర్ అక్టోబర్ 8(విజన్ ఆంధ్ర )తెలంగాణ రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారిగా నూణావత్ శంకర్ నాయక్ నియమితులైన సందర్భంగా అల్ ఇండియా బంజారా సేవా సంఘ,కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ.. నూణావత్ శంకర్ నాయక్ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలంలోని పిక్ల తాండకు చెందినవారని తెలిపారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లా మారుమూల ప్రాంతం నుంచి ఉన్నత విద్యను అభ్యసించి, రాష్ట్ర సచివాలయంలో వివిధ కీలక శాఖల్లో బాధ్యతలు నిర్వహిస్తూ తన ప్రతిభను చాటుకున్న సమర్థవంతమైన, నిజాయితీగల అధికారిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ముఖ్యంగా హోం, నీటిపారుదల, రోడ్లు--భవనాలు, పంచాయతీరాజ్ తదితర శాఖల్లో సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ పరిపాలనా రంగంలో విశేష అనుభవాన్ని సంపాదించారని తెలిపారు. ప్రభుత్వ సేవలో అప్పగించిన వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి తన ప్రతిభను నిరూపించుకున్న శంకర్ నాయక్‌కు రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారిగా కీలక బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన పిక్ల తాండ నుంచి ఎదిగి రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం ఆయన స్వగ్రామ ప్రజలకు మాత్రమే కాకుండా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజలకు, యావత్ గిరిజన సమాజానికి గర్వకారణమని రాథోడ్ రవీందర్ అన్నారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో శంకర్ నాయక్ తన సుదీర్ఘ పరిపాలనా అనుభవాన్ని వినియోగించి మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తారనే విశ్వాసం ఉందన్నారు. గిరిజన, మారుమూల ప్రాంతాల ప్రజల సమస్యలపై అవగాహన కలిగి ఉండటం ఆయనకు అదనపు బలమని పేర్కొన్నారు. నూణావత్ శంకర్ నాయక్‌కు లభించిన ఈ ఉన్నత బాధ్యత బంజారా, గిరిజన సమాజానికి గర్వకారణమని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలందించాలని రాథోడ్ రవీందర్ ఆకాంక్షించారు.అదనపు రాష్ట్ర ఎన్నికల అధికారిగా నూతన బాధ్యతలు స్వీకరిస్తున్న నూణావత్ శంకర్ నాయక్‌కు మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.









## బాచుపల్లిలో 'సౌత్ ఇండియా షాపింగ్ మాల్'

# నూతన షోరూం శుభారంభం

హైదరాబాద్ అక్టోబర్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : ప్రముఖ వస్త్ర ప్రపంచం "సౌత్ ఇండియా షాపింగ్ మాల్ " తమ 40 వ నూతన షోరూం ను నగరంలోని బాచుపల్లి, మియాపూర్ రోడ్డు అమీన్పూర్ లో శుభారంభం చేసింది. ఈ నూతన స్టోర్ లో దసరా, దీపావళి ప్రత్యేక కలెక్షన్స్ లో భాగంగా కుటుంబంలో అన్ని తరాల వారి అభిరుచులను ప్రతిబింబించే సంప్రదాయ చీరలు, పండగ అలంకరణ దుస్తులు, సరికొత్త డిజైన్స్ వంటి వైవిధ్యభరిత ఉత్పత్తులను సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నిర్వాహకులు ఒకేచోట విక్రయానికి అందుబాటులో ఉంచారు. గురువారంనాడు ప్రముఖ నటి 'కుమారి వైష్ణవి చైతన్య' ఈ సరికొత్త స్టోర్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా జ్యోతిని వెలిగించి, రిబ్బన్ కత్తిరించి శుభారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, బాచుపల్లిలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ను తాను శుభారంభం చెయ్యడం తనకెంతో ఆనందాన్ని అందించిందని తెలిపారు. ముఖ్యంగా దసరా, దీపావళి పండుగల సందర్భంగా కుటుంబసభ్యుల అభిరుచులను ప్రతిబింబించే వైవిధ్యభరిత వస్త్రాలు ఈ సరికొత్త స్టోర్ లో అందుబాటులో ఉండటం విశేషమని ఆమె అన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఛైర్పర్సన్ అండ్ హోల్-టైం డైరెక్టర్, పొట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విశ్వనగరంగా విస్తరిస్తున్న హైదరాబాద్ లోని బాచుపల్లి ప్రాంతంలో 40వ స్టోరు ప్రారంభించడం తమకు ఎంతో ఆనందంగా, గర్వకారణంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో షాపింగ్ ప్రియుల కుటుంబాల సమాఖ్య పెద్ద ఎత్తున ఉండటం, వారి పర్వదిన అవసరాలకు, వివాహ వేడుకలకు సరితూగే వస్త్రాలను తాము అందజేయడం సంతోషదాయకమని అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ శీర్ణ రాజమౌళి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "దసరా, దీపావళి పర్వదినాలకు, వివాహ వేడుకలకు, కుటుంబ సభ్యుల అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వారి అభిరుచులకు అనువైన వస్త్ర ఉత్పత్తులను హాయిగొలిపేలా, అత్యంత సౌకర్యంతో అందజేయడమే తమ లక్ష్యమని అన్నారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ హోల్-టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు స్పందిస్తూ, సంప్రదాయాన్ని ప్రతిబింబించే పట్టుచీరెలు, పండగ చీరెలు, క్యాజువల్ వేర్ కుటుంబంలోని అన్నితరాల వారినీ మెప్పించే వెరైటీలు తమ సరికొత్త స్టోర్లో ఉన్నాయన్నారు. పవిత్ర దసరా, దీపావళి పర్వదినాలు, అదేవిధంగా వివాహాది శుభకార్యాల సందర్భంగా పూర్తి కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బాచుపల్లి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 40వ స్టోర్ లో మహిళల కోసం, పురుషుల కోసం, చిన్నారుల కోసం ప్రత్యేక కలెక్షన్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. దసరా, దీపావళి పండుగల సందర్భంగా ఆహ్లాదకరమైన షాపింగ్ అనుభూతిని బాచుపల్లిలో సౌత్ ఇండియా షాపింగ్మాల్ 40వ స్టోర్ లో కలుగుతుందని ఈ సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్యం తెలియజేశారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి

**- 2030 నాటికి టీబీ రహిత భారత్ సాధనే లక్ష్యం**

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) క్షయ వ్యాధి నిర్మూలనకు అందరం సమిష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి-జిల్లా పంచాయతీ అధికారి కిషన్, ఎన్.సి.సి. కమాండెంట్లు లతో కలిసి టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2030 నాటికి దేశంలో టి.బి. (క్షయవ్యాధి)ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టి.బి. ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా వార్డు, మండల స్థాయిలో జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్ బృందాలను ఏర్పాటు చేసి, ప్రజలకు వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే 15 టి.బి. ముక్త్ గ్రామ పంచాయతీలను గుర్తించడం జరిగిందని తెలిపారు. టి.బి. వ్యాధి బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే అంటువ్యాధి అని, దగ్గు, తుమ్ముల ద్వారా ఇతరులకు సోకే అవకాశం ఉంటుందని తెలిపారు. సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా షుగర్, బి.పి. ఉన్నవారు, పొగతాగే అలవాటు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామాలలో నిర్వహించే వైద్య శిబిరాల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేసి, అనుమానితులు పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 265 యాక్టివ్ టి.బి. కేసులు ఉన్నాయని, టి బి. రోగులకు ప్రతి నెలా వైద్య సిబ్బంది వారి ఇళ్లకు వెళ్లి మందులు అందించడంతో పాటు అవసరమైన వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా క్షయ వ్యాధి రోగులకు పోషకాహారం కోసం నిక్షయ్ పోషణ యోజన క్రింద నెలకు 1 వేయి రూపాయలు పోషణ భత్యం పూర్తి చికిత్స కాలం అందించడం జరుగుతుందని తెలిపారు. నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా క్షయ రోగులను దత్తత తీసుకుని వారికి అవసరమైన పోషకాహారాన్ని అందించాలని, క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. సాధారణంగా వైద్యుల సూచన మేరకు నిర్దేశిత కాలం పాటు మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని సూచించారు. టి.బి. రోగులను దూరం పెట్టకుండా వారికి మానసిక ధైర్యం కల్పించాలని, వ్యాధి నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలు, నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సిబ్బంది ఒక్కొక్కరు ఒక టి.బి. రోగిని దత్తత తీసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా టి.బి. ముక్త్ భారత్ అభియాన్ ద్వారా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో సర్పంచులు, పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు సమన్వయంతో పని చేసి టి.బి. నిర్మూలనకు కృషి చేయాలని, రోగులను దూరంగా ఉంచకుండా వారికి అవసరమైన సహకారం, మానసిక ధైర్యం అందించాలని సూచించారు. టి.బి. నిర్మూలనపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు మీడియా సహకారం తీసుకోవాలని తెలిపారు. టిబి నివారణ సంబంధించిన సమాచారం టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-6666 ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం టి.బి. ముక్త్ భారత్ అభియాన్‌ను విజయవంతం చేసి, టి.బి. నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. టి.బి. నిర్మూలనకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్.సి.సి., మై భారత్ క్యాడెట్లు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమంలో భాగంగా సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద




మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మండల తహసీల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సి.ఎం. బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు చదువుపై మరింత శ్రద్ధ చూపేలా ప్రోత్సహించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. మందమర్రి మోడల్ స్కూల్ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక కావడం సంతోషకరమని, తాను ఎం.పి.గా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి మందమర్రిలో మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేయించానని తెలిపారు. విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రత, క్రమశిక్షణతో చదువుకుంటే ఎంచుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవాటు చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలిచేందుకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో వసతి సదుపాయంతో కూడిన 2 వేల 500 విద్యార్థులకు సోమన్‌పల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వచ్చే ఏడాదిలో ఈ పాఠశాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వంలో విద్య, వైద్య రంగాలలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి, వాటిని దశల వారీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతికి, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి

**- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే పకడ్బందీ ప్రణాళిక**

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




నిర్మల్ జిల్లా,అక్టోబర్ 08,(విజన్ ఆంధ్ర); ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచి, విద్యా ప్రమాణాలను మరింత పెంచేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందించాలని సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం విద్యాశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో ప్రగతి సాధించేలా బోధన కొనసాగించాలని, విద్యార్థుల అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని అన్నారు. క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి, విద్యార్థులు ఏయే అంశాల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి, ఆయా అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల్లో పాఠ్యాంశాలపై ఆసక్తి పెరిగేలా వినూత్న బోధనా పద్ధతులను అనుసరించాలని కలెక్టర్ తెలిపారు. కేవలం సిలబస్ పూర్తి చేయడానికే పరిమితం కాకుండా, విద్యార్థులు పాఠ్యాంశాలను పూర్తిగా అర్థం చేసుకునేలా బోధన సాగాలని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తరచూ పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను గుర్తించి, వారి తల్లిదండ్రులు, పోషకులతో మాట్లాడి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. బోర్డు పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికతో సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలపై విద్యార్థుల్లో భయం, ఆందోళన లేకుండా ఉపాధ్యాయులు వారికి ధైర్యం కల్పించాలని అన్నారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, అవసరమైన ప్రత్యేక తరగతులు నిర్వహించి, మెరుగైన ఫలితాలు సాధించేలా నిరంతరం మార్గనిర్దేశం చేయాలని సూచించారు. విద్యాబోధనతో పాటు పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణం ఉండేలా చూడాలని తెలిపారు. సమావేశంలో పాఠశాలల్లో విద్యాబోధన, విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యం, వెనుకబడిన విద్యార్థుల కోసం చేపడుతున్న ప్రత్యేక బోధన, బోర్డు పరీక్షల సన్నద్ధత తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ ప్రారంభం

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా,అక్టోబర్ 08,(విజన్ ఆంధ్ర); నిర్మల్ జిల్లా ప్రజల సమస్యలను సులభంగా, వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులు, వినతుల కోసం ప్రతిసారీ కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఇంటి వద్ద నుంచే తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా ఈ డిజిటల్ వేదికను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు తమ ఫిర్యాదులను వాట్సాప్ నంబర్ 8317557897కు మెసేజ్ రూపంలో పంపవచ్చని తెలిపారు. ఫిర్యాదుతో పాటు సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు, సమస్య ఉన్న ప్రదేశం, చిరునామా, అవసరమైన ఆధారాలు, ఫోటోలు పంపించాలని సూచించారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును ప్రత్యేక బృందం నమోదు చేసి, వెంటనే సంబంధిత శాఖాధికారులకు పంపిస్తుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్ణీత కాలపరిమితిలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఈ వాట్సాప్ గ్రీవెన్స్ సెల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఫిర్యాదులను మాత్రమే ఈ నంబర్‌కు పంపించాలని, అనవసరమైన లేదా తప్పుడు సందేశాలను పంపవద్దని సూచించారు. 8317557897 నంబర్‌ను కేవలం వాట్సాప్ సేవల కోసం మాత్రమే వినియోగించాలని, ఈ నంబర్‌కు ఫోన్ కాల్స్ చేయరాదని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కంటి ఆరోగ్యంపై అవగాహన



జవహర్ నగర్, అక్టోబర్ 8,(విజన్ ఆంధ్ర): వరల్డ్ సైట్ డే సందర్భంగా మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి ప్రతినిధుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో గురువారం కంటి ఆరోగ్యంపై అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో " ఐ ప్లేడ్జి టు ప్రొటెక్ట్ మై విజన్" అనే స్లోగన్ తో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లా డుతూ,.సర్వేంద్రి యానాం నయనం ప్రధానమని, కంటి ఆరోగ్యమే, మానవుని ముఖ్య కర్తవ్యమన్నా. సకల జలచర రాశులలో కంటి ఆరోగ్యమే ప్రధానమని కండ్లు ఆరోగ్యంగా ఉంటేనే శరీరంలోని ఇతర అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. శరీరంలోని సున్నితమైన పంచంద్రియాలలో ఒకటైన కండ్లు ఆరోగ్యంగా ఉంచుకుంటూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మ్యాక్సీ విజన్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# పాత స్థలంలో పశు వైద్యశాలను నూతన భవనం నిర్మించాలి

**- పశువైద్యశాల తరలింపుపై పశుపోషకుల ఆందోళన**





భూపాలపల్లి జిల్లా 08 అక్టోబర్ (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి: గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి చుట్టు ప్రక్కల గ్రామ పశుపోషకులకు సేవలందిస్తున్న పశు వైద్యశాల పూర్తిగా శిథిలం కావడంతో వేరే చోటికి తరలించడంపై స్థానికుల్లో అసహనం వ్యక్తమవుతోంది. భూపాలపల్లి జంగేడు వెళ్లే ప్రధాన రోడ్డు ప్రక్కన ఉండడం టాటా ఏసీ మరియు రెండేళ్ల బండ్లు తీసుకొచ్చి వైద్యం చేయించుకొని వెళ్లిపోవడం జరుగుతుంది. రోడ్డు ప్రక్కన ఉండడంతో రవాణాకు సులభతరంగా ఉన్నది. పశువైద్యశాల వల్ల పశువులకు చికిత్స, టీకాలు తదితర సేవలు సులభంగా అందుతున్నాయని పశుపోషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్న రైతులు, ఇప్పుడు ఉన్న పశు వైద్య చాలా సరియైన అడ్రస్ తెలవక పశుపోషకులు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామానికి అందుబాటులో ఉన్న పాత పశువైద్యశాలను పూర్తిగా తొలగించి నూతన భవనమును నిర్మించి యథాతథంగా కొనసాగించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు కలెక్టర్ రాహుల్ శర్మని ప్రజలు కోరారు. అధికారులు డాక్టర్ను ఏర్పాటు చేశారు కానీ ఆసుపత్రి సరిగా లేకపోవడంతో మరింత బాధ కలిగిస్తుందని అన్నారు.

# గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే,దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.

**- ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి.**



గట్టు అక్టోబర్ 08.(విజన్ ఆంధ్ర) : ఈరోజు గట్టు మండలం పరిధిలో గొర్లఖాన్దొడ్డి గ్రామంలో, 20 లక్షల వ్యయంతో నూతన మహిళా సమైక్య బిల్డింగ్ (భవనం ) మరియు డ్రైనేజీ నిర్మాణానికి,ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ .... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, మహిళలకు పెద్దపీటవేస్తూ మహిళలకు మహిళ సమైక్య ఏర్పాటు చేసుకొని మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్క మహిళ మహిళా సమైక్యాలు సభ్యురాలుగా ఉండాలి. మహిళాలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం వడ్డీ లేకుండా మహిళలకు రుణాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మహిళలు మహిళా సంఘాలలో సభ్యురాలుగా ఉండి ఆర్థికంగా బలోపితం కావాలని ప్రభుత్వం ఇచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా సమాఖ్య భవనంలో మహిళలు సమావేశాలు నిర్వహించుకోవాలి అని తెలపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే గ్రామం నియోజకవర్గ, జిల్లా రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రస్తుతం ఎల్ నీనో ప్రభావం ప్రపంచం మొత్తం,నీటి సమస్య ఉంది కాబట్టి రైతులు తక్కువ నీటిని ఉపయోగించి పంటలను వేసుకోవాలి పంటలను వేయరాదని సూచించారు. అదేవిధంగా రైతులు నీటిని వృధా చేయరాదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటిలో అర్హులైన లబ్ధిదారులకు కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లులు వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచ్ శేఖమ్మ, ఎంపీడీవో డిపిఓ, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా కరాటే మాస్టర్ కే. మహేష్‌కు ప్రశంస పత్రం అందజేత



కొత్తకోట అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర) : కొత్తకోట కరాటే క్రీడలో విశేష ప్రతిభ కనబరిచిన కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ కే.మహేష్‌ను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా కే.మహేష్ 'సీనియర్ బ్లాక్ బెల్ట్ 6వ డిగ్రీ' సర్టిఫికెట్‌తో పాటు 'రెఫరీ ఎ--గ్రేడ్ సర్టిఫికెట్‌ను అందుకున్నారు. క్రీడల్లో మరెన్నో విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గాడ్స్ ఆన్ వారియర్స్ షోటో ఖాన్ కరాటే అకాడమీలో సీనియర్ కోచ్‌గా సేవలు అందిస్తున్న కే.మహేష్, ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జీగా వ్యవహరిస్తున్నట్టు క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు.. కరాటే రంగంలో మాస్టర్ మహేష్ సాధించిన విజయాలపై అకాడమీ క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ హర్షం వ్యక్తం చేశారు.

# బతుక్కమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలి - ఆనంద్ రావు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 09: తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదయాయలను అద్దం పట్టేలా బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించాలని కూకట్ పల్లి శ్రీ సీతారమచంద్ర స్వామి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్ట్ సీనియర్ నేత మొలుగు ఆనంద్ రావు తెలిపారు. గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భగవంతుణ్ణి పూజించే పువ్వులను సమకూర్చి బతుకమ్మగా పేర్చి ఆటపాటలతో నవరాత్రులు పూజించడం ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మాత్రమే సొంతమని ఆనంద్ రావు తెలియజేశారు. శనివారం అమావాస్య నుంచి రాష్ట్రంలో బతుకమ్మ సంబరాలు ప్రారంభమవుతాయని అంతకు ఒక రోజు ముందు శుక్రవారం కూకట్ పల్లి ప్రాంతంలో బతుకమ్మ సంబరాలు అంగరంగవైభవంగా ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుందని ఆనంద్ రావు తెలిపారు. మహిళలందరు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలంటూ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'విజన్ ఆంధ్ర' ఎఫెక్ట్

# కదిలిన సరోజినీ బాస్!!

- ఇన్ పేషెంట్ వార్డుల్లో తనిఖీలు
- కిందిస్థాయి సిబ్బందికి సూపరింటెండెంట్ స్ట్రాంగ్ వార్నింగ్
- డబ్బులు అడిగితే ఉద్యోగాలు ఊడతాయి
- సూపరింటెండెంట్ డా. సాంబశివ రెడ్డి హెచ్చరిక
- రోగులకు కంటిచూపు భరోసాయే లక్ష్యం
- ఆర్ఎంఓ డా. ఇబ్రహీంతో కలిసి ఆసుపత్రిలో ప్రత్యేక సమీక్ష





హైదరాబాద్, ( ఇన్వెస్టిగేషన్ డెస్క్ ), అక్టోబర్ 8: రాజధాని నడి ఒడ్డున ఉన్న సర్కారు దవాఖానాలో పేద రోగుల కన్నీటి వ్యథలు, కిందిస్థాయి సిబ్బంది సాగిస్తున్న వసూళ్ల దందాపై 'విజన్ ఆంధ్ర' ప్రచురించిన సంచలన పరిశోధనాత్మక కథనం ఉన్నతాధికారుల గుండెల్లో గుబులు రేపింది. కంటి వెలుగు కోసం ఆశగా అడుగుపెట్టే అభాగ్యులను అడుగడుగునా దోచుకుంటున్న తీరును కళ్లకు కట్టిన నేపథ్యంలో సరోజినీ దేవి కంటి ఆసుపత్రి యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గురువారం నాడు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాంబశివ రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ ఇబ్రహీంతో కలిసి వార్డుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో



పాటు సిబ్బందితో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు.

### పేషెంట్లను పీడిస్తే సహించేది లేదు: సూపరింటెండెంట్ గర్జన

వార్డు బాయ్స్, ఆయాలు, సెక్యూరిటీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడిన సూపరింటెండెంట్ డా. సాంబశివ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్కారు ఉచిత వైద్యం పేదవాడి హక్కు అని, బెడ్‌షీట్లు మార్చాలన్నా, స్ట్రెచర్‌పై రోగులను తరలించాలన్నా రూపాయి ఆశించినట్లు తెలిస్తే ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు.

### నోటీసులు లేవు... నేరుగా వేటే

రోగుల నుంచి డబ్బులు డిమాండ్ చేసినట్లు రుజువైతే సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైద్య పరీక్షలు సిబ్బంది చేయొద్దులి నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది చేయాల్సిన బీపీ, షుగర్ పరీక్షల జోలికి వార్డ్ బాయ్స్ వెళ్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

### మానవత్వంతో మెలగాలి

చూపులేని నిస్సహాయులకు సేవ చేయడమే బాధ్యతగా భావించాలని, దురుసు ప్రవర్తనను ఎంతమాత్రం సహించబోమని ఆదేశించారు.

### రోజూ 800 ఓపీలు... 80 ఆపరేషన్లతో పేదలకు భరోసా

ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. సాంబశివ రెడ్డి మాట్లాడుతూ... "సరోజినీ దేవి ఆసుపత్రికి నిత్యం సుమారు 800 మంది పేద రోగులు ఓపీ సేవల కోసం వస్తున్నారు. ప్రతిరోజూ దాదాపు 80 మందికి పైగా నిరుపేదలకు అత్యున్నత ప్రమాణాలతో విజయవంతంగా కంటి శస్త్రచికిత్సలు చేస్తూ వెలుగులు పంచుతున్నాం. తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు నాణ్యమైన కంటి వైద్యం అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. ఆసుపత్రిలో మరిన్ని ఆధునిక వైద్య సేవలు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇలాంటి గొప్ప వ్యవస్థలో కొందరు సిబ్బంది చేసే పొరపాట్ల వల్ల ప్రభుత్వ ఆసుపత్రి గౌరవానికి భంగం కలగనివ్వం. ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కంటి చూపు భరోసా కల్పించడమే మా అంతిమ లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు.

### ఇన్-పేషెంట్లకు మెరుగైన వసతులు... పౌష్టికాహారంతో నాణ్యమైన డైట్!

ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు చేయించుకుని కోలుకుంటున్న ఇన్-పేషెంట్లకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు సమకూరుస్తూ, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ సాంబశివ రెడ్డి స్పష్టం చేశారు. చికిత్స పొందుతున్న ప్రతి రోగి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్యుల సూచనల మేరకు సమతుల్యమైన, పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని (డైట్) రోజూ క్రమం తప్పకుండా అందిస్తున్నామని ఆయన తెలిపారు. వార్డుల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, తాగునీరు, ఫ్యాన్లు, బెడ్ల నిర్వహణ నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. రోగులు త్వరగా కోలుకోవడానికి కేవలం మందులే కాకుండా నాణ్యమైన ఆహారం, ఆహ్లాదకరమైన వాతావరణం ఎంతో కీలకమని, ఆ దిశగా సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆహార పంపిణీలో ఎక్కడా రాజీ పడకుండా మెనూ ప్రకారం మెరుగైన పోషకాలు అందేలా ప్రత్యేక బృందాలు తనిఖీలు చేస్తున్నాయని పేర్కొన్నారు. నిరుపేద రోగులకు కార్పొరేట్ తరహాలో సేవలు అందించడమే తమ ప్రథమ కర్తవ్యమని వెల్లడించారు. రోగులకు అందించే ఆహారంలోగానీ, వార్డుల్లో వసతుల్లోగానీ ఎలాంటి లోటుపాట్లు కనిపించినా తక్షణమే అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. పేదలకు ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు కంటిచూపు భరోసా కల్పించడమే తమ లక్ష్యమని వివరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎంఓ డాక్టర్ ఇబ్రహీం వార్డుల్లో పర్యవేక్షణను మరింత ముమ్మరం చేస్తామని, ఎక్కడైనా సమస్యలు ఉంటే నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని రోగులకు విజ్ఞప్తి చేశారు. 'విజన్ ఆంధ్ర' కథనంతో అధికారులు స్వయంగా రంగంలోకి దిగి క్లాస్ పీకడంతో ఆసుపత్రి ఆవరణలో సిబ్బంది వసూళ్లకు కళ్లెం పడినట్లయింది. పేద రోగుల పక్షాన నిలిచి సమస్యను పరిష్కార దిశగా నడిపించిన 'విజన్ ఆంధ్ర' కథనంపై బాధితులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**- గడ్డం సంతోష్ రాజ్**
**స్పెషల్ కరస్పాండెంట్ విజన్ ఆంధ్ర**

# ప్రాజెక్టు కోసం ఊరును వదిలారు..!

- నేడు భూమి కోసం పోరాటం.!
- శ్రీరాంసాగర్ ముంపు గ్రామాల నిర్వాసితుల ఆవేదన
- పునరావాసం కింద కేటాయించిన భూమిపై వివాదం..
- సర్వే చేసి హక్కులు కల్పించాలని డిమాండ్





మెట్‌పల్లి డివిజన్, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) : శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం సొంత ఊరు, ఇళ్లు, భూములను త్యాగం చేసి పునరావాస గ్రామాలకు తరలివచ్చిన నిర్వాసితుల సమస్య నాలుగు దశాబ్దాలు దాటినా పరిష్కారం కాలేదు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన తమకు పునరావాసం కింద కేటాయించిన వ్యవసాయ భూములే నేడు వివాదంలో చిక్కుకోవడంతో నిర్వాసితులు తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ముంపునకు గురైన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం సంఘెం, శ్రీరాంపూర్ గ్రామాల ప్రజలకు పునరావాసం కింద సుమారు 1,885 ఎకరాల వ్యవసాయ భూమి కేటాయించినట్లు నిర్వాసితులు చెబుతున్నారు. ఒక్కో కుటుంబానికి ఐదు ఎకరాల చొప్పున భూమి కేటాయించినట్లు వారు పేర్కొంటున్నారు.

### సాగుకు అనుకూలంగా లేక.. ఇతర ప్రాంతాలకు వలస

కేటాయించిన భూములు అప్పట్లో సాగుకు పూర్తిస్థాయిలో అనుకూలంగా లేకపోవడంతో అనేక కుటుంబాలు అక్కడ స్థిరపడలేకపోయాయని నిర్వాసితులు తెలిపారు. దీంతో తమ బంధువుల గ్రామాల్లో సుమారు 63 గ్రామాల్లో కుటుంబాలు నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నాయని చెప్పారు. అయితే తాము నివసించే ప్రాంతాలు మారిపోయినా, తమకు కేటాయించిన వ్యవసాయ భూములు మాత్రం అక్కడే ఉన్నాయని నిర్వాసితులు చెబుతున్నారు. ఇదే సమయంలో సమీపంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన కొందరు ఆ భూములను తమ ఆధీనంలోకి తీసుకుని వన సంరక్షణ సమితి పేరుతో ఇట్టి భూమిని ఎవరు కొనరాదు, అమ్మరాదు అంటూ బోర్డులు ఏర్పాటు చేయడం గమనార్హం. ఏళ్లుగా తమ భూముల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాలేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



### భూమి ఎవరిది?.. సర్వే చేస్తేనే స్పష్టత

తమకు కేటాయించిన భూములపై వివాదం నెలకొనడంతో ప్రభుత్వ రికార్డులు, పాత పట్టాలు, కేటాయింపు వివరాలు, సర్వే నంబర్ల ఆధారంగా పూర్తిస్థాయి సర్వే నిర్వహించాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. భూములపై హక్కులు ఎవరివో స్పష్టంగా నిర్ధారించి, హద్దులు ఏర్పాటు చేసి అర్హులైన పునరావాస గ్రామాల నిర్వాసితులకు భూములను అప్పగించాలని కోరుతున్నారు. తమ భూములు అటవీ శాఖకు చెందినవి కావని సంబంధిత అధికారులు స్పష్టం చేసినప్పటికీ, ఓబులాపూర్ గ్రామస్తులు తమ వాదనకు కట్టుబడి ఉన్నారని నిర్వాసితులు చెబుతున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య భూ వివాదం కొనసాగుతున్నట్లు వారు పేర్కొంటున్నారు.

### హైకోర్టు తీర్పు ఉన్నా.. అమలు ఎక్కడ?

తమకు కేటాయించిన భూములను సర్వే చేసి పునరావాస గ్రామాల నిర్వాసితులకు గుర్తించి అప్పగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందని నిర్వాసితులు చెబుతున్నారు. అయినప్పటికీ తీర్పు అమలు విషయంలో ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోర్టు తీర్పు ఉన్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో దశాబ్దాలుగా తమ హక్కుల కోసం పోరాడాల్సి వస్తోందని పేర్కొన్నారు.

### ఉద్యోగాల హామీ ఏమైంది?

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి ఐదు ఎకరాల భూమితో పాటు ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చిందని నిర్వాసితులు గుర్తు చేస్తున్నారు. అయితే భూముల విషయంలోనే ఇప్పటికీ సమస్య కొనసాగుతుండగా, ఉద్యోగాల హామీ కూడా అమలుకు నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1976 నుంచి 1981 మధ్యకాలంలో పునరావాస ప్రాంతాలకు తరలివచ్చిన తమ కుటుంబాలు నాలుగు దశాబ్దాలకు పైగా ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయని నిర్వాసితులు చెబుతున్నారు.



### కలెక్టర్‌కు వినతి.. అయినా చర్యలు లేవంటున్న నిర్వాసితులు

తమ భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఇప్పటికే వినతిపత్రం సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని నిర్వాసితులు వాపోతున్నారు. తమ భూముల విషయంలో అధికారులు ఒకసారి సమగ్రంగా రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తే అసలు సమస్యకు పరిష్కారం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రత్యేక సర్వే బృందం ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే ప్రత్యేక సర్వే బృందాన్ని ఏర్పాటు చేసి సంబంధిత భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. పాత రికార్డులు, కేటాయింపు పత్రాలు, పట్టాలు, సర్వే నంబర్లు, భూమి ప్రస్తుత వినియోగం తదితర అంశాలను పరిశీలించి పూర్తి స్థాయి నివేదిక రూపొందించాలని కోరుతున్నారు. సర్వే అనంతరం భూములకు స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేసి, రికార్డుల ఆధారంగా అసలైన లబ్ధిదారులను గుర్తించి వారి హక్కులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రాజెక్టు కోసం సొంత ఊరును, భూమిని త్యాగం చేసిన కుటుంబాలు.. నేడు తమకు కేటాయించిన భూమి కోసం పోరాడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని సంఘెం, శ్రీరాంపూర్ గ్రామాల నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.